8-11Pg1exHMNWJQE.qxd:8-11Pg1exHMNWJQE.qxd 1/1/02 8:17 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

8-11-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 280 పేజీలు: 14 వెల: 6.50

ట్రంప్ విజయోత్సవాల్లో ఎలాన్ మస్క్ ప్రత్యక్షం
జమ్ము కాశ్మీర్ అసెంబ్లీలో ఎమ్మెల్యేల బాహాబాహీ 5


ఫలితాల అనంతరం భార్య మెలనియా, కుమారుడు బారన్‌తో డొనాల్డ్ ట్రంప్

## అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం
# జనవరి 20న

### తొలి విదేశ పర్యటనగా భారత్‌కు రానున్న అమెరికా అధ్యక్షుడు

### క్వాడ్ సదస్సుకు హాజరు

### ట్రంప్‌కు ఫోన్‌లో శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ

**వాషింగ్టన్/న్యూఢిల్లీ, నవంబరు 7:** అమెరికా కొత్త అధ్యక్షుడిగా రెండోసారి డొనాల్డ్‌ట్రంప్ జనవరి 20వ తేదీ బాధ్యతలు స్వీకరిస్తారు. వాస్తవానికిప్రస్తుత అధ్యక్షుడు, ఉపాధ్యక్షుల పదవీకాలం జనవరి 20వ తేదీవరకూ ఉండటంతో కొత్త అధ్యక్షుల పదవీకాలం ఆరోజునుంచే ప్రారంభం అవుతుందని అంచనా. అమెరికా రాజ్యాంగంలోని 20వ సవరణ ప్రకారం కొత్త అధ్యక్ష ఉపాధ్యక్షుల పదవీకాలం అధికారికంగా జనవరి 20వ తేదీనుంచి ప్రారంభం అవుతుంది. ప్రస్తుత ఎన్నికల్లో డొనాల్డ్‌ట్రంప్ అధ్యక్షపదవికి ఎన్నికవడంతో ఆయన 2025 జనవరి 20వ తేదీ >>2

## దళిత సంక్షేమానికి
# ప్రత్యేక ప్రణాళికలు

### ఉపకులాలన్నిటికి దామాషా ప్రకారం సమాన అవకాశాలు
### జిల్లా యూనిట్‌గా వర్గీకరణ అమలు
### గెలిపించిన ప్రజల కోసం పనిచేయండి
### దళిత ఎమ్మెల్యేలతో భేటీలో సిఎం చంద్రబాబు


గురువారం సచివాలయంలో దళిత ఎమ్మెల్యేలతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 7, ప్రభాతవార్తప్రతినిధి:** దళిత ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమావేశమయ్యారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై కూటమిపార్టీల దళితఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి చర్చించారు. వర్గీకరణ అమలు ద్వారా దళితుల్లోని ఉప కులాలందరికీ దామాషా ప్రకారం సమాన అవకాశాలు కల్పించి వారికి ఊతం ఇచ్చేలా పనిచేయాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు. వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పుతో పాటు...ఎన్నికల హామీ కూడా ఉన్నందున కార్యాచరణపై ఎమ్మెల్యేలతో సిఎం చర్చించారు. జనాభా దామాషా పద్ధతిలో జిల్లా ఒక యూనిట్‌గా వర్గీకరణ అమలు చేస్తామన్నారు. సమైఖ్య ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు వర్గీకరణ అమలు చేశామని...తరువాత న్యాయ సమస్య కారణంగా ఆ కార్యక్రమం నిలిచిపోయిందని సిఎం గుర్తు చేశారు.
ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో వివిధ రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేయడానికి సిద్ధమయ్యాయని...ఎవరికీ అన్యాయం జరగకుండా జిల్లా ఒక యూనిట్‌గా వర్గీకరణ అమలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు సిఎం తెలిపారు. తెలుగుదేశం దళితులకు మొదటి నుంచీ అండగా ఉందని సిఎం అన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ ద్వారా అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపామని సిఎం గుర్తు చేశారు. 2014 తరువాత జీవో నెంబర్ 25 ద్వారా దళితులకు జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చు >>2

## కాలుష్యంపై జరిమానాలు రెట్టింపు చేసిన కేంద్రం 5లో


సిడ్నీలోని 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ మహాసభల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు,మండలి చైర్మన్ మోషేన్‌రాజు

## శాసన వ్యవస్థకు
# పారదర్శకతే ప్రాణం

### రాష్ట్ర చట్టసభల ప్రత్యక్ష ప్రసారం అందుకే: సిడ్నీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** పారదర్శకతే శాసన వ్యవస్థను న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలకు భిన్నంగా నిలుపుతోందని ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. రాజ్యాంగం మరియు సభ నియమాలు శాసన వ్యవస్థ పనితీరులో దాపరికానికి తావు లేకుండా చేశాయి. ప్రజలు చట్టసభ కార్యకలాపాలను పరిశీలించి, తమ అభిప్రాయాలు వెల్లడించేందుకు అవకాశం కల్పించడం పారదర్శకతకు పునాదిగా నిలుస్తుంది. ఈ పారదర్శకతను పెంపొందించేందుకు ఆంధ్రప్రదేశ్ చట్టసభలు ప్రత్యక్ష ప్రసారం నిర్వహిస్తున్నాయని స్పీకర్ తెలిపారు. సిడ్నీలోని 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ మహాసభల్లో "ఉత్తమ విధానాల అమలు ద్వారా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ప్రతిష్టత" అనే అంశంపై చర్చలో పాల్గొంటూ, శాసనసభ కమిటీ పనితీరుకు మరింత పారదర్శకత అవసరమని అయ్యన్నపాత్రుడు గారు అభిప్రాయపడ్డారు. కమిటీ సమావేశాల వివరాలను ప్రజలకు చేరవేసేందుకు అన్ని పక్షాల చర్చ ద్వారా ఏకాభిప్రాయం సాధించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. శాసనసభ ప్రధాన కర్తవ్యం చట్టాలను రూపొందించడం అని, >>2

## పంచాయతీరాజ్ వ్యవస్థ
# మరింత పటిష్టం


### పంచాయతీల ఖాతాల ఫ్రీజ్‌కు స్వస్తి చెప్పాం
### 15వ ఆర్థిక సంఘ నిధులు త్వరలోనే జమచేస్తాం
### పనుల్లో నాణ్యతా లోపం లేకుండా చూడండి
### పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచ్‌ల నాయకులతో భేటీలో డి.సిఎం పవన్ కళ్యాణ్


గురువారం పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం నాయకుల సమావేశంలో డి.సిఎం పవన్

**విజయవాడ, నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** పంచాయతీరాజ్ వ్యవస్థను అత్యంత పటిష్టంగా తీర్చిదిద్దుతామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. గత ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టాన్ని ఇష్టానుసారం నిర్వీర్యం చేసిందన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం నాయకులతో సమావేశం అయ్యారు. సంఘం సభ్యులు పంచాయతీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పవన్ కల్యాణ్ ముందు ఉంచారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ అధికారంలోకి రాక ముందు నుంచే పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం దిశగా ఆలోచనలు చేశాము. ఎన్నో సదస్సులు నిర్వహించాము. దేశంలో 70 శాతం ప్రజానీకం పల్లెల్లోనే ఉంటారు. పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు అన్న మహాత్ముడి ఆకాంక్షల మేరకు పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నాము. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటికే ముందుకు తీసుకువెళ్తున్నాము. సర్పంచుల నుంచి వచ్చిన డిమాండ్లలో మొదట కీలకమైన వాటిని పరిష్కరించుకుంటూ వెళ్తున్నాము. ఒకటికి పదిసార్లు చెప్పించుకునే పరిస్థితి లేకుండా చూస్తున్నాము.
దేశంలోనే కేరళ పంచాయతీరాజ్ వ్యవస్థ బలమైనది. అక్కడ పని చేసిన ఐఎఎస్ అధికారి కృష్ణ తేజ అనుభవాన్నివాడుకునేందుకు వీలుగా ఆయన్ని డిప్యుటేషన్ మీద తీసుకువచ్చాము.
శాఖలో అధికారులు అంతా పంచాయతీ >>2

## అలాంటి వారిని
# వదిలిపెట్టాలా?

### సోషల్ మీడియా పోస్టులపై సిఎం చంద్రబాబు అసహనం



**విజయవాడ నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆడబిడ్డలను కించపరిచేలా సోషల్ మీడియాలో ఇష్టానుసారం పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని సిఎం చంద్రబాబు హెచ్చరించారు. ఈ వ్యవహారంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. దీనికోసం అవరసమైన చట్టాలు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాజధాని పరిధిలోని తాళ్లాయపాలెంలో గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన అనంతరం సిఎం మాట్లాడారు. పాత ప్రభుత్వం దుర్మార్గంతో విద్యుత్ చార్జీలు కొంతవరకు పెంచాల్సి వచ్చిందన్నారు. అది తాను తీసుకొచ్చింది కాదని చెప్పారు. ఛార్జీలు పెంచకుండా ఉండే బాధ్యత తనదని స్పష్టం చేశారు చరిత్రలో గుర్తుండిపోయేలా అమరావతి ఉద్యమం చేశారని చంద్రబాబు కొనియాడారు. ప్రపంచంలోని మేటి నగరంగా అమరావతి అభివృద్ధి చెందుతుందన్నారు. అధికారం పోయాక వైకాపా నేతలు అభివృద్ధికి ఆటకం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని మానసికంగా దెబ్బ తీసేందుకు యత్నిస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తనతో పాటు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి అనిత, ఎమ్మెల్యేలపై అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. పవన్ కల్యాణ్ బిడ్డలపైనా ఇష్టారీతిన పోస్టులు పెట్టారని అలాంటి వారిని వదిలిపెట్టాలా? అని ప్రశ్నించారు. బాంబులకు కూడా భయపడలేదని కానీ తన గురించి అసెంబ్లీలో దుర్మార్గంగా మాట్లాడినప్పుడు కన్నీళ్లు పెట్టుకున్నానని చెప్పారు. కొవ్వు ఎక్కువై నేరస్థులుగా తయారవుతున్నారని తీవ్ర స్వరంతో సిఎం వ్యాఖ్యానించారు. ఆ కొవ్వును కరిగిస్తామన్నారు.
నేరస్థులు రాజకీయ ముసుగులో ఉన్నారు. ఘోరాలు చేస్తున్నారు. ఆస్తులు కొట్టేస్తున్నారు. అదే సమయంలో ప్రశ్నిస్తే ప్రజాస్వామ్యం అంటున్నారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయారని సాక్షిలో ప్రసారం చేశారు. నేనూ నమ్మాను. ఆ తర్వాత అది భయంకరమైన హత్య అని తేలింది. కరుడుగట్టిన నేరస్థుడు ఎలాంటి పనులు చేస్తాడో గుర్తుపెట్టుకోవాలి. దేశం, ప్రపంచంలో ఉండే చట్టాలన్నీ అధ్యయనం చేస్తా. ఆడబిడ్డలకు ఇబ్బంది కలిగించేఆలా ప్రవర్తిస్తే ఖబడ్దార్. హద్దులు దాటితే ఉపేక్షించేది లేదు. చేతగానితనం అనుకోవద్దు. మీరు మనుషులేనా? మీకూ మృగాలకు తేడాఏంటి? భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ అంటే ఆడబిడ్డల వ్యక్తిత్వాన్ని >>2

# డి.సిఎం, హోంమంత్రితో సిఎం భేటీ

### తాజా పరిణామాలపై చర్చలు

**విజయవాడ నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి కార్యాలయంలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనిత మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఫేక్ పోస్టులపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు హోం శాఖ తీసుకుంటున్న చర్యలను పవన్ కల్యాణ్‌కు అనిత వివరించారు. చిన్నారులు మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆడబిడ్డలకు అన్యాయం చేసినవారని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు అనిత తెలిపారు.
వాస్తవానికి లా అండ్ ఆర్డర్ పూర్తిగా హోంమంత్రి చేతుల్లో ఉండదనేది వాస్తవమని,ఈ విషయంలో తన పరిధిలో తాను అధికారులకు ఆదేశాలు ఇస్తున్నానని అనిత వివరించారు.అధికారులపై పూర్తి స్థాయిలో తాము ఆదేశాలు పాటించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.జన సంక్షేమం శ్రేయస్సు కోసం ప్రతిక్షణం శ్రమించే ప్రజా ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వమని నేతలు చర్చించుకున్నారు. తానూ ఫేక్ పోస్టు బాధితురాలినంటూ అనిత పవన్ కల్యాణ్‌తో అన్నారు. తన కూతురు కన్నీరు చూసే తాను ఇటీవల కొన్ని వ్యాఖ్యలు చేశానని పవన్ వెల్లడించారు. ఇక వీరిద్దరిని సిఎం చంద్రబాబు ప్రత్యేకంగా పిలిపించి మాట్లాడారు.హోంమంత్రి అధికార పరిధిని డి.సిఎం పవన్‌కు చంద్రబాబు వివరించారు.మంత్రుల సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.అయితే తమ మధ్య ఎటువంటి అంశాల్లోను భిన్నాభిప్రాయాలు లేవన్నారు.తాము వ్యక్తిగతంగా సోషల్ మీడియా బాధితులమని వారు సిఎం చంద్రబాబుతో చెప్పినట్లు సమాచారం.

# నేరస్థులు ఎక్కడున్నా పట్టుకుంటాం

### హోంమంత్రి అనిత

**విజయవాడ నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** నేరాలు చేసి తప్పించుకోవాలను కుంటే కుదరదని హోంశాఖ మంత్రి అనిత సష్టంచేసారు.వారి నేరాలకు తగిన సాక్ష్యాలతోనే చర్యలుంటాయన్నారు. గత ఐదేళ్ల విధ్వంస పాలనలో జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని హెచ్చరించారు. రాష్ట్రం పరువు తీసే విధంగా పాలన సాగించారని మండిపడ్డారు. రాజకీయ ముసుగులో వైకాపా నేతలు అనేక దారుణాలు చేశారన్నారు. ఈ 5 నెలల కాలంలో ఏవోవే జరిగిపోయాయంటూ జగన్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు.
శాంతిభద్రతలు ప్రజాస్వామ్యం గురించి జగన్ మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలకు ఏం చేశారనే దానిపై జగన్ మాట్లాడాలని అనిత డిమాండ్ చేశారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన మంత్రిఅనిత గత వైకాపా పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. జగన్ తన పాలనతో రాష్ట్రం పరువు ఎప్పుడో తీసేశారు.
వైకాపా హయాంలో ఎన్ని నేరాలు జరిగాయో లెక్కలు తీయండి రాష్ట్రంలో ఎన్ని నేరాలు జరిగినా జగన్ ఐదేళ్లపాటు మాట్లాడలేదు. మహిళలపై అత్యాచారాలు హత్యలు జరిగినా ఆయన పట్టించుకోలేదు. అలాంటి వ్యక్తి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారు. వైకాపా పాలనలో గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా పెరిగాయి.
ఐదు నెలల్లో ఏదో జరిగిపోయిందంటూ అభాండాలు వేస్తున్నారు. మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారని అనేకమందిపై కేసులు పెట్టారు. అమరావతి మహిళా రైతుల గురించి నీచంగా మాట్లాడారు.
దుర్గమ్మ గుడికివెళ్లకుండా ఎలా అడ్డుకున్నారో చూశాం. డీజీపీ ఆఫీసు పక్కనున్న టిడిపి కార్యాలయంపై దాడి చేశారు. జగన్ హయాంలో పరదాలు కట్టుకొని సమావేశాలు పెట్టుకున్నారు, పెన్నులు, నల్లబట్టలు వేసుకున్నా సభలకు రానీయలేదు.
రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయాలంటే చేయండి మేం ఎదుర్కొంటాం. బాధ్యతగా సమాధానం ఇస్తాం. అంతే కాని అసభ్యంగా పోస్టులు పెట్టేవారిని క్రిమినల్స్‌ను వెనకేసుకు రావడమేంటి? మేమేదో వారిని అక్రమంగా అరెస్టు చేస్తున్నామంటూ మాట్లాడుతున్నారు.
ఇలాంటి పిచ్చి పనులు చేసేవారికి బెయిల్ ఇప్పించేందుకు జగన్ వార్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిసింది.
ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అంటే ఏమిటో జగన్‌కు తెలుసా? సోషల్ మీడియా ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్న వైకాపా కార్యకర్తలను హెచ్చరిస్తున్నా. మీరు సప్త సముద్రాల అవతల ఉన్నా పట్టుకుంటాం అని మంత్రి హెచ్చరించారు.

## నటి జత్వానీ కేసులో
# ఐపిఎస్‌లకు ఊరట

**విజయవాడ నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** ముంబై నటి జత్వానీ కేసులో ఐపిఎస్ అధికారులకు మరోసారి ఎపి హైకోర్టులో ఊరట లభించింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఐపిఎస్ అధికారుల ముందస్తు బెయిల్ పిటిషన్లపై ఈ రోజు హైకోర్టులో విచారణ జరిగింది. అయితే ఈ నెల 26వ తేదీ వరకు కౌంటర్ ఫైల్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది హైకోర్టు ఇదే సమయంలో నవంబరు 26వ తేదీ వరకు ఇంటీరియమ్ ఆర్డర్స్ పొడిగించింది. కాగా సినీ నటి జత్వానీ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు ఐపిఎస్ అధికారులు కాంతిరానా టాటా, విశాల్ గున్ని, ఎసిపి >>2

# 1600 బస్తాల రేషన్ బియ్యం సీజ్

**సంతనూతలపాడు, నవంబరు 7, ప్రభాతవార్త :** సంతనూతలపాడులోని వడ్డెరపాలెం సమీపంలో నాగాజు ట్రేడర్స్ రైస్ మిల్‌పై ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఒంగోలు ఆర్డీఓ కే.లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో సంతనూతలపాడు, మద్దిపాడు తహాశీల్దార్లు వేమూరి నాగలక్ష్మీ, ఎం.సుజన్ కుమార్‌తో కూడిన బృందం బుధవారం అర్ధరాత్రి ప్రాంతంలో దాడి చేశారు. సదరు రైస్ మిల్లులో రేషన్ బియ్యం అధికంగా నిల్వలు ఉన్నట్లు ఈ మేరకు జిల్లా కలెక్టరేట్ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ఆదేశాల మేరకు ఒంగోలు ఆర్డీఓ ప్రసన్న సదరు సంతనూతలపాడు రైస్ మిల్లుపై దాడి చేసి రేషన్ బియ్యం విడిగా నిల్వలు, స్టాక్ >>2

8-11pg2exHMNWJQE.qxd:8-11pg2exHMNWJQE.qxd 1/1/02 7:49 AM Page 1





న్యూఢిల్లీలో జరిగిన 'కౌంటర్ టెర్రరిజం కాన్ఫరెన్స్'కు హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# పటిష్టం

>> రాజ్ వ్యవస్థను బలంగా ముందుకు తీసుకువెళ్లాలన్న ఆకాంక్ష కలిగిన వారే. పంచాయతీల ఖాతాలు ఫ్రీజ్ చేసే పద్ధతిని తీసివేశాం. గత ప్రభుత్వం 12, 900 పంచాయతీలకు సంబంధించిన రూ. 8,629 కోట్ల నిధులను వివిధ మార్గాల్లో మళ్లించింది. వాటిని తిరిగి పంచాయతీ ఖాతాలకు జమ చేయాలని సర్పంచులు అడిగారు. ఈ అంశాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ దృష్టికి తీసుకువెళ్తాం. 15వ ఆర్థిక సంఘ నిధులు రూ. 750 కోట్లు త్వరలోనే పంచాయతీల ఖాతాలకు జమ అవుతాయి. కూటమి ప్రభుత్వం పంచాయతీలకు వచ్చే నిధులను వేరు వేరు మార్గాలకు మళ్లించడం లేదు. ఏ పంచాయతీ నిధులు అక్కడే వినియోగం అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాము. ఇప్పటికే పంచాయతీల ఖాతాలు ఫ్రీజ్ చేసే పద్ధతిని తీసివేశాము.గత ప్రభుత్వంలో కేంద్ర ఇచ్చిన నిధులు కూడా దారి మళ్లించేసుకున్నారు. పంచాయతీలకు రూపాయి కూడా ఇవ్వలేదు అని సర్పంచులు చెబుతున్నారు. గత పాలకులు తీసుకున్న నిర్ణయాలకు జవాబు దారీతనం లేదు.ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి కేబినెట్‌లో గత ప్రభుత్వ హయాంలో నరేగా పనుల్లో భారీగా అవకతవకలు ఉన్నట్టు మా దృష్టికి వచ్చింది. జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ ఉండేలా ఫీల్డు విజిట్లు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తున్నాము. గత ప్రభుత్వ హయాంలో అధికారులు క్షేత్ర స్థాయి పరపూర్తి స్థాయి పర్యవేక్షణతో ఎప్పటికప్పుడు నాణ్యతను పరిశీలిస్తున్నాము. ఈ ప్రభుత్వం అందరికీ అందుబాటులో ఉంటుంది. పంచాయతీల్లో సమస్యలపై చర్చించేందుకు నెలకి ఒకసారి సమావేశం ఏర్పాటు చేసుకుందాం" అన్నారు.
పంచాయతీల్లో స్వపరిపాలన, సుపరిపాలనకు చోటు లేకుండా చేసింది. ఆర్థిక విచ్చలవిడితనంతో పంచాయతీల పట్ల బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించారు. సర్పంచులకు విలువ లేకుండా చేశారన్నారు. గత ప్రభుత్వం చేసినతప్పులు కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చాయి. దీనిని సరిచేయడానికి సిఎం చంద్రబాబు నాయుడు అనుభవం అవసరం. ఆయన అనుభవంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు వ్యవస్థలను బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.

# పారదర్శకతే ప్రాణం

>> అయితే చట్టాలపై సమగ్ర చర్చకు తగినంత సమయం దొరక్కపోవడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజల రోజువారి సమస్యల పరిష్కారంలో శాసనసభ్యులు నిమగ్నమవడం వల్ల చట్టాలపై పరిశోధనకు తగిన సమయం దొరకడం లేదని స్పీకర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తే శాసనసభ్యులకు భారం తగ్గుతుందని చెప్పారు.ప్రశ్నల సమయం, శూన్యకాలం, ప్రత్యేక ప్రస్తావనలు వంటి సాధనాలు ఉన్నప్పటికీ, శాసనసభ పనిదినాలు తక్కువగా ఉండటం వల్ల ఆశించిన ఫలితాలు సాధించడం కష్టమవుతుందని అన్నారు. అందుకే, ఏడాదిలో కనీసం ఎన్ని రోజులు చట్టసభలు సమావేశం కావాలన్నది రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ధారించాలని ఆయన సూచించారు.
ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏడాదికి కనీసం 70 రోజులు సమావేశమవడం మంచిదని అయ్యన్న పాత్రుడు గారు అభిప్రాయపడ్డారు.అంతేకాకుండా, సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థలో విస్తృతంగా ప్రవేశపెట్టబోతున్నామని, త్వరలోనే కాగితరహిత కార్యకలాపాల కోసం చర్యలు తీసుకుంటున్నామని స్పీకర్ తెలిపారు. ప్రపంచంలోని ఉత్తమ విధానాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఎప్పుడూ స్వీకరించేందుకు సిద్ధమై ఉందని ఆయన అన్నారు.

# ప్రత్యేక ప్రణాళికలు

>> పెట్టామని అన్నారు. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పుతో వర్గీకరణపై స్పష్టత వచ్చింది కాబట్టి దీనికి అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సిఎం తెలిపారు. వర్గీకరణ అమలుపై కమిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దీనితో పాటు దళిత వర్గాన్ని పైకి తెచ్చేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాల్సి ఉందని సిఎం అన్నారు. విద్యా, ఉద్యోగ, నైపుణ్యాభివృద్ధితో పాటు వ్యాపార అవకాశాలు కల్పించడం ద్వారా దళిత జాతి సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని సిఎం అన్నారు. 2014లో బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్ తో పాటు అనేక కార్యక్రమాలు అమలు చేసిన విషయాన్ని ఎమ్మెల్యేలు గుర్తు చేశారు. చంద్రన్న బాట పేరుతో ప్రతి దళితవాడలో నాడు సిమెంట్ రోడ్లు వేశారని ఎమ్మెల్యేలు గుర్తుచేశారు. గత 5 ఏళ్లలో దళిత వాడల్లో ఒక్క రోడ్డు కూడా వెయ్యలేదని...ఒక్క టాయిలెట్ కట్టలేదని ఎమ్మెల్యేలు అభిప్రాయ పడ్డారు. దళిత కుటుంబాల్లో పెద్ద ఎత్తున మరుగుదొడ్లు నిర్మించి మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన విషయాన్ని ఎమ్మెల్యేలు ప్రస్తావించారు. గత 5 ఏళ్లలో దళిత జాతి తీవ్ర అణచివేతకు, వివక్షకు గురయ్యిందని...గత ప్రభుత్వ దళిత వ్యతిరేక విధానాలతో తమ వర్గ ప్రజల జీవన ప్రమాణాలు తీవ్రంగా పడిపోయాయని ఎమ్మెల్యేలు సిఎంకు వివరించారు. అవన్నీ దళిత జాతి ప్రజలు గుర్తు పెట్టుకున్నారని....అందుకే 2019లో జరిగిన తప్పును సరిదిద్దుకుని రెండు తప్ప అన్ని దళిత నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించారని ఎమ్మెల్యేలు వ్యాఖ్యానించారు. నేడు గ్రామాల్లో దళితులు కౌలు రైతులుగా సాగు చేస్తున్నారని..వారికి ప్రభుత్వ ప్రయోజనాలు, పథకాలు అందేలా చూడాలని ఎమ్మెల్యేలు కోరారు. వచ్చే 5 ఏళ్లలో దళిత వర్గాన్ని నిలబెట్టేందుకు ఏం చేయాలి...వారి సమగ్ర అభివృద్ధికి ఎటువంటి విధానాలు అమలు చేయాలనే విషయంపై ప్రత్యేక ఆలోచనలు చేస్తున్నామని సిఎం అన్నారు. మీరంతా స్వశక్తితో ఎదిగి ఇక్కడి వరకు వచ్చారు....నేడు ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా ఉన్నారు...మీకు వచ్చిన అవకాశాల ద్వారా దళిత ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిఎం అన్నారు.
మొన్నటి ఎన్నికల్లో 29 ఎస్సీ సీట్లకు గాను 27 నియోజకవర్గాల్లో ప్రజలు గెలిపించారని...వారి నమ్మకాన్ని నిజం చేస్తామని సిఎం అన్నారు. మళ్లీ మీ అందరినీ 2029లో ఎమ్మెల్యేలుగా గెలిపించుకుంటానని సిఎం అన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా ఉంటారా...కంటిన్యూగా ఎమ్మెల్యేగా ఉంటారా అనే విషయం మీ చేతిల్లో కూడా ఉంటుందంటూ సిఎం నవ్వుతూ వ్యాఖ్యానించారు. గెలిపించిన ప్రజల కోసం నిరంతరం పనిచేయాలని ఎమ్మెల్యేలకు సిఎం సూచించారు.

# భూఆక్రమణదారులకు 14 యేళ్లు జైలుశిక్ష

**విజయవాడ నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఇష్టానుసారం ప్రభుత్వ, పట్టా భూముల అక్రమణలకు పాల్పడినవారికి తగిన గుణపాఠం చెప్పేలా ఏపీ ప్రభుత్వ ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని తీసుకుని వచ్చింది.ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు ఈ విషయాన్ని వివరించారు.
అటువంటి వారికి కఠిన శిక్షలు విధించి భారీ జరిమానాలతో చెక్ పెట్టేలా రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుందని ఆయన తన పోస్టులో వివరించారు.. ప్రస్తుతమున్న భూ అక్రమణల నిరోధక చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో కొత్త బిల్లుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.
దీని ప్రకారం ఇకపై భూ ఆక్రమణలకు పాల్పడేవారికి గరిష్ఠంగా 14 ఏళ్ల వరకు శిక్ష విధించవచ్చు . ఏపీ డ్రోన్ పాలసీ డేటా సెంటర్ల పాలసీ సెమీ కండక్టర్ల పాలసీల అమలుకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది.
రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ పరిధి పెంపునకు ఆమోదం తెలిపింది. సీఎం చంద్రబాబు ఆద్వర్యంలో బుధవారం సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పౌర సంబంధాలశాక మంత్రి కొలుసు పార్థసారథి వాటిని విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వ ప్రైవేటు భూములు అక్రమించుకోవడం ఎక్కడో దూరంగా ఉంటున్నవారి భూములను కబ్జా చేయడంపేదల భూములు లాక్కోవడం నకిలీపత్రాలతో రిజిస్ట్రేషన్లు వంటివి నియంత్రించేందుకు ఏపీ భూ ఆక్రమణల నిరోధక చట్టం - 1982 ను రద్దు చేసి.
దాని స్థానంలో ఏపీ భూ ఆక్రమణల నిరోధక చట్టం - 2024 అమలుకు సంబంధించిన బిల్లు ప్రవేశపెట్టే ప్రతిపాదనకు ఆమోదం. పాత చట్టం పట్టణ ప్రాంతాల్లోని ఆస్తులకే పరిమితమైంది. దాని ద్వారా రూ.5వేల వరకు జరిమానా, ఆర్నెల నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధించేందుకే అవకాశంఉంది. కొత్త చట్టం ప్రకారం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోని భూముల రక్షణకు వీలుంటుంది.
ఆక్రమణదారులకు 10 నుంచి 14 ఏళ్ల వరకు జైలు శిక్ష భూమి విలువతోపాటు నష్టపరిహారం కలిపి జరిమానా విధిస్తారు. ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి నిర్ణీ కాలంలో కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారు.



గురువారం విశాఖలో బ్యాడ్మింటన్ అకాడెమీ శంకుస్థాపన కార్యక్రమంలో పివి సింధు

# విశాఖలో బ్యాడ్మింటన్ అకాడమీ నిర్మాణానికి పివి సింధు శంకుస్థాపన

## భారతీయ బ్యాడ్మింటన్‌ను మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యం

### ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు

**ఆరిలోవ, నవంబర్ 7, ప్రభాతవార్త:** ప్రముఖ బా ్యడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు తన బ్యాడి ్మంటన్ అకాడమీ నిర్మాణానికి గురువారం విశాఖలోని పెదగదిలి కూడలి వద్ద రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన మూడు ఎకరాలు స్థలంలో సింధుతో పాటు ఆమె తల్లిదండ్రులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సింధు మీడియాతో మాట్లాడుతూ అకాడమీ నిర్మాణం జరిగితే రానున్న రోజుల్లో ఈ ప్రాంతానికి కొత్త కళ వస్తుందని, అనేక మంది ఔత్సాహిక క్రీడాకారులకు ఇది వరంగా మారుతుందని, అకాడమీ సామర్థ్యం, శిక్షణ తదితర వివరాలను త్వరలో వెల్లడించనున్నట్లు ఆమె తెలిపారు. భారతీయ బ్యాడ్మింటన్ ... ఫలితాల పరంగా సవాళ్లను ఎదుర్కొంటున్నందున, తదుపరి తరానికి దారి చూపడం, మార్గనిర్దేశం చేయడం నా బాధ్యతగా భావించి, భారతీయ బ్యాడ్మింటన్‌ను మరింత అభివృద్ధి చేయడమే కాకుండా మొత్తంగా మన దేశంలో క్రీడల అభివృద్ధికి దోహదపడేలా ఒక వైవిధ్యాన్ని సృష్టించడమే తన ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె తెలిపారు. ఏడాదిలోగా బ్యాడ్మింటన్ అకాడమీ నిర్మాణం పూర్తి చేయడానికి ప్రయత్నిస్తామని సింధు తెలిపారు

# 1600 బస్తాల రేషన్ బియ్యం సీజ్

>> ఉన్నట్లు గుర్తించి ఈ మేరకు జిల్లా పౌర సరఫరాల అధికారి పద్మశ్రీ, సివిల్ సప్లై అధికారులకు ఫోన్లో ఫిర్యాదు చేశారు. తదుపరి జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారిణి పద్మశ్రీ, ఒంగోలు, సింగరాయకొండ కేంద్రాల ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహాశీల్దార్లు, బి.రాజ్యలక్ష్మీ, శివరామకృష్ణలు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ గుణవంశీ తదితర బృందం సదరు నిల్వ ఉంచిన రైస్ మిల్‌కు విచ్చేశారు. కాగా రైస్ మిల్లులో 50 కేజీలు గల 500 బస్తాల పాలిష్ చేసి సిద్దంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.
మిగిలిన బియ్యం రాశులుగా నిల్వ ఉన్నాయి. సంతనూతలపాడు చుట్టు పక్కల రేషన్ డీలర్ల నుండి 88 బస్తాల రేషన్ బియ్యం ఒరిజనల్ గోతాలతో మినీలారీ ద్వారా రైస్ మిల్లులకు చేరుకొని లోపల ఆగి ఉన్నది. దీనిని అధికారులు గుర్తించి సీజ్ చేశారు. గురువారం ఉదయం ముఠా కూలీలతో రాశులలో నిల్వ ఉన్న రేషన్ బియ్యాన్ని గోతాలతో నింపి కాటాలు వేయించగా 50 కేజీలు సంబంధించి 1600 బస్తాల రేషన్ బియ్యం అధికారులు లెక్కల్లో తేలింది. పెద్ద లారీల ద్వారా వీటిని గురువారం నాడు ఒంగోలు, సింగరాయకొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహాశీల్దార్లు రాజ్యలక్ష్మీ, శివరామకృష్ణ, ఎఫ్ఐ గుణవంశి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామ్‌తేజ, ఆర్డీఓ కార్యాలయ ప్రతినిధులు వి.మనోహర్‌రెడ్డి, కే.సాయి పవన్, వీఆర్వో వెంకటస్వామి, సంతనూతలపాడు రెవెన్యూ సిబ్బంది చీమకుర్తిలోని రైస్ మిల్లుకు తరలించారు. 1600 బస్తాల రేషన్ బియ్యం సదరు సంతనూతలపాడులోని నాగరాజా ట్రేడర్స్ రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉండటాన్ని ఈ మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహాశీల్దార్లు రాజ్యలక్ష్మీ, శివరామకృష్ణ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ గుణవంశీలు కేసు నమోదు చేశారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 07/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 745794
2nd Prize Rs.7000/- 68668
3rd Prize Rs.3500/-
08221 10496 30378 33164 37512
48336 59338 70689 92497 98157
4th Prize Rs.200/-
0813 1232 2356 4525 5065
5298 5414 5759 6325 7835
5th Prize Rs.100/-
0722 1493 2716 3816 4315
5500 6226 6546 8601 9223
6th Prize Rs.50/-
0084 1662 2780 5006 6895 8308
0203 1682 2886 5106 7014 8515
0318 1687 2956 5217 7040 8522
0352 1933 2960 5412 7117 8593
0422 2080 2984 5430 7175 8605
0471 2081 3001 5519 7253 8732
0530 2269 3653 5521 7347 8893
0592 2327 3674 5598 7413 8991
0630 2415 4158 5603 7594 9025
0736 2462 4209 6051 7755 9069
1090 2532 4319 6139 7813 9343
1194 2593 4330 6161 7883 9347
1284 2649 4486 6599 8088 9377
1346 2672 4547 6705 8109 9454
1425 2676 4605 6736 8135 9661
1453 2725 4628 6745 8238
1566 2777 4775 6779 8259

SINGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 903405
2nd Prize Rs.7000/- 95737
3rd Prize Rs.3500/-
01451 10404 34334 37125 57095
68527 78650 93641 98525 99125
4th Prize Rs.200/-
0664 1323 2050 2688 6423
6540 7029 7215 7515 9729
5th Prize Rs.100/-
1440 2169 2888 4177 4470
5454 5651 7937 8983 9665
6th Prize Rs.50/-
0098 2429 3909 5205 6843 8621
0109 2488 3992 5627 6962 8682
0197 2505 3996 5670 7019 8827
0362 2523 4027 5697 7084 8963
0430 2707 4063 5769 7109 8970
0579 2989 4128 5836 7140 8979
0648 3000 4149 5973 7194 9117
0685 3060 4349 6164 7208 9118
0741 3269 4353 6210 7671 9136
0747 3360 4407 6290 7735 9195
0971 3435 4553 6387 7736 9523
1087 3542 4619 6399 7744 9537
1405 3611 4747 6417 8011 9825
1628 3613 4793 6531 8205 9852
1925 3683 4903 6555 8216 9954
2047 3798 4988 6650 8305
2086 3903 5112 6815 8335

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 633999
2nd Prize Rs.7000/- 82147
3rd Prize Rs.3500/-
05221 07267 09720 13901 37599
49652 57608 75974 86554 98761
4th Prize Rs.200/-
0309 1598 1766 4950 6764
7094 7620 9526 9571 9909
5th Prize Rs.100/-
0057 0784 1199 1557 3369
3462 7227 7233 8379 9682
6th Prize Rs.50/-
0119 1665 2866 4251 6011 7925
0129 1707 2871 4515 6020 7948
0205 1749 2896 4528 6208 8335
0359 1971 3032 4630 6294 8549
0366 1983 3097 4654 6412 8592
0608 2019 3368 4777 6659 8854
0662 2026 3644 5112 6668 9062
0711 2263 3682 5294 6697 9105
0759 2268 3684 5332 6824 9224
1004 2492 3831 5334 7141 9235
1158 2570 3883 5570 7151 9283
1197 2584 3908 5602 7173 9396
1232 2732 3957 5895 7563 9730
1378 2736 3991 5903 7584 9797
1396 2765 4077 5930 7728 9840
1444 2776 4079 5971 7786
1537 2811 4145 5989 7864

NALLANERAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 442717
2nd Prize Rs.7000/- 81367
3rd Prize Rs.3500/-
07421 19549 30286 38257 40592
71976 75661 84578 97690 98764
4th Prize Rs.200/-
1413 1438 2439 3043 5034
6326 6650 7902 8691 8724
5th Prize Rs.100/-
0231 0839 3310 3452 4229
5339 6478 8264 8294 9534
6th Prize Rs.50/-
0037 1781 3711 5592 7184 9217
0168 1821 3810 5606 7193 9239
0203 1860 3811 5608 7398 9254
0206 2208 3928 5629 7524 9295
0298 2282 3960 5660 7671 9321
0409 2557 4027 5852 7778 9347
0675 2679 4101 6007 7898 9381
0728 2782 4193 6009 7992 9391
0944 2792 4662 6103 8108 9425
0948 2868 4663 6421 8133 9517
0979 2869 4708 6686 8172 9598
0999 2948 4752 6688 8514 9635
1020 3076 4925 6821 8670 9774
1021 3180 4960 6840 8683 9794
1121 3270 5135 6861 8774 9856
1399 3558 5244 6976 8819
1726 3587 5589 6987 9048

KUIL SERIES Dr No:19
1st Prize Rs.100000/- 294823
2nd Prize Rs.7000/- 72825
3rd Prize Rs.3500/-
11874 12962 17878 24664 26091
37183 39057 42560 60361 82728
4th Prize Rs.200/-
1306 2448 4735 5265 6725
7194 7246 7399 8535 8860
5th Prize Rs.100/-
0394 1943 2173 3432 4091
6274 7508 8175 8738 9045
6th Prize Rs.50/-
0160 1519 3501 4953 7011 8942
0172 1637 3502 5028 7171 9157
0237 1815 3513 5126 7299 9289
0419 1862 3665 5193 7396 9309
0481 1937 3799 5202 7488 9336
0508 2022 3834 5510 7554 9367
0625 2259 3837 5555 7768 9380
0725 2672 3880 5676 7779 9485
0760 2779 4180 5813 7881 9529
0829 2801 4433 6110 8088 9580
0961 2805 4519 6351 8183 9583
1016 3150 4526 6554 8212 9632
1054 3167 4644 6706 8265 9690
1165 3263 4701 6758 8489 9746
1225 3328 4745 6954 8529 9871
1326 3436 4777 6961 8625
1350 3478 4931 6972 8753

ROSA SERIES Dr No:19
1st Prize Rs.100000/- 331684
2nd Prize Rs.7000/- 80264
3rd Prize Rs.3500/-
08983 13735 16170 41077 52977
54252 58805 60157 61869 88999
4th Prize Rs.200/-
0908 2124 2482 2881 3632
3686 6395 6670 6747 8241
5th Prize Rs.100/-
1903 2219 2635 2806 5396
5842 6332 8745 9369 9370
6th Prize Rs.50/-
0046 1839 3335 5068 6976 8263
0095 1845 3405 5118 7003 8278
0103 1987 3611 5234 7013 8364
0170 2105 3746 5264 7079 8484
0266 2241 3818 5352 7127 8524
0343 2324 3869 5466 7166 8700
0475 2522 3947 5574 7352 8835
0570 2553 4004 5621 7422 8951
0640 2619 4017 5631 7668 9003
0697 2628 4191 5642 7689 9023
0810 2632 4223 5873 7694 9064
0824 2672 4295 5893 7750 9102
0870 2711 4535 6273 7798 9224
0918 2847 4626 6339 7836 9390
1772 2919 4651 6406 7925 9980
1796 3283 4777 6903 7937
1812 3326 5037 6950 8143

KUMARAN SERIES Dr No:19
1st Prize Rs.100000/- 768155
2nd Prize Rs.7000/- 71147
3rd Prize Rs.3500/-
23843 31286 39430 49266 49405
60429 60780 69636 75197 98135
4th Prize Rs.200/-
0081 0092 2117 3968 5479
6458 6970 7974 9428 9715
5th Prize Rs.100/-
0857 4524 5200 5495 6719
8295 8439 9099 9732 9868
6th Prize Rs.50/-
0039 2092 4293 5737 6858 9178
0065 2143 4312 5783 7108 9194
0239 2166 4389 5799 7249 9215
0357 2265 4435 5805 7335 9325
0380 2335 4500 5818 7530 9358
0833 2485 4564 6133 7842 9367
0868 2562 4682 6282 7886 9413
0870 2695 4793 6301 7944 9429
0899 2966 4920 6343 8053 9448
1075 3364 4961 6384 8191 9530
1150 3373 5000 6467 8294 9544
1289 3584 5026 6539 8446 9560
1294 3610 5073 6567 8558 9686
1448 3706 5247 6573 8592 9737
1732 3715 5632 6616 8692 9821
1950 3933 5634 6642 8771
2081 4006 5680 6730 9030

VISHNU SERIES Dr No:19
1st Prize Rs.100000/- 156566
2nd Prize Rs.7000/- 23424
3rd Prize Rs.3500/-
03616 11285 24407 24671 35275
39881 43522 45235 53015 58043
4th Prize Rs.200/-
0042 0156 2019 2656 3490
4932 6015 7263 7783 9069
5th Prize Rs.100/-
1048 2854 3116 4143 4311
6057 6865 7931 8112 8787
6th Prize Rs.50/-
0142 1918 3303 5187 7098 8612
0433 1933 3615 5267 7352 8702
0553 2006 3998 5314 7356 8802
0760 2169 4041 5554 7368 8849
0767 2206 4095 5691 7494 8957
1021 2223 4167 5819 7583 8981
1043 2389 4236 5906 7630 9063
1152 2513 4316 5963 7786 9087
1324 2524 4344 6014 8054 9150
1445 2630 4348 6104 8166 9190
1458 2669 4490 6141 8194 9457
1575 2931 4492 6443 8208 9788
1646 2957 4509 6481 8226 9851
1709 3147 4554 6534 8252 9948
1756 3155 4717 6541 8287 9976
1810 3156 4739 6568 8383
1882 3158 4884 6915 8528

DEAR SERIES Dr No:19
1st Prize Rs.100000/- 879146
2nd Prize Rs.7000/- 06773
3rd Prize Rs.3500/-
00058 08856 10083 13018 48973
52080 58977 62918 78893 90798
4th Prize Rs.200/-
0151 0893 2547 3670 5716
7446 7716 8726 8826 9556
5th Prize Rs.100/-
1846 2167 2563 3201 3767
3805 3828 5364 5868 6524
6th Prize Rs.50/-
0144 2111 3418 5319 6942 8227
0396 2126 3465 5681 6991 8233
0619 2152 3478 5697 7011 8608
0660 2275 3485 5779 7023 8763
0904 2492 3510 5850 7237 8816
1096 2504 3751 5893 7270 8849
1379 2515 3935 5985 7574 8988
1435 2554 4026 6053 7643 9016
1481 2581 4211 6067 7659 9022
1602 2667 4298 6131 7665 9106
1636 2689 4366 6189 7752 9304
1638 2996 4409 6266 7828 9371
1649 3142 4475 6342 7829 9497
2001 3191 4576 6489 7914 9513
2021 3308 4632 6526 8003 9664
2051 3330 4862 6614 8052
2097 3397 5253 6878 8114

THANGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 247763
2nd Prize Rs.7000/- 41183
3rd Prize Rs.3500/-
01881 12627 26750 53322 75663
78367 84619 84767 94266 98389
4th Prize Rs.200/-
0933 2866 3684 5341 5438
5574 6123 6318 8971 9306
5th Prize Rs.100/-
1227 1952 3211 3442 3818
4664 5032 7713 8476 9822
6th Prize Rs.50/-
0301 1608 3095 4989 6555 8243
0308 1695 3250 4991 6614 8561
0316 1742 3290 5008 6617 8627
0325 1772 3461 5183 6625 8695
0334 1812 3813 5262 7098 8716
0437 1823 3819 5324 7268 8721
0512 1918 3918 5671 7336 8822
0690 1947 3934 5754 7457 9081
0889 1967 4144 5823 7819 9290
0989 2001 4159 6024 7884 9386
1077 2002 4246 6075 7913 9506
1210 2088 4310 6158 7934 9599
1223 2137 4443 6229 7948 9650
1355 2552 4499 6364 7972 9680
1442 2616 4528 6366 8109 9960
1457 2764 4720 6375 8118
1495 2929 4846 6452 8162

SWARNALAXMI SERIES Dr No:19
1st Prize Rs.100000/- 984520
2nd Prize Rs.7000/- 17596
3rd Prize Rs.3500/-
13648 22586 27973 34271 38705
46294 57984 63259 74547 98056
4th Prize Rs.200/-
0009 0611 2160 3597 3829
5144 8362 8681 9604 9666
5th Prize Rs.100/-
0250 1860 5464 6277 6546
6633 6634 8278 9256 9734
6th Prize Rs.50/-
0014 1540 2670 4723 6306 8344
0039 1668 3118 4777 6330 8520
0204 1670 3193 4781 6459 8682
0233 1761 3204 4915 6610 8771
0414 1813 3238 4991 6687 8950
0629 1902 3579 4994 6694 9118
0842 1931 3586 5010 6775 9142
0851 2028 3707 5055 6830 9155
0960 2097 3755 5447 7126 9178
0973 2178 3878 5548 7325 9361
0997 2431 4196 5706 7536 9443
1054 2464 4238 5736 7736 9618
1097 2490 4268 5850 7789 9639
1230 2567 4293 5871 7839 9747
1334 2571 4333 5973 7849 9973
1421 2642 4581 6088 8149
1439 2652 4634 6093 8317

LION SERIES Dr No:19
1st Prize Rs.100000/- 583997
2nd Prize Rs.7000/- 56743
3rd Prize Rs.3500/-
18853 25658 31716 42376 56381
66779 75632 81202 93451 96842
4th Prize Rs.200/-
1089 2802 4036 4256 5781
6989 7266 7342 8534 9796
5th Prize Rs.100/-
4911 5484 6038 6365 6371
6633 7018 8138 9670 9810
6th Prize Rs.50/-
0061 1717 3162 4906 6435 8325
0107 1776 3212 4953 6438 8421
0355 1780 3219 5066 6698 8504
0387 1790 3366 5108 6880 8586
0536 1844 3374 5152 6881 8611
0735 1904 3522 5240 6939 8923
0926 1966 3571 5273 7051 8974
0930 2039 3630 5390 7241 8980
1008 2248 3729 5610 7313 8987
1023 2255 3805 5661 7332 9279
1102 2268 3859 5798 7432 9678
1131 2552 3958 6008 7603 9820
1300 2673 4463 6124 7715 9929
1302 2858 4624 6163 7919 9957
1396 2937 4627 6237 8033 9977
1486 3041 4739 6330 8081
1658 3139 4783 6382 8307


# ట్రంప్ ప్రమాణం జనవరి 20న

>> వరకూ బాధ్యతలు చేపట్టే వీలులేదు. వాషింగ్టన్‌లోని అమెరికా పార్లమెంటు భవనం మెట్లమీదనే ఈ ప్రారంభవేడుకలు జరుగుతుంటాయి. సెనెట్, ప్రతినిధుల సభ రెండూ కూడా ఇక్కడే సమావేశం అయి ప్రమాణస్వీకరాలు జరుగుతాయి. అనంతరం అధ్యక్షుడి ప్రారంభోపన్యాసం కూడా ఉంటుంది. ఈ ఏడాది ఎన్నికల సంఘం డిసెంబరు 17వ తేదీ కొత్తగా ఎన్నికయిన అధ్యక్ష ఉపాధ్యక్షుల వివరాలు అధికారికంగా ప్రకటిస్తుంది.
అమెరికా కొత్త అధ్యక్షుడుగా ఎన్నికయిన డొనాల్డ్‌ట్రంప్ 2025లో భారత పర్యటనకు వస్తున్నారు. నాలుగుదేశాల కూటమి క్వాడ్ సదస్సు వచ్చే ఏడాది భారత్‌లోనే జరుగనున్నది. జనవరి 20వ తేదీ శ్వేతసౌధంలోకి వెళ్లిప్రమాణ స్వీకారం చేయనున్న ట్రంప్ క్వాడ్‌సదస్సుకు రావడం అనేది తొలి విదేశీ పర్యటనగానే భావించవచ్చు. వాస్తవానికి ఈ సదస్సు ఢిల్లీలో ఈ ఏడాది సెప్టెంబరులో జరగాల్సి ఉండగా సదస్సుకు హాజరయ్యే నేతల్లో మార్పులు చేయాల్సి ఉండటంతో న్యూయార్క్‌కు మార్చారు.
క్వాడ్‌సదస్సును ప్రణాళికలువేసిన సందర్భంగా ఈ సదస్సును భారత్ అధ్యక్షత వహించాల్సి ఉంది. అయితేవచ్చే ఏడాది క్వాడ్ సదస్సుభారత్‌లోనే జరుగననున్నది. ప్రధానిమోడీ ఈమేరకు భారత్ ఆతిథ్యంలో నిర్వహించేందుకు సంతోషంగా అంగీకరించారని వచ్చే ఏడాది నాలుగుదేశాల క్వాడ్ నాయకులు కూడా ఢిల్లీలో భేటీ అవుతారని అమెరికా జాతీయభద్రతా మండలిలోని తూర్పు ఆసియా, ద్వీపకల్ప దేశాల ఇన్‌ఛార్జి మీరా రాప్ హూపర్ వెల్లడించారు.

**ప్రపంచం అభిమానించే వ్యక్తి ప్రధానిమోడీ: ట్రంప్**

అమెరికా కొత్త అధ్యక్షుడుగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు ఫోన్‌చేసి భారతప్రధాని నరేంద్రమోడీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ శాంతికోసం ఇరువురునేతలు సమిష్టిగా కృషిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ట్రంప్ తన విజయోత్సవ ప్రసంగంలో మాట్లాడుతూ తన మొదటి బాధ్యత ముందు యుద్ధాలను నిలిపివేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పాశ్చాత్య, రష్యా దేశాలమధ్య మధ్యవర్తిత్వం నెరపేందుకు నమ్మకమైన భాగస్వామి భారత్ అని ఆయన అన్నారు. మోడీతో ఫోన్‌లో సంభాషించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ మాట్లాడుతూ ప్రపంచం అభిమానించే నాయకుడు ప్రధానిమోడీ అని ఆయనొక అద్భుత వ్యక్తి అని జనాకర్షక నేత అని ప్రశంసలు కురిపించారు.
అమెరికాకు భారత్ ఒక నమ్మకమైన స్నేహితుడని ఆయన మోడీకి వివరించారు. విజయం వరించిన తర్వాత మొట్టమొదటగా అభి నందించిన ప్రపంచ దేశాల అధినేతల్లో ప్రధాని మోడీ కూడా ఒకరని ట్రంప్ గుర్తుచేసుకున్నారు. తన మిత్రుడు ట్రంప్‌తో గొప్ప చర్చలుజరిగాయని ప్రధాని మోడీ అన్నారు. అనూహ్య విజయం ట్రంప్‌కే దక్కిందని ఆయన విజయాన్ని భారత్ హృదయపూర్వకంగా అభినందిస్తోందని అన్నారు. ట్రంప్ హయాంలో భారత్ అమెరికా సంబంధాలు మరింతపెరుగుతాయని, ట్రంప్ గతంలో 2016 నుంచి 2020వరకూ పనిచేసిన కాలంలో భారత్ పట్ల ఎంతో సానుకూల వైఖరితో కొనసాగారని, ఉగ్రవాదంపై ఉమ్మడి పోరుకు ఎంతో సహకరించి నట్లు మోడీ తన పోస్టులో వివరించారు.

# అలాంటి వారిని వదిలిపెట్టాలా?

>> హననం చేయడమా? అసభ్య, అశ్లీల పోస్టులు పెట్టడమా? ఏ చట్టం మీకు ఈ హక్కు ఇచ్చింది? దీనిపై పోలీసులను సమర్థవంగా తీర్చి దిద్దుతాం అని చంద్రబాబు అన్నారు. అంతకు ముందు విద్యుత్ అంశంపై సిఎం మాట్లాడారు. విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. 1998 లో తొలితరం విద్యుత్ సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. 2004 నాటికి అన్ని సబ్‌స్టేషన్‌లు ఆధునీకరించాం. ట్రాన్స్‌మిషన్ నష్టాలు తగ్గించి తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. 2014లో నేను సిఎం అయ్యాక సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించాం. రాష్ట్రంలో సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించాం. ఆధునిక సాంకేతికతతో గ్యాస్ ఆధారిత విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించుకోవడం గర్వకారణం.
ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా శంకుస్థాపన చేసిన 12 సబ్‌స్టేషన్‌లు 10 ట్రాన్స్ మిషన్ లైన్ల పనులు ఏడాదిలోపు పూర్తవుతాయి.రాష్ట్రంలో 2019 తర్వాత విద్యుత్ విధ్వంసం జరిగింది. పీపీఏల రద్దుపై కోర్టులు మొట్టికాయలు వేసినా మారలేదు. వాడని విద్యుత్‌కు రూ.9వేల కోట్లు చెల్లించాల్సి వచ్చింది. 9 సార్లు చార్జీలు పెంచి ప్రజలపై రూ.32166 కోట్ల భారం మోపారు. అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఐపిఎస్‌లకు ఊరట

>> హనుమంతురావు సిఐ సత్యనారాయణ, అడ్వకేట్ ఇంకొల్లు ఇదే కేసులో ఇంప్లీడ్ అయ్యారు సినీనటి జత్వానీ మొత్తంగా ఈ కేసులో విచారణ 26వ తేదీకి వాయిదా పడడంతో అప్పటి వరకు ఐపిఎస్ పోలీసు అధికారులకు ఊరట లభించినట్టు అయ్యింది. కాగా గత ప్రభుత్వంలో తనను వేధింపులకు గురిచేశారంటూ కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు నటి జత్వానీ కేసు నమోదు చేయడం ఈ వ్యవహారంలో కలగజేసుకున్నారన్న అభియోగాలతో ఐపీఎస్ అధికారులు సహా పలువురు పోలీసుల అధికారులపై ప్రభుత్వ చర్యలు తీసుకోవడం జరిగిపోయిన విషయం విదితమే.

# వారం - వర్జ్యం

తేది : 08-11-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
సప్తమి రా.11.57
ఉత్తరాషాఢ మ.12.02
వర్జ్యం : సా.4.00-5.35
దు.ఉ.8.34-9.20 2) మ.12.22-1.08
శుభసమయం: ఉ.6.00-7.00,సా.5.40-6.30
రాహుకాలం - ఉ.10.30-12.00

# వార్తాఫలం

**మేషం :** శత్రువులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. శుభవార్తలు వింటారు.

**మిథునం:** కోర్టు వ్యవహారాలు, వివాదస్పద అంశాలు అనుకూలిస్తాయి. ఉద్యోగులకు కొంత అనుకూలంగా యుండును.

**కర్కాటకం :** కళారంగాలలోని వారికి కొంత అనుకూలంగా వుండును. సోదరుల నుండి కీలక సమాచారం.

**సింహం:** వనులు నిదానంగా సాగుతాయి. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**కన్య :** శ్రమకు ఫలితం దక్కుతుంది. నూతన పెట్టుబడుల విషయాలలో తొందరపాటు వద్దు.

**తుల :** ఉద్యోగాలలో స్థానచలనం వుంటుంది. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**వృశ్చికం:** చర్చాగోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు. ఆర్థికాభివృద్ధిని సాధిస్తారు. వస్తు లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** నూతన ప్రయత్నాలలో పురోగతి సాధిస్తారు. ప్రముఖుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**మకరం:** ఇంతకాలం పడ్డ శ్రమ ఫలిస్తుంది. వివాదాలకు దూరంగా వుండండి. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**కుంభం:** వివాహాది శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మీనం :** భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి ప్రోత్సాహకరంగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మిజోరామ్ ప్రజల జీవన విధానాన్ని ప్రపంచానికి చాటండి

## గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు

### ఆచార్య యార్లగడ్డ నాయకత్వంలో 16 మంది సభ్యులతో పర్యటన

### మిజోరామ్ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక ప్రసంగం

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** మిజోరామ్ ప్రజల ఆదర్శవంతమైన జీవన విధానాన్ని ప్రపంచానికి చాటండిఆంధ్రప్రదేశ్ పర్యాటకులతో గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు గవర్నర్ ఆహ్వానం మేరకు అచార్య యార్లగడ్డ నాయకత్వంలో పర్యటన మిజోరామ్ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక ప్రసంగం చేయనున్న అచార్య యార్లగడ్డ మిజోరామ్ : మిజోరామ్ ప్రకృతి సౌందర్య విశేషాలను, పర్యాటక అంశాలను ఇక్కడి ప్రజల ఆదర్శవంతమయిన జీవన విధానాన్ని లోకానికి తెలియ చెప్పాలని మిజోరామ్ గవర్నర్ కంభంపాటి హరిబాబు పిలుపు నిచ్చారు. ఎంతో ప్రశాంత రాష్ట్రంగా నీతి, నిజాయితీతో వ్యవహరించే ప్రజలు కలిగిన ప్రాంతంగా మిజోరామ్ ఉందన్నారు. గవర్నర్ హరిబాబు ఆహ్వానం మేరకు విశ్వహిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, పద్మభూషణ్, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ నుండి 16 మంది సభ్యులతో కూడిన పర్యాటక బృందం 5 రోజుల పర్యటనకు మిజోరామ్ వచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ హరిబాబు మాట్లాడుతూ పర్యాటక పరంగా మిజోరామ్ ఎంతో ఆకర్షణీయ రాష్ట్రమని, ఇక్కడి ప్రజలు వినయ సంపన్నులని వివరించారు. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల లో అమ్మకం దారుడు లేకుండా దుకాణాలు వుంటాయని ఎవరికి వారు కావలసిన వస్తువులు తీసుకుని నగదు అక్కడ పెట్టి వెళ్లిపోతుంటారని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ లో పోలీసులు లేకుండా ప్రజలే స్వీయ నియంత్రణ పాటిస్తారని, ఎన్నికలలో బ్యానర్లు, లౌడ్ స్పీకర్లు, సభలు వుండవని, ఎవరంతట వారు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకుంటారని గవర్నర్ అన్నారు. ఘర్షణ వాతావరణం కనిపించదని, ప్రజలు ప్రశాంత జీవితాన్ని కోరుకుంటారని నిజానికి ఈ విషయాలు దక్షిణాది రాష్ట్రాల ప్రజలకు తెలియవన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి మిజోరామ్ వెళ్లిన బృందానికి గవర్నర్ హరిబాబు రాజభవన్ అతిథి గృహం లో వసతి ఏర్పాటు చేయటమే కాక, వివిధ ప్రాంతాల పర్యటనకు అవసరమైన రవాణా సౌకర్యాలను సమకూర్చారు. ప్రత్యేకంగా వీరికి రాజభవన్ దర్బార్ హాలులో ఆత్మీయ విందును ఏర్పాటు చేశారు. బృందం సభ్యులు వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహూకరించి. గవర్నర్ దంపతులను సత్కరించగా అతిథులందరికి గవర్నర్ దంపతులు మిజోరామ్ సాంప్రదాయ ఉత్పత్తులను బహుకరించారు. వీరికి అవసరమైన వసతి, భోజన ఏర్పాటులను గవర్నర్ సతీమణి జయశ్రీ వ్యక్తిగతంగా పర్యవేక్షించి, మహిళల తో ప్రత్యేకంగా సమావేశమై విభిన్న విషయాలను తెలసు కున్నారు. మిజోరామ్ విశ్వవిద్యా లయంలో వున్న తెలుగు విద్యార్థులు, అధ్యాపకులు, అక్కడి హిందీ విభాగంలోని ఆచార్యులతో అచార్య యార్లగడ్డ ప్రత్యేకంగా సమావేశమై ప్రసంగించేలా గవర్నర్ ప్రత్యేక ఏర్పాట్లు చేయ్యటం విశేషం.



## కుప్పంలో సిఎం చంద్రబాబు ఇంటి నిర్మాణపనులు పరిశీలించిన నారా బ్రాహ్మణి

**కుప్పం, నవంబర్ 7 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో సొంత ఇల్లు నిర్మిస్తున్న విషయం విదితమే. ఈ ఇంటి నిర్మాణ పనులను గురువారం సిఎం చంద్రబాబునాయుడు కోడలు, రాష్ట్ర విద్య,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి పరిశీలించారు. గురువారం బెంగళూరు ఎయిర్‌పోర్టు నుంచి ఉదయం 11.30గంటలకు శాంతిపుర ం మండలం కడపల్లి పంచాయతీ కదిరి ఓబనపల్లి రెవెన్యూ పరిధిలో శివపురం గ్రామం వద్ద సిఎం చంద్రబాబు నాయుడు నిర్మిస్తున్న ఇంటి వద్దకు చేరుకున్నారు. అక్కడ నారా బ్రాహ్మణికి ఎమ్మెల్సీ, సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఎపిఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, సిఎం పిఎ మనోహార్, సలహాదారు నరేష్‌చారి, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇంటి నిర్మాణ పనులు చూసి సంతృప్తి వ్యక్తం చేసిన నారా బ్రాహ్మణి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని నిర్మాణాలు చేపడుతున్న ఎల్అండ్‌టి ప్రతినిధులను కోరారు. అనంతరం బెంగళూరుకు కారులో బయలే ్దరారు. కాగా సిఎం చంద్రబాబునాయుడు శివపురం వద్ద సర్వే నెం 7/6సి2, 7/6బి/2ఎ, 7/6బి/1బి1లో సుమారు రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల కోరిక మేరకు సొంతంగా ఇంటిని నిర్మిస్తున్నారు. గత వైఎస్సార్సీ పాలనలో సిఎం చంద్రబాబు ఇంటి నిర్మాణాలకు అప్పటి పికెఎం ఉడా అధికారులు అనుమతులు ఇవ్వక తాత్సారం చేసిన విషయం విదితమే. ప్రస్తుతం నిర్మాణ పనులను ఎల్అండ్‌టి సంస్థ ద్వారా వేగవంతంగా చేస్తున్నారు. మరో రెండు,మూడు నెలల్లోపే సిఎం చంద్రబాబునాయుడు సొంతింటి నిర్మాణ పనులు పూర్తయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# విట్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో సందడి చేసిన మంత్రి నారా లోకేష్

### - విద్యార్థుల ఆవిష్కరణలను ఆసక్తిగా పరిశీలించిన మంత్రి - అంతర్జాతీయ యూనివర్సిటీల స్టాల్స్ సందర్శన - విఐటి ఇంటర్నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఫెయిర్ లాంఛనంగా ప్రారంభం

**మంగళగిరి,నవంబర్ 7,ప్రభాతవార్త :** ప్రజా రాజధాని అమరావతి ఐనవోలులోని ప్రఖ్యాత విద్యాసంస్థ విఐటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇంటర్నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఆద్యంతం సందడి చేశారు.ముందుగా వర్సిటీ చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు యూనివర్సిటీ నిర్వాహకులు, సిబ్బంది, విద్యార్థులు రెడ్ కార్పెట్ వేసి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను రిబ్బన్ కట్‌చేసి లాంఛనంగా ప్రారంభించారు. యూనివర్సిటీ ఆధ్వర్యంలో మొదటి అంతర్జాతీయ ఉన్నత విద్య ప్రదర ్శనను పురస్కరించుకొని యూనివర్సిటీ ప్రాంగణంలో మొక్కను నాటారు.

**- విద్యార్థుల వినూత్న ఆవిష్కరణలను ఆసక్తిగా పరిశీలించిన మంత్రి :**అంతర్జాతీయ ఉన్నత విద్య ప్రదర ్శనలో వివిధ దేశాల ప్రతినిధులు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను మంత్రి ఆసక్తిగా తిలకించారు.తమ దేశాల్లో ఉన్నతవిద్య అభ్యసించేందుకు గల అవకాశాలు,కోర్సుల వివరాలు, అడ్మిషన్లు, ఉపకార వేతనాలు,సౌకర్యాలు వివరిస్తూ అమెరికా,బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా ,కెనడాకు సంబంధించిన డెలిగేట్స్ ఈ స్టాల ్స్‌ను ఏర్పాటు చేశారు.స్టాల్స్ మొత్తం కలియ తిరిగిన మంత్రి నారా లోకేష్ ఆయా దేశాల ప్రతినిధులతో సంభాషించారు. ఆయా దేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు అందిస్తున్న కోర్సులు, సౌకర్యా లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగి విట్ యూనివర్సిటీ విద్యారు ్థలు వినూత్నంగా రూపొందించిన వివిధ ఆవిష్క రణలను మంత్రి లోకేష్ వీక్షించారు.వ్యవసాయ పనులకు తక్కువ ఖర్చులో లభ్యమయే, వరదలను గుర్తించగల అత్యాధునిక డ్రోన్‌ను ప్రదర్శించగా మంత్రి ఆసక్తిగా తిలకించి, విద్యారు ్థలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీంతోపాటు విద్యార్థులు రూపొందించిన డ్రైవర్ రహిత వాహనం,రోబోటిక్ హ్యాండ్‌రోవర్,స్మార్ట్ డాగ్ కోలర్,నెక ్ట్స్ జనరేషన్ పిహెచ్ సెన్సార్స్ కలిగిన శక్తి 2.0,మూడు సెకన్లలో 180కిమీ స్పీడ్ అందుకోగల హైస్పీడ్ డ్రోన్,హ్యూమనాయిడ్ రోబోట్‌ను మంత్రి పరిశీలించారు. ఆయా ఆవిష్కర ణల గురించి విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.తమ సృజనతో అద్భుత ఆవిష్కరణలను రూపొందించిన విద్యారు ్థలను



## నాయి బ్రాహ్మణ ఆచార్యులను వైస్ ఛాన్సలర్లుగా నియమించాలి

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** నాయి బ్రాహ్మణ ఆచార్యులను వైస్ ఛాన్స లర్లుగా నియమించాలిఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 17 విశ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్సర్ నియామకం సందర్భంగా సమాజంలో అత్యంత వెనుకబడిన నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన ఆచార్యులకు కూడా అవకాశం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అన్నవరపు బ్రహ్మయ్య మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . ప్రజాస్వామ్య పద్ధతిలో వైస్ ఛాన్సర్ నియామకానికి ఉత్తర్వులు జారీ చేయటం అభినందనీయమన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిపోయిన నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారు ఒక్కరు కూడా చట్టసభలో ప్రవేశించలేదని , సామాజికంగా తీవ్ర వివక్షతకు గురవుతున్నారు . ఈ స్థితిలో కనీసం రాజ్యాంగ పదవి అయినా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ గా వారికి అవకాశం ఇవ్వాలని కోరారు . నిబంధనల ప్రకారం వైస్ ఛాన్సర్ పదవికి నాయి బ్రాహ్మణ సామాజిక వర్గంలో నలుగురు ఆచార్యులకు అర్హత ఉన్నది , ఆ నలుగురిలో ఒకరికిఅవకాశం ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం వైస్ ఛాన్సర్ నియామకంలో ఒకే సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చిందని, బీసీల పక్షపాతి ఆయన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం బీసీలలో అత్యంత వెనకబడిన నాయి బ్రాహ్మణులకు కూడా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆంగ్లో ఇండియన్స్ సమస్యల పరిష్కారానికి కృషి

### - రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

### - మంత్రిని కలిసిన ఆంగ్లో ఇండియన్ ప్రతినిధుల బృందం



రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌తో ఆంగ్లో ఇండియన్స్

**విజయవాడ,నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉన్న ఆంగ్లో ఇండియన్స్ కుటుంబాల సంక్షేమానికి, వారు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. బుధవారం వెలగపూడి సచివాలయంలోని మైనార్టీ సంక్షేమ న్యాయ శాఖ పేషిలో ఆంగ్లోఇండియన్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి బృందం (ఏపీ తెలంగాణతో సహా 7 రాష్ట్రాలతో కూడినది) మంత్రి ఫరూక్ ను కలిశారు. ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డా.ఎ. రాయ్ రోజారియో, ప్రధాన కార్యదర్శి ఎన్. పాట్రిక్ డూలాండ్, సభ్యులు బార్బరా ఆన్ బెర్చీ, అమలా వాలెస్,నిక్సన్ డిఖ్రూజ్, కొరెట్టా అలియాస్ కవిత, కోరిన్ న్యూబెగింగ్ లు మంత్రి ఫరూక్,మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కే హర్షవర్ధన్,ఏపీ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి డాక్టర్ ఏ.శేఖర్ ల దృష్టికి ఆంగ్లో ఇండియన్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. రాష్ట్రంలో దాదాపు లక్ష దాకా ఆంగ్లో ఇండియన్స్ జనాభా ఉందని, అయితే ఎటువంటి అభివృద్ధికి సంక్షేమానికి నోచుకోలేక పడుతున్న ఇబ్బందులను ఫెడరేషన్ ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.ఆంగ్లో ఇండియన్స్ కు చట్టసభల్లో ప్రాతినిధ్యానికి కేటాయింపులు, ఉన్నత విద్య అభ్యాసనం, ఉపాధి కోసం రిజర్వేషన్ అమలు,బ్యాంకుల నుంచి రుణాలు అందేలా సరళీకృతమైన విధానాలు తో పాటు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూగత ప్రభుత్వ హయాంలో ఆంగ్లో ఇండియన్స్ కు దక్కాల్సిన సంక్షేమ ఫలాలు, నామినేటెడ్ పదవుల కేటాయింపులో భాగంగా వివిధ సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించే చర్యలను గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించడం జరిగిందని అన్నారు. ఆంగ్లో ఇండియన్స్ కుటుంబాల సమస్యలను పరిష్కరించేందుకు, వారి అభ్యున్నతికి అవసరమైన అన్ని చర్యలను సీఎం నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం ద్వారా చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఫెడరేషన్ ప్రతినిధుల బృందానికి మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు. అనంతరం సిక్కుల సంఘం ప్రతినిధులు కూడా మంత్రి ఫరూక్ ను కలిశారు. ఏపీలో సిక్కుల ఆర్థిక స్వావలంబన, సంక్షేమం కోసం ప్రత్యేకంగా సిక్కుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి అండగా నిలవాలని ప్రతినిధులు మంత్రిని కోరారు. సిక్కు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుపై సీఎం దృష్టికి తీసుకెళతామన్నారు.



## తడ వద్ద 20.8 కేజీల గంజాయి స్వాధీనం

### - తమిళనాడు, కర్ణాటకకు చెందిన నలుగురు స్మగ్లర్లు అరెస్ట్

**తడ, నవంబర్ 7 ప్రభాతవార్త** ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లోని తిరుపతి జిల్లా తడ వద్ద గురువారం ఉదయం పోలీసులు 20.8 కిలోల గంజాయిని, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోలీసు అధికారులు మీడియాకు వివరాలు అందజేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రవిమనోహారాచారి సూచనలతో నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు పర్యవేక్షణలో సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ, తడ ఎస్ఐ ఈ దాడుల్లో పాల్గొన్నారు.

# తిరుపతి తూర్పు మండలాల్లో తుఫాను ప్రభావంతో వర్షం

### పొలం పనులు ప్రారంభించిన రైతులు



**శ్రీకాళహస్తి నవంబర్ 7 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాల్లో గురువారం వేకువ జాము నుంచి వర్షం మొదలైంది. రెవెన్యూశాఖ అందించిన సమాచారం మేరకు శ్రీకాళహస్తిలో 16 మి.మీ,తొట్టంబేడులో 26 మి.మిలు వర్షం నమోదైంది. ఉదయం నుంచి తెరపలు తెరపలుగా వర్షం కురుస్తుంది. దాంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. ఈ ఏడాది అదనుకు ముందే పొలం పనులుప్రారంభమయ్యాయి. ఇటు తుఫాన్లు: అటు రుతుపవనాలతో వర్షాలు: తిరుపతిజిల్లా తూర్పు నియోజకవర్గాలైన శ్రీకాళహస్తి,సత్యవేడుల్లో ఈశాన్య రుతుపవనాల వల్ల వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి.ఈ నేపధ్యంలో నవంబర్ నెల సాధారణ సగటు వర్షపాతం 332 మి.మీలు నమోదౌతుంది.ఈ నేపధ్యంలో నవంబర్ చివరి వారంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయి.అయితే ఇటీవల కాలంలో రుతుపవనాల వల్ల వర్షాలు కురవటం లేదు. కానీ బంగాళాఖాతంలో ఏర్పడే తుఫాన్లు ముంచెత్తుతున్నాయి. అక్టోబర్ నెల సాధారణ సగటు వర్షపాతం 229 మి.మీలు కాగా తుఫానుతో 305 మి.మీల వర్షపాతం నమోదైంది. దాంతో డిసెంబర్ మాసంలో ప్రారంభం కావాల్సిన పొలం పనులు మొదలయ్యాయి. అయితే అక్టోబర్‌లో మూడు రోజుల్లో వర్షపాతం నమోదైంది. కానీ చెరువులకు తగినంత నీరు చేరలేదు. బాగా ఎండిన నేల తడి చేరలేదు. భూగర్భ జలాల మట్టం పెరగలేదు.దాంతో కొందరు రైతులు నార్లు పోసుకొని వ్యవసాయ పనులకు సిద్ధమయ్యారు. వ్యవసాయానికి రైతులు రెడీ: విత్తనాల కోసం వెంపర్లాట: తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాల్లో రబీ సీజన్లో సుమారు 32వేల హెక్టార్లలో వరి పంటను పండించటం ఆనవాయితి.ఈ నేపధ్యంలో ంరైతులు సన్నాహాలు చేస్తున్నారు.ఈ ఏడాది ముందుగానే వర్షాలు కురుస్తుండటంతో రైతుల్లో అనందం వెల్లివిరిస్తుంది.అయితే 'విత్తం,విత్తనం' కోసం వెతుక్కుంటున్నారు.శ్రీకాళహస్తి పరిసరాల్లో రైతులు అత్యధికంగా ఎడిటి 37ని పండిస్తారు. ప్రస్తుతం ఈ ధాన్యానికి మార్కెట్‌లో మంచి రేటు పలుకుతుంది. అయితే మేలైన వంగడం కోసం వెతుక్కుంటున్నారు. అలాగే 1010 రకం వరి కూడా బాగా పండుతుంది ఇవి స్వల్పకాలిక వంగడాలు. 90రోజుల్లో పంట చేతికొస్తుంది.అయితే అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు మార్కెట్లో బుడొడ్లు బియ్యం ధర ఆకాశానికి ఎగుస్తుంది. నెల క్రితం వరకు కిలో రూ.32లు అమ్ముతున్న బొడోడ్లు నేడు రూ.44కి పెరిగింది.పంట చేతికొచ్చే వరకు ఈ ధర కిలో రూ.50కి చేరుతుందని వ్యాపారులు, మిల్లర్లు అంచనా వేస్తున్నారు.

# తిరుమల సమాచారం

## పుష్పయాగానికి నేడు అంకురార్పణ

### - రేపు వెంకన్నకు విరులసేవ



**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లు తున్న ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం మధ్యాహ్నం శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి ఉత్స వర్లకు పుష్పయాగ మహోత్సవం వేడుకగా నిర్వహించనున్నారు. ఇందుకు శుక్రవారం (నేడు)అంకురార్పణ చేపడతారు. సువాస నలు వెదజల్లే 17రకాల పుష్పాలు, 6రకాలపత్రాలతో ఉత్స వర్లకు పుష్పార్చన వేదమంత్రాలతో పుష్పార్చన చేస్తారు. ఏడుకొండలస్వామికి ఈ ఏడాది జరిగిన సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాల్లో అర్చకుల వల్లగానీ, పరిచారకులు, భక్తుల వల్ల ఏదేని జరిగిన దోషాల నివారణకు పుష్పయాగం నిర్వహించడం సంప్రదాయం. 9వతేదీ ఉదయం సంపంగిప్రాకారంలోని కల్యాణమండపంలో ఉత్స వమూర్తులకు విశేష స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. ఆ రోజు మధ్యాహ్నం 1గంట నుండి సాయంత్రం 5గంటల వరకు స్వామి అమ్మవార్ల ఉత్స వమూర్తులను పట్టువస్త్రాభరణాలతో అలంకరించి పుష్పయాగం చేస్తారు. కల్యాణోత్స వం, ఊంజల్‌సేవ, బ్రహ్మోత్స వం ఆర్జితసేవలు రద్దయ్యాయి.

## డంపింగ్‌యార్డు నిర్వహణతీరుపై చైర్మన్ బిఆర్‌నాయుడు వాకబు



**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలక్షేత్రంలో రోజువారీగా సేకరిస్తున్న పలు రకాల తడి,పొడి చెత్త విభజన,వ్యర్థాల నిర్వహణ పక్కాగా ఉండాలని, దీనివల్ల ఎక్కడా అపరిశుభ్రత నెలకొనకూడదని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. కొండపై ప్రోగు చేస్తున్న చెత్తను తీసుకెళ్ళి కాకులకొండ వద్ద డంప్‌చేస్తున్న ప్రాంతాన్ని గురువారం ఉదయం జోరువానలోనూ ఆయన పరిశీలించారు. తనదైన శైలిలో ఛైర్మన్‌గా ఆయన పనితీరును మొదలుపెట్టారు. ఇక్కడ చెత్తసేకరించి చేర్చుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. దీనిద్వారా సేంద్రీయ ఎరువులు తయారీ గురించి సమాచారం సేకరించారు. ఇక్కడ పరిశుభ్రత, కార్మికుల ఆరోగ్యం గురించి వాకబు చేశారు.

## భక్తుల సేవకు పునరంకితం

### - టిటిడి బోర్డు సభ్యులుగా సుచిత్ర ఎల్లా, భానుప్రకాష్‌రెడ్డి, కోటేశ్వరరావు ప్రమాణం



**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సేవకులుగా సేవచేసే భాగ్యం కలగడం తమ అదృష్టంగా భావిస్తున్నామని టిటిడి బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్లా, భానుప్రకాష్‌రెడ్డి, మునికోటేశ్వరరావుతెలిపారు. భక్తుల సేవకు పునరం కితం కావడం ఆనందంగా ఉందన్నారు. టిటిడి ధర్మకర్తలమండలి సభ్యులుగా నియమితులైన వీళ్ళు గురువారం ఉదయం ఆలయంలో ప్రమాణస్వీకారం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ప్రమాణస్వీకారం చేయించారు. స్వామివారి దర్శనాంతరం బోర్డు సభ్యులకు ,కుటుంబసభ్యులకు రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు.

## శ్రీవారిసేవలో సుబుధేంద్రతీర్థస్వామి



**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం మంత్రాలయం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థస్వామి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు.తీర్థప్రసాదాలు అందజేశారు.

## 28నుండి పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

### -27న అంకురార్పణ, డిసెంబర్ 2న గజవాహనం, 6న పంచమీతీర్థం



**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుచానూరులో కొలువైన శ్రీపద్మావతిఅమ్మవారి వార్షిక బ్రహ్మోత్స వాలు ఈనెల 28వతేదీ నుండి డిసెంబర్ 6వరకు తొమ్మిదిరోజులు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్స వాల్లో ప్రధానంగా 27వతేదీ బుధవారం సాయంత్రం అంకురార్పణ, 28వతేదీ గురువారం ధ్వజారోహణం, డిసెంబర్ 2న సోమవారం గజవాహనం, 3న మంగళవారం స్వర్ణరథం,రాత్రికి గరుడవాహనం, చివరగా డిసెంబర్ 6వతేదీ శుక్రవారం అమ్మవారి పంచమీతీర్థం ఘట్టాలు నిర్వహిస్తారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్స వాల తరహాలోనే తిరుచానూరు అమ్మవారి బ్రహ్మోత్స వాలు జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం,డిప్యూటీ ఇఒ ప్రశాంతి ఏర్పాట్లు చేస్తున్నారు.

## అల్పపీడనం.. తిరుమలలో భారీ వర్షం

**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి :** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో గురువారం తిరుమలలో భారీ వర్షం కురిసింది. వాతావరణంలో మా ర్పుతో చల్లటి గాలు లు వీస్తుం డటంతో కురుస్తున్న వర్షం జోరుగా కురిసింది.

**VIJAYAWADA MUNICIPAL CORPORATION**
"E" Procurement Notice No.28/VMC/CDB/2024-25,Dt.07-11-2024

BT, Toilets, Slab, Drain, BT, GI/ Water Supply , Bore well, Sewer network, repairs, Operation and Maintenance of greenary & works, While kerosene, Dog Kennels Dismantling of dilapidated buildings and clearing the debris (OPEN AUCTION). Invite Expression of interest for Recycle and Reuse of Treated Wastewater from Auto Nagar STP and other STPs to Auto Nagar industrial area/ Other industries/ Thermal Power Plants through public private Partnership (PPP) offline (Total 41 works)-Est.Amount 4554.90 Lakhs.

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in.
Offline tender can be seen @ http://www.ourvmc.org/engg/gentenders.asp

S/d-
For COMMISSIONER

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION** VIZAG
"e" Procurement Tender Notice
No. 4/2024-25/CE/SE(P-II&WSM)/EE-(PD-I)/DB/GVMC. 07-11-2024
Number of works 02, Value of works Rs. 5.00 Crores
Tender Opening Dt. 08.11.2024, Closing Date. 22.11.2024
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE(PD-I), Cell No. 9848308824
For Commissioner

# పోలవరం ప్రాజెక్టుపై కొనసాగుతున్న నిపుణుల మేధోమథనం

విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్త ప్రతినిధి: ప్రాజెక్టుపై నిపుణుల మేధోమథనం కొనసాగుతుంది. ఎగువ కాఫర్ డ్యాం సీపేజీని తగ్గించి నిర్మాణ పనులు చేసుకొనేందుకు ఏమేం చర్యలు చేపట్టాలన్న దానిపై నిపుణులు ప్రధానంగా చర్చించారు.ఎ. 10 లక్షల క్యూసెక్కులలోపు ప్రవాహాలు ఉంటే సీపేజీఅంతగా ఉండటం లేదన్న అంశమూ చర్చకు వచ్చింది. సాయంత్రం విదేశీ నిపుణులు ,కేంద్ర జలసంఘం అధికారులు ప్రత్యేకంగా చర్చించుకున్నారు. సీపేజీపై ఆఫ్రి సంస్థ చేపట్టిన 3డీ నమూనా అధ్యయన వివరాలను గురువారం సమర్పించనున్నారు. పోలవరంలో సీపేజీ నివారణపై మిగిలిఉన్న కొద్దిపాటి చర్చ గురువారం ముగించి, కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం దృష్టి పెట్టనున్నారు. నిర్మాణ షెడ్యూలుతో పాటు డిజైన్లు ఇతర అంశాలూ చర్చకు రానున్నాయి. శుక్రవారం చర్చ మొత్తం ప్రధాన డ్యాం నిర్మాణంపై ఉండనుంది. ఫలితాలపై విదేశీ నిపుణులు కేంద్ర జలసంఘం అధికారులు , కేంద్ర జలసంఘం ఛైర్మన్ విడివిడిగా అంతర్గతంగా చర్చించుకుంటారు. ఆ తర్వాతే అన్ని అంశాలపై తుది నిర్ణయాలపై వెలువరిస్తారు.

ఈ చర్చల్లో కేంద్ర జలసంఘం డైరెక్టర్ రాకేష్, డిప్యూటీ డైరెక్టర్లు అశ్వనీ కుమార్ వర్మ, గౌరవ్ తివారీ, కేంద్ర ఇసుక మట్టి పరిశోధన సంస్థ డైరెక్టర్ చిత్ర, శాస్త్రవేత్త మనీష్ గుప్తా, పోలవరం అథారిటీ చీఫ్ ఇంజినీరు రాజేష్‌కుమార్ ఆకృతుల సంస్థ చీఫ్ ఇంజినీరు రత్నకుమార్ , ఎన్.పుల్లారావు, వ్యాప్కోస్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమితాబ్ త్రిపాఠి ఆఫ్రి ఎండీ సాయి శీలాకృష్ణ బావర్ డైరెక్టర్ హసన్, మేఘా సీనియర్ మేనేజర్ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు. పోలవరం క్యాంపు కార్యాలయంలో కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజినీరు విజయ్ శరణ్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. తొలుత ఈ బృందం ప్రాజెక్టులో కొంత ప్రాంతాన్ని సందర్శించింది. మధ్యాహ్నం నుంచి చర్చలు ప్రారంభమయ్యాయి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు చేస్తున్న మేఘా కంపెనీ తరపున పనిచేస్తోన్న ఆఫ్రి డిజైన్ సంస్థ ఎగువ కాఫర్ డ్యాం సీపేజీపై తమ పరీక్షల వివరాలను, సమస్య పరిష్కారానికి పలు ప్రతిపాదనలను సమావేశం ముందుంచింది.

గోదావరిలో ఏస్థాయి నీటి ప్రవాహాల వద్ద ఎంత సీపేజీ ఉంటుందన్న దానిపై ప్రజంటేషన్ ఇచ్చింది. ఎగువ కాఫర్ డ్యాం కోసం దిగువన జెట్ గ్రౌటింగు పనుల్లో కొంత సమస్య ఉందని గుర్తించారు. దీనికి కాఫర్ డ్యాంలో కొంత గ్రౌటింగు చేసే అంశాన్ని నిపుణుల బృందం చర్చించింది.

ప్రస్తుతం ప్రధాన డ్యాం వద్ద 40 పంపుల ద్వారా నీటిని ఎత్తిపోస్తున్నారు. ప్రస్తుతం 80 క్యూసెక్కుల సీపేజీ మాత్రమే ఉన్న నేపథ్యంలో పనులకు అంతరాయం ఉండకపోవచ్చని అభిప్రాయపడ్డారు.



సచివాలయం పబ్లిసిటీ సెల్లో క్యాన్సర్ పై అవగాహన బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న ఆరోగ్యశాఖ మంత్రి

# సార్వత్రిక క్యాన్సర్ స్క్రీనింగ్‌పై పోస్టర్లు, బ్రోచర్ల ఆవిష్కరణ

## - వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్

సచివాలయం,నవంబర్ 7,ప్రభాతవార్త : 18ఏళ్ళ పైబడిన వయసున్న గల మహిళలకు(లక్ష్యం 2కోట్లమంది) రొమ్ము క్యాన్సర్ పరీక్షల్ని, 30ఏళ్ళు దాటిన మహిళలకు(లక్ష్యం 1.63కోట్ల మంది) గర్భాశయముఖద్వార క్యాన్సర్ పరీక్షల్ని చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.18ఏళ్ళు దాటిన మహిళలు,పురుషులు దాదాపు 3.94మందికి నోటి క్యాన్సర్ పరీక్షలు చేయాలని నిర్ణయించారు.డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా క్యాన్సర్ సంరక్షణపై వార్షిక వ్యయం 2019-20ల్లో రూ.217కోట్ల నుంచి ఇప్పుడు సుమారు రూ.600-700కోట్లకు పెరిగింది. గ్లోబోకాన్ 2022 నివేదిక ప్రకారం దేశంలో ఏడాదికి 14లక్షల కేసులు నమోదుకాగా,ఇందులో క్యాన్సర్ కు సంబంధించినవి 9లక్షల మేర మరణాలున్నాయి.మన రాష్ట్రంలో సంవత్సరానికి 73,536కొత్తకేసులు నమోదవుతుండగా క్యాన్సర్ సంబంధిత మరణాలు 40,307గా నమోదయ్యాయి.17ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు చెందిన ప్రివెంటివ్ అంకాలజీ విభాగాల నుంచి 123మంది స్పెషలిస్టులు,రెఫరల్ సేవలను అందించడంలో భాగస్వామ్య వహిస్తున్నారు. పిహెచ్‌సిల 3002మంది మెడికల్ ఆఫీసర్లు ,సెకండరీ హెల్త్‌కు చెందిన డెంటిస్టులు ప్రిలిమినరీ స్క్రీనింగ్ చేశాక అనుమానిత కేసుల్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రులు,నెట్‌వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేస్తారు.పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో సగటులన ఒక్కో బృందం దాదాపు 40నుంచి 45మందిని పరీక్షిస్తారు.కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు,ఎఎన్ఎంలు,ఆషా వర్కర్ ఇంటింటికి వెళ్ళి 30ఏళ్ళు పైబడిన మహిళలకు గర్భాశయ క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తారు.విలేజ్‌హెల్త్ క్లినిక్‌కు వారు వచ్చేలా చైతన్యపరుస్తారు,.విలేజ్ హెల్త్ క్లినిక్‌లో మెడికల్ ఆఫీసర్ పరీక్షలు నిర్వహిస్తారు.

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం దాదాపు 6 నుంచి 9నెలల వ్యవధిలో పూర్తిచేయాలని ప్రభుత్వం సంకల్పించింది.క్యాన్సర్‌ను ఎదుర్కొనేందుకు కూటమి ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో మీడియా కూడా భాగస్వామ్యం కావలన్నారు.

# సమాజసేవ కార్యక్రమాలను బలోపేతం చేయాలి

## - స్కౌట్స్, గైడ్స్ వజ్రోత్సవ వేడుకల్లో రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్



రైల్వేలో జరిగిన స్కౌట్,గైడ్స్ వజ్రోత్సవ లోగోను ఆవిష్కరిస్తున్న జీఎం జైన్

గుంతకల్లు రైల్వే,నవంబరు 7,ప్రభాతవార్త భారత స్కౌటింగ్,గైడింగ్ విధానాలకు అనుగుణంగా సామాజిక బాధ్యతతో సేవ కార్యక్రమాలను బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ఉద్ఘాటించారు. భారత స్కౌట్స్,గైడ్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం ఆయన అదనపు జీఎం నీరజ్ అగర్వాల్‌తో కలిసి వజ్రోత్సవ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75వ భారత్ స్కౌట్స్,గైడ్స్ వ్యవస్థాపక ఫ్లాగ్ డే వేడుకలను సికింద్రాబాద్‌లోని సౌత్ లాలా గూడ రైల్వే మిక్స్‌డ్ హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా స్కౌట్ అధికారులు,స్కౌట్స్,గైడ్స్ రైల్వే కాలనీలో జరిగిన ఎా క ద:ా న్ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ ం ా ( ష ట కమీషనర్(అడల్ట్ రిసోర్సెస్), రైల్వే చీఫ్ పర్సనల్ ఆఫీసర్ జి.ఆర్.ఎస్ రావు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో స్కౌట్స్,గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి ఏ.కె రావత్,స్కౌట్స్,గైడ్స్ అధికారులు పాల్గొన్నారు. స్కౌట్స్,గైడ్స్ సభ్యులు,జీఎం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ చీఫ్ పాట్రన్ అరుణ్‌కుమార్ జైన్‌ని కలిసి ఫ్లాగ్ డే స్టిక్కర్‌ను అందచేసి డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్ లోగోను ఆవిష్కరించారు. రైల్వే భారత్ స్కౌట్స్,గైడ్స్ అధ్యక్షులు నీరజ్ అగర్వాల్,భారత్ స్కౌట్స్,గైడ్స్ రాష్ట్ర కమీషనర్ పి సి సి ఎమ్ కె పద్మజ,రైల్వే భారత్ స్కౌట్స్ ,గైడ్స్ హైదరాబాద్ డివిజన్ డిఆర్ఎం లోకేష్ విష్ణోయలకు ఫ్లాగ్ డే స్టిక్కర్‌ను అందచేశారు. స్కౌట్స్,గైడ్స్ ఆవిర్భావం-విశిష్టత : నవంబరు 3 నుండి 9వ తేదీ వరకు జరిగే స్కౌట్స్,గైడ్స్ వీక్-2024లో ప్రధానమైన 5వరోజున 'ఫౌండేషన్ డే' జరుపుకుంటారు. భారత్ స్కౌట్స్,గైడ్స్ అనేక సంస్థల కలయికతో 1950 నవంబరు 7న స్థాపించబడింది. దీంతో ప్రతి ఏటా నవంబరు 7న వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటారు. స్కౌటింగ్,గైడింగ్ సూత్రాలకు అనుగుణంగా నాయకత్వం, స్వావలంబన, సామాజిక సేవ,పర్యావరణ పరిరక్షణ,అవగాహన వంటి విలువలను ప్రోత్సహించడం ద్వారా యువత అభివృద్ధికి దోహదపడటం భారత్ స్కౌట్స్,గైడ్స్ ముఖ్య లక్ష్యం. దేశవ్యాప్తంగా స్కౌట్స్,గైడ్స్ యూనిట్లు నిర్వహించే పలు కార్యక్రమాలు,కార్యకలాపాలు వేడుకలతో ఫౌండేషన్ డే రోజున జరుపు కుంటారు. ఈ కార్యకలాపాలలో భాగంగా పతాకా విష్కరణ గావించడంతో పాటు ర్యాలీలు,సమాజ సేవా ప్రాజెక్టులు,స్కౌట్స్,గైడ్స్ ఉద్యమం ఆదర్శాలను బలోపేతం చేసే కార్యక్రమాలు, అభాగ్యులకు మానవతా దృక్పథంతో సహాయ పడటం, సమాజానికి గొప్ప శ్రేయస్సు కోసం పనిచేయడం వంటివి ఉన్నాయి. భారతదేశంలో బాధ్యతా యుతమైన పౌరులను రూపొం దించడంలో ఈ సంస్థ యొక్క ప్రభావం, ప్రాముఖ్యతను ప్రతిభింబించే అవకాశాన్ని కూడా నేడు అందిస్తుంది. ఈ సందర్భంగా గుంతకల్లు రైల్వే ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ మధుసూధనరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,స్కౌట్స్,గైడ్స్ ఉన్నారు.

# రాష్ట్రంలో సోషల్ మీడియా అరెస్టులు

## - నాడు వైఎస్సార్సీ చేస్తున్నదే నేడు టిడిపి చేస్తోంది..

ఒంగోలు, ప్రభాతవార్త ఏపీలో కూటమి సర్కారు ఏర్పడిన తరువాత నాలుగు నెలల పాటు ఎలాంటి కక్ష సాధింపు రాజకీయాలకు చోటు చేసుకోలేదు. వారు చేసినట్లే మేమెందుకు చేయాలని టీడీపీ నేతలు అనుకున్నారు. కూటమి నేతలు కూడా అదే అనుకున్నారు. అది చేతగాని తనంగా భావించారేమో కాని సోషల్ మీడియాలో కూటమి నేతలు, వారి కుటుంబాల్లోని మహిళలపై అత్యంత దారుణంగా పోస్టులు పెట్టడం ప్రారంభమైంది. ప్రశ్నించడం అంటే ఇంట్లో ఆడవాళ్ళను బూతులు తిట్టడం అన్నట్లుగా మారిపోయింది. అది ఏ పార్టీలో వారైనా అసభ్యంగా పోస్టులు పెడితే చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. హోంమంత్రిత్వ శాఖపై డిప్యూటీ సీఎం ఫైర్ అయ్యేంతవరకు వెళ్లింది. ఆయన అలా అనగానే ఇక అరెస్టుల పర్వం ప్రారంభమైంది. సోషల్ మీడియాలో అభిప్రాయాలపై పెడితే ఎవరు ఏమి అనరు. కాని అభిప్రాయం పేరుతో ఫేక్ న్యూస్ స్ప్రెడ్ చేయడం, ప్రభుత్వ పెద్దల కుటుంబాలను లాగి తీవ్ర పదజాలంతో దూషించడం వంటివి చేస్తే మాత్రం ఎవరు సహించే అవకాశం ఉండదు. ఇప్పటికి మూడు నాలుగు సార్లు పలువురు నోటీసులు ఇచ్చినా పోలీసు వారి దాడి తగ్గక పోవడంతో అరెస్టులు ప్రారంభించారు. వీరిలో ఓ నిందితుడిని ఎంపీ అవినాష్ రెడ్డి చొరవతో వదిలేసినట్లు ఆరోపణలు రావడంతో ఏకంగా ఎస్పీనే బదిలీ చేశారు. అంటే ప్రభుత్వం ఎంత సీరియస్‌గా ఉందో అర్థం చేసుకోవచ్చు. భావప్రకటన స్వేచ్ఛ అంటే బూతులు తిట్టడం కాదని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయితే వైసీపీ వలన కూడా పోస్టింగ్‌లు వైసీపీ ప్రముఖుల ఆడవారిపై కూడా పోస్టింగ్‌లు కూటమి వారు విచ్చలవిడిగా పెడుతున్నట్లు సమాచారం. వారిపై కూడా ఇలాగే చర్యలు తీసుకుంటే మంచిదన్న అభిప్రాయం పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఏపీలో జరుగుతున్న ప్రతి అంశంపై విస్తృతంగా ఫేక్ న్యూస్ స్ప్రెడ్ అవుతూ ఉంటుంది. విజయవాడ వరదలపై జరిగిన తప్పుడు ప్రచారంపై మంత్రులంతా కలిసి ప్రెస్‌మీట్ పెట్టి వివరణ ఇచ్చారు. అయినా ఆపకపోగా మీడియాలో రావడంతో ఓ పత్రిక ఎడిటర్‌పై కేసు పెట్టేశారు. అనేక మంది సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు పెట్టారు. ఫేక్ పోస్టులపై అనేక సార్లు ఫ్యాక్ట్ చెక్ డిపార్టుమెంట్ హెచ్చరికలు జారీ చేసింది. ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తే కేసులు పెడతామని హెచ్చరించారు. ఇప్పుడు అలాగే కేసులు పెడుతున్నారు. వైసీపీ హయాంలో టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అర్ధరాత్రి తలుపులు బద్దలు కొట్టి అరెస్టులు చేసి తీసుకుపోయే వారు. ఇలా మొత్తం 3 వేల కేసులు నమోదు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు టీడీపీ కూడా అదే చేస్తుందని వైసీపీ ఆరోపిస్తుంది. అయితే తాము నాలుగు నెలల పాటు సమన్వయం పాటించామని, అదే అలుసుగా తీసుకున్నారని, ఇక సహించేది లేదని కూటమి నేతలు అంటున్నారు. సోషల్ రాజకీయంలో అసలు బాధితులుగా కార్యకర్తలే మిగిలిపోతున్నారు.

# టెన్నిస్ పోటీల్లో రాష్ట్రంలోనే ప్రథమస్థానం

## - సచివాలయ సర్వేయర్ ప్రతిభ

## - ఢిల్లీలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీల్లో విజయం సాధించిన శ్రీరాఘవ (ఫోటోలో ఎడమవైపు బ్లూకలర్ టీషర్టు ధరించిన వ్యక్తి)

శ్రీకాళహస్తి, నవంబర్ 7 ప్రభాతవార్త ఏపి సివిల్ సర్వీసెల్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలు గత నెల 29న శాఫ్ ఆధ్వర్యంలో ఎస్వీయూనివర్సిటీలోని శ్రీనివాస ఆడిటోరియంలో జరిగిన డిపార్ట్‌మెంట్ పోటీల్లో జిల్లా స్థాయి టెన్నిస్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన పోటీల్లో శ్రీకాళహస్తి పట్టణం కొండమిట్టలో నివాసం ఉంటున్న సిద్దిరాజుశ్రీరాఘవ గత కొన్ని సంవత్సరాలుగా టెన్నిస్ పోటీల్లో ప్రతిభ చూపుతున్నాడు. జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో కెప్టెన్‌గా ఎన్నికై పలువురి ప్రశంసలు అందుకున్నాడు. ఈనెల 6వ తేదీన విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీలు నిర్వహించారు. ఇందులో శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన సిద్దిరాజుశ్రీరాఘవ, విజయనగరంకు చెందిన ప్రశాంత్‌పై విజయం సాధించి రాష్ట్ర స్థాయిలోనే ప్రథమస్థానం సాధించడం విశేషం. శ్రీకాళహస్తి పట్టణం క్రీడాకారులకు నిలయం. ఆది నుంచి శ్రీరాఘవ టెన్నిస్ పోటీల్లో తన ప్రతిభ చూపుతూ సత్తా చాటుతున్నాడు. రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో 80మంది క్రీడాకారులు పాల్గొనగా ఇందులో ఐదుమందిని కెప్టెన్‌లుగా ఎంచుకుంటారు. వీరిలో శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన శ్రీరాఘవ ప్రథమస్థాయిలో నిలచి తన సత్తా చాటి శ్రీకాళహస్తి కీర్తిని ఇనుమడింపచేశాడు. మరికొన్ని రోజుల్లో డిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు హాజరై విజయవంతంగా తిరిగిరావాలని పలువురు పేర్కొంటున్నారు. సిద్ధిరాజు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండల తహశీల్దార్ కార్యాలయంలో తొట్టంబేడు సచివాలయ సర్వేయర్‌గా విధులు సమర్ధవంతంగానే నిర్వహిస్తూ టెన్నిస్ పోటీల్లో పాల్గొంటున్నాడు. ఈసందర్భంగా రాఘవను తొట్టంబేడు తహాశీల్దార్ యు.మధుసూధనరావు, సర్వేయర్ హరనాథ్, సచివాలయ సర్వేయర్లు లోకేష్‌లతో పాటు పలువరు సర్వేయర్లు, విఆర్‌ఓలు అభినందించారు.

# అల్లు అర్జున్‌పై కేసు కొట్టివేసిన హైకోర్టు

విజయవాడ నవంబర్ 7 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారంటూ ప్రముఖ సినీనటుడు అల్లు అర్జున్ వైకాపా మాజీ ఎమ్మెల్యే రవిచంద్ర కిశోర్‌రెడ్డిపై నంద్యాల రెండో పట్టణ పోలీసులు నమోదు చేసిన కేసును హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే.కృపాసాగర్ బుధవారం కొట్టివేశారు. ఎన్నికల సమయంలో నంద్యాలలోని రవిచంద్ర కిశోర్‌రెడ్డిని ఇంటికి సినీనటుడు అల్లు అర్జున్ రావడంతో అక్కడ అధిక సంఖ్యలో ప్రజలు చేరారని ఇది ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించమేనని నంద్యాల గ్రామీణం డిప్యూటీ తహసీల్దార్ ఈ ఏడాది మే 11 న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును ఆధారంగా వారిద్దరు ప్రభుత్వ ఉద్యోగి ఇచ్చిన ఉత్తర్వులపై అవిధేయత చూపారు అంటూ కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలని వారిరువురూ హైకోర్టులో పిటిషన్ వేయగా దీనిపై ఇటీవలే వాదనలు ముగించిన న్యాయమూర్తి బుధవారం తీర్పు వెల్లడించారు. స్నేహితుడైన కిశోర్‌రెడ్డి ఇంటికి అల్లు అర్జున్ వెళ్లారు. అభిమానులను ఆహ్వానించినట్లు ఆధారాలేవు. ఒకటోచ చేరిన అభిమానులను చెదారగొట్టాల్సిన బాధ్యత అధికార యంత్రాగానిదే. ఆ పనిచేయకుండా డిప్యూటీ తహసీల్దారు తప్పుడు మార్గంలో క్రిమినల్ చర్యలకు ఉపక్రమించారు.

# శ్రీకాళహస్తిలో 'అఘోరి' హల్ చల్

## సిఐతో వాగ్వావాదం, దర్శనానికి అనుమతించని అధికారులు



ఆత్మహత్యకు పాల్పడుతున్న అఘోరితో మాట్లాడుతున్న సిఐ గోపి

శ్రీకాళహస్తి నవంబర్ 7 ప్రభాతవార్త శ్రీకాళహస్తిలో గురువారం ఉదయం 'అఘోరి' హల్ చల్ చేసింది. శరీరంపై పెట్రోల్ పోసుకొని ఆత్మార్పణకు పూనుకున్నారు.తమ కారును తగుల బెట్టుకోవటానికి సిద్దం అయ్యారు. అయితే ఆలయ మహిళా సెక్యూరిటి ఆమెకు వస్త్రాలను ధరింపజేయటానికి ప్రయత్నించగా మా సిద్దాంతాలకు వ్యతిరేకమంటూ ఆమె వాదించింది. ఇక చాలాసేపు అర్బన్ సిఐ డి.గోపితో వాగ్వివాదం జరిపింది. గురువారం ఉదయం అఘోరి తన కారులో శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చింది. ఆలయానికి రెండో గేటు వద్ద కార్‌పార్కింగ్‌లో పార్కింగ్ చేసి చేతిలో శూలం పట్టుకొని చక చకా ఆలయంలోని 16 కాళ్ళ మండపం నుంచి రూ.750 రాహుకేతుదోష పూజలు నిర్వహించే మండపం వరకు చక చకా నడుచుకుంటూ ఆలయం లోపలకు వెళ్ళాలని వెళుతుండగా ఆలయ సెక్యూరిటి సిబ్బంది అడ్డుకున్నారు. ఇక్కడి ఆలయంలో 'నగ్నం'గా వెళ్ళటానికి వీల్లేదని అడ్డుకున్నారు. దాంతో ఆమెను మళ్ళీ తన కారువద్దకు తీసుకు వచ్చారు. ఆమె వారితో వాగ్వివాదానికి దిగారు. తనను దేశంలోని ఏ ఆలయంలోనూ అడ్డుకోలేదన్నారు. మీరు ఎందుకు నన్ను అడ్డుకుంటున్నారని నిలదీశారు.అయితే ఆలయ రక్షణ సిబ్బంది అంగీకరించకపోవటంతో ఆమె తన దైవంను దర్శించుకొనుటకు అనుమతించలేదు కాబట్టి తమ కారులో ఉన్న పెట్రోల్ క్యాన్‌ను తీసి శరీరం నిండా స్నానమాచరించినట్లు పోసుకున్నారు. కారుపై వేసి తాము ఆత్మార్పణం చేసుకుంటామంటూ సిద్ద పడ్డారు.

# సోషల్ మీడియా సైకో బాధితుల్లో నేనూ ఉన్నా: షర్మిల

విజయవాడ నవంబర్ 7 ప్రభాతవార్త ప్రతినిధి: కొందరు సైకోలు పార్టీలతో కలిసి సోషల్ మీడియాను భ్రషుట పట్టించారని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల మండిపడ్డారు. మానవ సంబంధాలు రక్త సంబంధాలు మరిచి మృగాలుగా మారారని విమర్శించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. తల్లి చెల్లి అనే ఇంగితజ్ఞానం కూడా లేకుండా పోస్టులు పెట్టారు. ప్రశ్నించే మహిళలపై అసభ్యకర పోస్టులతో రాక్షస ఆనందం పొందారు. సోషల్‌మీడియా సైకో బాధితుల్లో నేనూ ఉన్నా అసభ్యకర పోస్టులతో పరువు ప్రతిష్ఠ దెబ్బతీసే పోస్టులు పెట్టారు. పైశాచిక ఆనందం పొందే సైకోలపై కఠిన చర్యలు తీసుకోవాలని నాతో సహా నా తల్లి విజయమ్మ, సునీతలపై విచ్చలవిడిగా పోస్టులు పెట్టారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డికే పుట్టలేదని నన్ను అవమానించారు. నా ఇంటి పేరు కూడా మార్చి రాక్షస ఆనందం పొందారు. నాపై అసభ్యకర పోస్టులు పెట్టిన వర్రా రవీంద్రరెడ్డిపై కేసు పెట్టా. సైకోలా పోస్టులు పెట్టిన రవీంద్రరెడ్డి అరెస్టును స్వాగతిస్తున్నాం. దారుణమైన పోస్టులు పెట్టేవారు ఏ పార్టీలో ఉన్నా అంతు చూడాలి అని షర్మిల మండిపడ్డారు.

# కళ్లుండి చూడలేని కబోధిలా జగన్ రెడ్డి :మంత్రి అనగాని సత్యప్రసాద్

## - తల్లి, చెల్లెళ్ల వ్యక్తిత్వాన్ని కూడా హననం చేసిన వ్యక్తి జగన్ రెడ్డి

అమరావతి: అబద్దాల బతుకులోంచి బయటపడలేకపోతున్న జగన్ రెడ్డి మరోసారి కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మడానికి ప్రయత్నించారని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. అసభ్యకర పోస్టులు పెట్టే వారిని, సమాజాన్ని విధ్వంసం చేసే కుట్రతో సోషల్ మీడియాను వినియోగిస్తున్న వారిని చట్టబద్ధంగా అరెస్ట్ చేస్తే జగన్ రెడ్డి వారంతా బుద్ధిమంతులు అన్నట్లుగా అబద్దాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో పేటీఎం బ్యాచ్ ను ఊరిమీద పడ్డ పిచ్చి కుక్కల్లాగా ప్రతిపక్ష నాయకులపైకి ఊసి గోల్పారని, సోషల్ మీడియాను హద్దు మీరి దుర్వినియోగం చేసిన వీరిపై చట్ట పరంగా కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. తన పేటీఎం బ్యాచ్ ద్వారా ప్రత్యర్థుల తోపాటు తన తల్లి, చెల్లెళ్ల వ్యక్తిత్వాన్ని కూడా హననం చేయించిన వ్యక్తి ప్రపంచంలో జగన్ రెడ్డి మాత్రమే నని అన్నారు. తన పాలనా కాలంలో ప్రతిపక్ష నేతలను అణిచివేడయమే లక్ష్యంగా వేల కొద్ది అక్రమ కేసులు పెట్టి, చివరకు నిప్పులాంటి మా పార్టీ అధినేత చంద్రబాబును కూడా అక్రమ కేసులో జైలుకు పంపిన జగన్ రెడ్డి శాంతిభద్రతల గురించి మాట్లాడటమంటే దెయ్యాలు వేదాలు వల్లించడమేనని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో మహిళలపై ప్రతి 8 గంటలకు ఒక అత్యాచారం, ప్రతి గంటలకు ఇద్దరు మహిళలపై లైంగిక దాడులు జరిగాయని చెప్పారు. అదే కూటమి ప్రభుత్వ పాలనలో మహిళలపై నేరాలు 25 శాతం మేరకు తగ్గాయని, వీటిని కళ్లుండి చూడలేని కబోధిలా జగన్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని చురకలు అంటించారు.

ఇప్పటికీ మహిళలపై నేరాలు కొనసాగడానికి జగన్ రెడ్డి పాలనా కాలంలో పెంచిపోషించిన గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యమే కారణమని అన్నారు.

# ప్రభుత్వ విధానాలను సరళతరం చేసి రాష్ట్రాన్ని పెట్టుబడులకు అనుకూలంగా మార్చండి

## : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

సచివాలయం,నవంబర్ 7,ప్రభాతవార్త : రాష్ట్రంలో న ా త న ం ా ఎంఎస్ఎంఈ ల ఏర్పాటును పెంచే దిశగా సత్వర చర్యలు తీసుకోవాలని ఎంఎస్ ఎంఈల పై క్షేత్రస్థాయి పర్యవేక్షణ పెంచాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మ ధ్య త ర హ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖమంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సచివాలయంలో ఎంఎస్ఎంఈ శాఖ పనితీరుపై మంత్రి శ్రీనివాస్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను సరళతరం చేసి మరిన్ని సంస్థలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవలాని సూచించారు.కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న ఎంఎస్ఎంఈ పథకాలన్నింటిని వినియోగించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఔత్సాహి కులకు అనుకూలమైన వాతావరణాన్ని తయారుచేసి, పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు తగిన పరిష్కారం చూపాలని అధికారులను కోరారు.ఒక ఇంట్లో ఒక పారిశ్రామిక వేత్త నినాదాన్ని క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా సత్వర చర్యలు ఉండాలని మంత్రి శ్రీనివాస ఈ సందర్భంగా సూచించారు.సమావేశంలో పరిశ్రమల శాఖకార్య దర్శి యువరాజ్,ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ ఎండి నందని సలారియా తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో కుర్చీ పోరు..

## మేయర్‌తో వాగ్వాదానికి దిగిన కడప ఎమ్మెల్యే..


## ఎమ్మెల్యే తీరుకు నిరసనగా పాలకవర్గం వాకౌట్..

కడప కార్పొరేషన్, నవంబర్ 7 ప్రభాతవార్త: ప్రజా సమస్యలపై చర్చించాల్సిన కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో పాలకవర్గం, మేయర్, అధికార పార్టీ ఎమ్మెల్యే మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ప్రజా సమస్యలు అటకెక్కాయి. కార్పొరేషన్ లో అవినీతి చోటు చేసుకుందని, దీనిని ఎక్కడ లేవనెత్తుతామోనని భయపడి, మహిళా ఎమ్మెల్యేకి ఇవ్వాల్సిన మర్యాద ఇవ్వకుండా కుర్చీల ఆట ఆడారని ఎమ్మెల్యే మాధవి విమర్శించారు. మేయర్ పై ఎమ్మెల్యే అవినీతి ఆరోపణలు చేయడంతో ఇరువురి మధ్య మాటల యుద్ధం కొనసాగింది. గురువారం కడప నగరపాలక సంస్థలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఎక్స్ అఫీషియల్ నెంబర్‌గా సభకు హాజరైన ఎమ్మెల్యే మాధవి రెడ్డి కి వేదిక పైన కుర్చీ లేదని నిలబడి తమ నిరసన తెలియజేశారు. మైక్ తీసుకుని సర్వసభ్య సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాధవి మాట్లాడారు. అజెండాకు సంబంధించిన అంశాలు కాకుండా ఇతర అంశాలు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉండడంతో మేయర్, కార్పొరేటర్లు అభ్యంతరం తెలిపారు. లేచి నిలబడి నిరసన తెలిపారు. ఎక్స్ అఫీషియో మెంబర్ గా వచ్చాను, ప్రజా సమస్యలపై మాట్లాడుతూ ఉన్నాను, అడ్డు తగల వద్దని కోరారు. దీంతో అజెండా ప్రకారము వెళ్లాలని సభ్యులు కోరారు. గతంలో తనను గౌరవించిన కార్పొరేటర్లు ఇప్పుడు ఎందుకు సహకరించడం లేదని ప్రశ్నించారు. మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా దాడికి ప్రయత్నిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల మద్దతు తనకు ఉందని, మహిళా ఎమ్మెల్యేను అవమానిస్తే మహిళలదరినీ అవమానించినట్లేనని చెప్పారు. అవినీతి బయటపడుతుందనని అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. పదేళ్లుగా మేయర్ గా ఉన్న మహిళా సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, ఎమ్మెల్యేగా ఒక మహిళ మాట్లాడుతూ ఉంటే అడ్డు తగులుతున్నారని అన్నారు. వైసిపి కార్పొరేటర్లు గోల చేయడంతో సభ రసా బసగా మారింది. మేయర్, కార్పొరేటర్లు వాకౌట్ చేసి సభ నుంచి వెళ్లిపోయారు. కార్పొరేషన్ ఎదుట టిడిపి నాయకులు మేయర్ పై పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సమావేశం వాయిదా అనంతరం మేయర్ తన ఛాంబర్ లో పాత్రికేయులతో మాట్లాడారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి తీరు సభలో సరిగా లేదన్నారు. కథ సమావేశంలో ఆమెను గౌరవించామని గుర్తుచేశారు. వైసిపి కార్పొరేటర్ల పై వ్యక్తిగత విమర్శకు దిగారన్నారు.

# ట్రంప్ విజయోత్సవాల్లో ఎలాన్ మస్క్ ప్రత్యక్షం

## కుటుంబంతో కలసి హాజరైన ప్రపంచ కుబేరుడు

## వేడుకలలో కనిపించని ట్రంప్ సతీమణి మెలనియా



**వాషింగ్టన్,నవంబరు 7:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్ విజయం సాధించిన తర్వాత ఆయనకు ముందునుంచి మద్దతు ఇస్తున్న ఎలాన్ మస్క్ తన కుటుంబంతోసహా ట్రంప్ కుటుంబంతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. మొత్తం రెండు కుటుంబాలు కలిసి గ్రూప్‌ఫోటోను షేర్‌చేసారు. అగ్రరాజ్యానికి 47వ అధ్యక్షుడిగా ఎన్నికయిన ట్రంప్ విజయంవెనుక ప్రపంచకుబేరుడు ఎలాన్ మస్క్ ఉన్న సంగతి అందరికీతెలిసిందే. యుఎస్ ఎన్నికల్లో తొలినుంచి ట్రంప్‌కు అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తూ వచ్చారు. ట్రంప్ గెలుపులో కీలకంగా నిలిచారు. గతరాత్రి గ్రాండ్ విక్టరీ వేడుకలు ఫ్లోరిడాలోని మార్ ఎల ఆగోక్లబ్‌లో ఎన్నికల నైట్‌పార్టీలోట్రంప్ ఫ్యామిలీ, ఎలాన్ మస్క్ కుటుంబం ఒకేచోటచేరి సంబరాలు చేసుకున్నారు. తన నాలుగేళ్ల కుమారుడితో ట్రంప్ కుటుంబంతో ఫోటోలకు ఫోజులిచ్చారు. ఈ ఫోటోను ట్రంప్ మనవరాలు కైట్రంప్ సోషల్ మీడియాలో పోస్టుచేసారు. ది హోల్ స్క్వాడ్ అంటూ క్యాప్షన్ ఇచ్చారు.

ఈ ఫోటోలో ట్రంప్ భార్య మెలానియా ట్రంప్ మిస్‌కావడం చర్చనీయాంశం అయింది. అదే సమయంలో మస్క్‌సైతం తన కుమారుడిని తన భుజాలపై ఎత్తుకుని ఉన్న ఫోటోను ఎక్స్‌లో పోస్టుచేసారు. కాగా ట్రంప్‌కు ఎన్నికల్లో ముందు నుంచీ మద్దతిస్తున్న మస్క్ ఆయన గెలుపుకోసం తీవ్ర కృషిచేసారు. ట్రంప్‌ను మస్క్ ప్రత్యేకించి ఇంటర్వ్యూ కూడాచేసారు. ట్రంప్‌ను గెలిపించేందుకు ఈ టెక్ దిగ్గజం చేసిన హంగామా ఈసారి ఎన్నికల హైలైట్‌గా నిలిచింది. ఇక ఎన్నికల ప్రచారంలోభాగంగా తాను అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైతే ఎలాన్‌మస్క్‌కు కీలకపదవి ఇస్తానని ట్రంప్ కూడాప్రకటించారు. తనకేబినెట్‌లో చోటిస్తా నని ప్రకటించారు. లేనిపక్షంలో తన సలహాదారుడిగానైనా నియమించుకుంటానని వెల్లడించారు. డిపార్టు మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీకి నాయకత్వంవహించేందుకు తాను సిద్ధమేనని మస్క్ వెల్లడించిన సంగతి తెలిసిందే.



## భారత్‌పై మరోసారి కెనడా అక్కసు

### జైశంకర్ ప్రసంగం ప్రసారం చేసిన టివిపై నిషేధం

**న్యూఢిల్లీ, నవంబరు 7:** భారత్‌పై మరోసారి కెనడా తన కక్షపూరిత వైఖరిని ప్రదర్శించింది. ఆస్ట్రేలియాలో భారత విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్ సమావేశం ప్రసారంచేసిన అక్కడి ఒక మీడియా సంస్థపై నిషేధం విధించింది. గంటల వ్యవధిలోనే ఈ నిర్ణయం తీసుకుంది. దీనిపై భారత్ ఘాటుగా స్పందించింది. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న జైశంకర్ ఆదేశ విదేశాంగమంత్రి పెన్నీ వాంగ్‌తో సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. కెనడాలో ఆలయంపై దాడిఘటనపై జైశంకర్‌మాట్లాడుతూ ట్రూడో సర్కారుతీరుపై విరుచుకుపడ్డారు. ఈ సమావేశాన్ని ఆస్ట్రేలియా టుడే అనేటివి ప్రసారంచేసింది. దీనితో కెనడా నిషేధం విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఆస్ట్రేలియా మీడియాపై కెనడా చర్యలు ఆశ్చర్యంగా ఉన్నాయని గంటల వ్యవధిలోనే ఇలాంటి నిర్ణయం తీసుకోవడం దారుణమని భావప్రకటనా స్వేచ్ఛపై ఆదేశానికి ఉన్న కపటనీతిని ఇది ఎత్తిచూపుతోందని, కెనడా గురించి ఎస్ జైశంకర్ మూడుప్రధాన విషయాలు మాట్లాడారని వాస్తవాలను జీర్ణించుకోలేని ఆదేశం ఇలాంటి చర్యలకు ఉపక్రమించిందని భారత విదేశాంగ ప్రతినిధి రణదీర్‌జైస్వాల్ పేర్కొన్నారు.

## కాలుష్యంపై జరిమానాలు రెట్టింపుచేసిన కేంద్రం

**న్యూఢిల్లీ, నవంబరు 7:** ఢిల్లీలో వాయుకాలుష్యాన్ని కట్టడిచేయడానికి కేంద్రంమరో కీలక నిర్ణయం తీసుకుంది. రైతులు తమ పంట వ్యర్థాలను దహనంచేస్తే అత్యధికంగా రూ.30వేల వరకూ జరిమానా విధించాలని నిర్ణయించింది. దేశరాజధాని ఢిల్లీలో వాయు నాణ్యతను పెంచేందుకే ఈనిర్ణయం తీసుకుంది. తక్షణం అమలుకు వచ్చిన ఈకొత్త నిబంధనలప్రకారం రెండెకరాల కంటే తక్కువభూమి ఉన్న రైతు వ్యర్థాలను దహనంచేస్తేరూ.5 వేలు జరిమానా చెల్లించాలి. అదే 2-5 ఎకరాలమధ్యలోని వారు అయితే రూ.10వేలు అంతకంటే ఎక్కువభూమి ఉంటే రూ.30వేలు జరిమానావేస్తారు. ఈ సరికొత్త నిబంధనలు ది కమిషన్ ఆఫ్ ఎయిర్‌క్వాలిటీ మేనేజ్‌మెంట్ చట్టం 2021లోభాగంగా అమలు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. గతనెల చివరిలో ఢిల్లీలో కాలుష్యంపై సుప్రీంకోర్టు విచారణజరిపింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీరును తప్పుపట్టింది. పర్యావరణ పరిరక్షణకు కేంద్రం పదునులేని చట్టాలుచేస్తోందని వ్యాఖ్యానించింది. అసలు ఈ చట్టాలను అమలుచేయడానికి అధికారులను నియమించడంలేదని తప్పుపట్టింది. ఈ సందర్భంగా అదనపు సొలిసిటర్‌జనరల్ ఐశ్వర్యాభాటి స్పందిస్తూ పార్యవరణ చట్టాల్లో జరిమానాలను బలంగా అమలుచేస్తామని న్యాయస్థానానికి చెప్పారు. నిబంధనలను మరో పదిరోజుల్లో కఠినతరం చేస్తామని హామీ ఇచ్చారు. కొన్నాళ్లుగా ఢిల్లీచుట్టుపక్కల గాలి నాణ్యత ఘోరంగా మారింది. ఇక్కడ వాయునాణ్యతసూచీ 356కి చేరింది. దీనితోకేంద్రం అప్రమత్తం అయి జరిమానాలను కొన్నిరెట్లు పెంచుతూ ఆదేశాలు జారీచేసింది.

### కెనడాలో ఆలయంపై దాడి నేపథ్యం

## కాన్సులర్ క్యాంప్‌లను రద్దు చేసిన భారత్!

**న్యూఢిల్లీ, నవంబరు 7:** భారత్, కెనడాల మధ్య దౌత్యపరమైన విభేదాలు కొనసాగుతున్న వేళ ఇటీవల అక్కడి ఆలయంపై దాడి జరగడం తీవ్ర కలకలం రేపింది. ఈ నేపథ్యంలో భారత్ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. భద్రతా కారణాల రీత్యా ఆ దేశంలో కాన్సులర్ క్యాంప్‌లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు టొరంటోని భారత కాన్సులేట్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. కమ్యూనిటీ క్యాంప్ నిర్వహణకు కనీస భద్రత కల్పించలేమని భద్రతా ఏజెన్సీలు తెలిపాయి. అందువల్ల ముందుజాగ్రత్త చర్యలో భాగంగా మా షెడ్యూల్ కాన్సులర్ క్యాంప్‌లను రద్దు చేయాలని నిర్ణయించాం అని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. ఇటీవల బ్రాంప్టన్‌లోని హిందూ సభ దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన కాన్సులర్ క్యాంప్‌పై కొందరు దాడి చేసిన సంగతి తెలిసిందే. సిక్కు వేర్పాటువాదులు ఖలిస్తానీ జెండాలతో వచ్చి వీరంగం సృష్టించారు. కొందరు భక్తులను కొట్టారు. ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ దీనిపై ఎక్స్ వేదికగా స్పందించారు. కెనడాలో హిందూ ఆలయంపై ఉద్దేశపూర్వకంగా జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. మన దౌత్యవేత్తలను బెదిరించే పిరికిపంద ప్రయత్నాలు కూడా అంతే దారుణమైనవి. ఇలాంటి హింసాత్మక చర్యలు భారతదేశ దృఢనిశ్చయాన్ని బలహీనపరచలేవు. కెనడా ప్రభుత్వం న్యాయం చేస్తుందని, చట్టబద్ధ పాలనను నిలబెడుతుందని మేం ఆశిస్తున్నాం అని పోస్టు పెట్టారు.

## మఠాలు,దేవాలయభూములు వక్ఫ్ ఆస్తులా?

### క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చిన జెపిసి ఛైర్మన్ జగదాంబికా పాల్



**వాషింగ్టన్, నవంబరు 7:** అమెరికా కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ దౌత్యరీతి భారత్‌కు అనుకూలిస్తుంది. మాజీ దౌత్యవేత్త, ఐరాసలో భారత మాజీ ప్రతినిధి సయ్యద్ అక్బరుద్దీన్ పేర్కొన్నారు. ఆయన ఓ ఆంగ్ల మీడియా ఛానెల్‌లో ఈ వ్యాఖ్యలు చేశారు. 'మోడీని తాను ఎంత అభిమానిస్తున్నానో చెప్పేందుకు ట్రంప్ ఎప్పుడు కూడా తటపటాయించరు. తన మిత్రుడిగా, ఓ బలమైన నేతగా భావిస్తారు. ఇది ట్రంప్ వాడే వ్యక్తిగత దౌత్యం అయితే మాత్రం భారత్‌కు ప్రయోజకరంగా ఉంటుంది. అమెరికాలో వచ్చే మార్పులకు అనుగుణంగా ముందుకు వెళ్లిన చరిత్ర గత 20 యేళ్లలో భారత దౌత్య వేత్తలకు ఉంది.

అమెరికా అధ్యక్ష పదవి ఎవరు చేపట్టినా (ట్రంప్ లేదా కమల) భారత్‌కు ఇబ్బంది లేదు. కానీ, కొన్ని అంశాల్లో మాత్రం బైడెన్ కార్యవర్గం కంటే ట్రంప్ ప్రభుత్వమే భారత్‌కు ప్రయోజకరంగా ఉంటుంది. అమెరికా ప్రపంచ శక్తి.. అది అన్ని దేశాలతో సంబంధాలు నెరుపుతుంది. ఈ నేపథ్యంలో దాని నిర్ణయాల ప్రభావం కూడా ప్రపంచ వ్యాప్తంగా ఉండొచ్చు. టారిఫ్‌లు, వ్యాపార విధానాలు వారు మార్చుకొంటే అది కేవలం భారత్ కోసం చేసేది కాదు. ఆ నిర్ణయాల ప్రభావం మనపై ఉంటుంది.

గతంలో ట్రంప్ కార్యవర్గమే భారత్‌కు జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్సెస్ (జిఎస్‌పి)ని రద్దు చేశారన్న విషయం మర్చిపోకూడదు. రిపబ్లికన్ నేతలు సారూప్యతల కంటే ప్రయోజనాలను చూస్తారు. భారత్‌కు అదే ఎక్కువ మేలు చేస్తుంది' అని అక్బరుద్దీన్ విశ్లేషించారు. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపు సాధించిన వెంటనే ప్రధాని మోడీ ఆయనకు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. ఆయనను ఓ అద్భుతమైన వ్యక్తిగా కొనియాడారు. అంతకుముందే ట్రంప్ విజయం ఖాయం అనుకొంటున్న వేళ మోడీ ఎక్స్‌లో కూడా శుభాకాంక్షలు చెప్పారు. మరోవైపు ప్రచారంలో కూడా ట్రంప్ భారత ప్రధానిని పలుమార్లు పొగడ్తలతో ముంచెత్తారు.

## వయనాడ్‌కు సేవచేసే అవకాశం కల్పించండి

### ఎన్నికల ప్రచారంలో ప్రియాంక గాంధీ



**వయనాడ్, నవంబరు 7:** కొండప్రాంత నియోజక వర్గ ప్రజలకు సేవలందించేందుకు తాను నిరంతరం సిద్ధమేనని, ఒక తల్లి తన పిల్లలను చూసుకున్నంత జాగ్రత్తగా నియోజకవర్గాన్ని చూసుకుంటానని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి వయనాడ్ కాంగ్రెస్ అభ్యర్థిప్రియాంక గాంధీ అన్నారు. నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన నిర్వహిస్తున్న ప్రియాంక గురువారం తనకు అవకాశం ఇస్తే వయనాడ్ ప్రజలకోసం పోరాటమే చేస్తానని, పార్లమెంటులోనే కాకుండా ప్రతి ప్రజావేదికపైనా తనగళం వినిపిస్తానని అన్నారు. తన సోదరుడు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై చూపించిన అభిమానం మరువలేమని,తమ కుటుంబం పట్ల వాయనాడు ప్రజలుచూపించిన ఆదరాభిమానాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్రంపై ఆమె తనదైనశైలిలో ధ్వజమెత్తారు. వారి రాజకీయాలు రైతులను, చిన్న వ్యాపారులను దగాచేసాయని ధ్వజమెత్తారు. ఆకంపాదం,పోతుకల్లు ప్రాంతాల్లో జరిగిన కూడలి సమావేశాల్లో ఆమెప్రసంగించారు. ఎరానాడు, నీలంబూర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఆమె సుడిగాలి పర్యటన చేసారు. మాలాప్పురం జిల్లాలోని రైతులు చిన్నవ్యాపారులు రుణగ్రస్తులుగా మారిపోయారని, కొండప్రాంత నియోజకవర్గంలో ఎంతో పుష్కల వనరులున్నప్పటికీ ప్రభుత్వం నుంచి మద్దతు కరువయిందని అన్నారు. దీనికంతటికీ ప్రధాన కారణం భయంతోకూడిన రాజకీయాలేనని, బిజెపి అనుసరిస్తున్న విభజన రాజకీయాలే కీలకమని ఈతరహా రాజకీయాలు దేశానికి అవసరం లేదని ఆమె అన్నారు. ప్రచారానికి ఇక ఐదురోజులు మాత్రమే మిగిలి ఉన్న తరుణంలో ప్రియాంక నియోజకవర్గం మొత్తం కవర్‌చేసేవిధంగా సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. వయనాడ్ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. మనంతవాడిఎస్టీ, సుల్తాన్ బథేరి ఎస్టీ, కాల్‌పెట్ట నియోజకవర్గాలు వయనాడ్‌లోను, కోజికోడ్ జిల్లాలో తిరువంబాడి, ఎర్నాడు, నీలంబూర్, వాందూర్ మాలాప్పురం జిల్లాలోను ఉన్నాయి.ఇండియా కూటమి నేతగా ఉన్న రాహుల్ గాంధీ అటు రాయ్‌బరేలి, ఇటు వయనాడ్ రెండుచోట్లనుంచి గెలవడంతో వయనాడ్‌ను వదులుకుని రాయ్‌బరేలిని కొనసాగించారు. దీనితో కాంగ్రెస్ కుటుంబానికి వయనాడ్‌తో ఉన్న అనుబంధం కారణంగా ఇపుడు వయనాడ్‌నుంచే ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పోటీకి దిగారు. ఈనెల 13వ తేదీ పోలింగ్ జరగనుంది.

## నవంబరు 4 రైల్వే చరిత్రలో రికార్డు

### ఒకే రోజున 3కోట్ల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన భారతీయ రైల్వే

**గుంతకల్లు రైల్వే,నవంబరు 7,ప్రభాతవార్త:** ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చడంలో భారతీయ రైల్వే మరో సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఈ నెల 4వ తేదీన సోమవారం భారతీయ రైల్వే కేవలం ఒకే ఒక్కరోజున 3కోట్లమంది ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు తీసుకువెళ్లి సరికొత్త రికార్డు నమోదు చేసింది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల మొత్తం జనాభా కంటే ఇది అధికం. ఈ నెల 4న మొత్తం 120.72లక్షల (19.43లక్షల మంది రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులతో పాటు మరో 101.29లక్షల మంది అన్ రిజర్వ్/నాన్-సబర్బన్) ప్రయాణికులను గమ్యస్థానాలకు తీసుకెళ్లింది. భారతీయ రైల్వే 180లక్షల సబర్బన్ ట్రాఫిక్‌ను సమర్థవంతంగా తీసుకెళ్లింది. ఈ ఏడాదిలో ఇది ఒకేరోజున అత్యధిక ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరి వేసినట్లు గణాంకాలు బహిర్గతంచేస్తున్నాయి. చాట్ పూజా/దీపావళి పండుగల రద్దీలో అదనపు ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు అక్టోబరు నుండి ఈనెల ఆఖరువరకు మొత్తం 7,666 ప్రత్యేక రైలు సర్వీసులను నడుపగా, గత ఏడాది ఇదే సమయంలో 4,429రైలు సర్వీసులను నడిపింది. గత ఏడాదితో పోల్చితే ఇది 73శాతం అధికం,అక్టోబరు 1 నుంచి నవంబరు 5ల మధ్య ఇప్పటివరకు 4,521ప్రత్యేక రైళ్లు నడిపింది. ఈ వ్యవధిలో ప్రత్యేక రైళ్లలో 65లక్షల మంది అద నపు ప్రయాణికులకు రైల్వే సౌకర్యం కల్పించింది.

**ప్రత్యేక రైళ్ల సంఖ్య వివరాలు:** ఈ నెల 3న మొత్తం 207రైళ్లు,4న 203రైళ్లు,5న 171రైళ్లు,6న 164 ప్రత్యేక రైళ్లను నడుపగా,7న 164రైళ్లను నడపాలని ప్రణాళిక చేశారు. అలాగే ఈ నెల 8న శుక్రవారం సూర్యోదయం నుంచి ప్రారంభమయ్యే చత్ పూజ తిరుగు ప్రయాణ రద్దీని దృష్టిలో ఉంచుకుని నడపడానికి ప్రణాళిక చేసిన రైళ్ల వివరాలు ఇలా వున్నాయి. ఈ నెల 8న 164రైలు సర్వీసులు,9న 160రైళ్లు,10న 161రైళ్లు,11న 155రైళ్లు ప్రయాణికుల రద్దీ,డిమాండ్‌ల మేరకు సమస్తిపూర్,దానాపూర్ రైల్వే డివిజన్‌లు మరికొన్ని రైళ్లు నడిపేందుకు ప్రణాళికా రూపొందించినట్లు రైల్వే వర్గాల సమాచారం.



గురువారం న్యూఢిల్లీలోని ఐటిఒ వద్ద ఛాత్ పూజలో పాల్గొన్న మహిళలు

## జమ్ముకాశ్మీర్ అసెంబ్లీలో ఎమ్మెల్యేల బాహాబాహీ



**శ్రీనగర్, నవంబరు 7:** జమ్ముకాశ్మీర్ అసెంబ్లీలో 3760వ అధికరణం పునరుద్ధరణపై జరిగిన చర్చలో ఎమ్మెల్యేలు పరస్పరం దాడులుచేసుకున్నారు. కార్యక్రమాలు ప్రారంభం కాగానే ఇంజినీర్ రషీద్ సోదరుడు ఎమ్మెల్యే ఖుర్షీద్ అహ్మద్‌షేక్ ఆర్టికల్ 370 పునరుద్ధరించాలనే బ్యానర్‌నుప్రదర్శించగా దీనిపై ప్రతిపక్ష బిజెపి నాయకుడు సునీల్‌శర్మ అభ్యంతరం తెలిపారు. దీనితో తీవ్ర గందరగోళం మొదలయింది. ఎమ్మెల్యేలు ఒకరిపై మరొకరు దూసుకుపోయి పిడిగుద్దులతో దాడులుచేసుకున్నారు. దీనితో రంగంలోకి దిగిన అసెంబ్లీ మార్షల్స్ దాడులకు దిగిన ఎమ్మెల్యేలను విడదీసారు. కొందరు బిజెపి ఎమ్మెల్యేలను బయటకు పంపించేసారు. ఎమ్మెల్యే ఖుర్షీద్ ఆలంకు అనుకూలంగా స్పీకర్ పక్షపాత వైఖరి అవలంభిస్తున్నారని ఆరోపించారు. స్పీకర్ సభను కొద్దిసేపు వాయిదా వేసారు. 2019లో కేంద్రం తొలగించిన 370వ అధికరణం, 32ఎను పునరుద్ధరించాలనికోరుతూ పిడిపి అసెంబ్లీలో తీర్మానంప్రవేశపెట్టింది. ప్రత్యేక రాష్ట్ర హోదాను కూడా ఇవ్వాలనికోరింది. బుధవారం కూడా జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని పునరుద్ధరించాలంటూ శాసనసభ తీర్మానంచేసింది.

దీనికికూడా బిజెపిసభ్యులు వ్యతిరేకిస్తూ తీర్మానం కాపీలను చించివేసారు. కాగా గురువారం నాటి సంఘటనపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రరైనా స్పందిస్తూ నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్ పార్టీలు జాతి వ్యతిరేక శక్తులకు ఆశ్రయం ఇస్తున్నాయని ఆరోపించారు.

## దౌత్యంలో భారత్‌కు కలిసిరానున్న ట్రంప్ శైలి

### మాజీ దౌత్యవేత్త అక్బరుద్దీన్



**వాషింగ్టన్, నవంబరు 7:** అమెరికా కొత్త అధ్యక్షుడిగాఎన్నికైన డొనాల్డ్‌ట్రంప్ దౌత్యరీతి భారత్‌కు అనుకూలిస్తుంది. మాజీ దౌత్యవేత్త, ఐరాసలో భారత మాజీ ప్రతినిధి సయ్యద్ అక్బరుద్దీన్ పేర్కొన్నారు. ఆయన ఓ ఆంగ్ల మీడియా ఛానెల్‌లో ఈ వ్యాఖ్యలు చేశారు. 'మోడీని తాను ఎంత అభిమానిస్తున్నానో చెప్పేందుకు ట్రంప్ ఎప్పుడు కూడా తటపటాయించరు. తన మిత్రుడిగా, ఓ బలమైన నేతగా భావిస్తారు. ఇది ట్రంప్ వాడే వ్యక్తిగత దౌత్యం అయితే మాత్రం భారత్‌కు ప్రయోజకరంగా ఉంటుంది. అమెరికాలో వచ్చే మార్పులకు అనుగుణంగా ముందుకు వెళ్లిన చరిత్ర గత 20 యేళ్లలో భారత దౌత్యవేత్తలకు ఉంది.

అమెరికా అధ్యక్ష పదవి ఎవరు చేపట్టినా (ట్రంప్ లేదా కమల) భారత్‌కు ఇబ్బంది లేదు. కానీ, కొన్ని అంశాల్లో మాత్రం బైడెన్ కార్యవర్గం కంటే ట్రంప్ ప్రభుత్వమే భారత్‌కు ప్రయోజకరంగా ఉంటుంది. అమెరికా ప్రపంచ శక్తి.. అది అన్ని దేశాలతో సంబంధాలు నెరుపుతుంది. ఈ నేపథ్యంలో దాని నిర్ణయాల ప్రభావం కూడా ప్రపంచ వ్యాప్తంగా ఉండొచ్చు. టారిఫ్‌లు, వ్యాపార విధానాలు వారు మార్చుకొంటే అది కేవలం భారత్ కోసం చేసేది కాదు. ఆ నిర్ణయాల ప్రభావం మనపై ఉంటుంది.

గతంలో ట్రంప్ కార్యవర్గమే భారత్‌కు జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్సెస్ (జిఎస్‌పి)ని రద్దు చేశారన్న విషయం మర్చిపోకూడదు. రిపబ్లికన్ నేతలు సారూప్యతల కంటే ప్రయోజనాలను చూస్తారు. భారత్‌కు అదే ఎక్కువ మేలు చేస్తుంది' అని అక్బరుద్దీన్ విశ్లేషించారు. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపు సాధించిన వెంటనే ప్రధాని మోడీ ఆయనకు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. ఆయనను ఓ అద్భుతమైన వ్యక్తిగా కొనియాడారు. అంతకుముందే ట్రంప్ విజయం ఖాయం అనుకొంటున్న వేళ మోడీ ఎక్స్‌లో కూడా శుభాకాంక్షలు చెప్పారు. మరోవైపు ప్రచారంలో కూడా ట్రంప్ భారత ప్రధానిని పలుమార్లు పొగడ్తలతో ముంచెత్తారు.

## పాత తప్పుల సమీక్షకు యుఎస్‌కు ఇదో అవకాశం

### డొనాల్డ్ ట్రంప్ విజయంపై ఇరాన్ కీలక వ్యాఖ్యలు

**వాషింగ్టన్, నవంబరు 7:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం విదితమే. ఈ క్రమంలో ట్రంప్ గెలవడంపై ఇరాన్ కీలక వ్యాఖ్యలుచేసింది. మునుపటి తప్పులను సమీక్షించు కునేందుకు అమెరికాకు ఇదో అవకాశంగా పేర్కొంది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఘాయి పేర్కొన్నారు.

గతంలో అమెరికా ప్రభుత్వ విధానాలతో తమకు చాలా చేదు అనుభవాలు ఉన్నాయని ఎస్మాయిల్ వెల్లడించారు. ఈ సందర్భంగా మునుపటి తప్పుడు విధానాలను సమీక్షించడానికి ఇది మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు. అమెరికాలో అధ్యక్ష ఎన్నికల ఫలితాలకు ముందు ఆ ఎన్నికలు అసంబద్ధమైనవిగా ఇరాన్ పేర్కొంది. 'అమెరికా అధ్యక్ష ఎన్నికలతో మాకు ప్రత్యేకంగా ఒరిగేదేమీ ఉండదు. అధ్యక్షుడు మారినంత మాత్రాన విధానాలు పెద్దగా మారవు. మేం ఇప్పటికే ముందస్తు ఏర్పాట్లు చేసుకున్నాం' అని అధ్యక్షుడు పెజెష్కియాన్ అధికార ప్రతినిధి ఫతేమే మొహాజెరానీ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించడంతో ఇరాన్ కరెన్సీ విలువ భారీగా క్షీణించింది.

## వ్యాపార వ్యతిరేకిని కాను, గుత్తాధిపత్యాన్ని వ్యతిరేకిస్తా

### కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ, నవంబరు 7:** తాను వ్యాపార వ్యతిరేకిని కాదని, కేవలం గుత్తాధిపత్యాన్ని వ్యతిరేకిస్తానని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. తనను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు బిజెపి ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఓ విషయంపై స్పష్టతనివ్వాలని అనుకుంటున్నా. బిజెపిలోని కొందరు వ్యక్తులు నన్ను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరిస్తున్నారు. ఉద్యోగాల కల్పన, వ్యాపారానికి, ఆవిష్కరణలకు, పోటీతత్వానికి మద్దతు ఇస్తా. నేను వ్యాపార వ్యతిరేకిని అస్సలే కాదు. గుత్తాధిపత్యానికి, మార్కెట్ నియంత్రణ శక్తులకు వ్యతిరేకం. కేవలం వేల సంఖ్యలో వ్యక్తులు ఆధిపత్యం చెలాయించడానికి విరుద్ధం. మేనేజింగ్ కన్సల్టెంట్‌గా నా కెరీర్‌ను ప్రారంభించా. వ్యాపార విజయానికి అవసరమైన అంశాలను అర్థం చేసుకోగలను అని పేర్కొంటూ సోషల్ మీడియాలో రాహుల్‌గాంధీ ఓ వీడియో పోస్టు చేశారు. దేశంలో కొందరు వ్యాపారవేత్తలు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారని ఇటీవల ఒక పత్రికకు రాసిన వ్యాసంలో రాహుల్ పేర్కొన్నారు. మార్కెట్‌ను నియంత్రిస్తున్న అటువంటి శక్తుల వల్ల అనేక వ్యాపారాలు క్షీణించాయని, ఉద్యోగాల సృష్టి కూడా కష్టమయిందని అభిప్రాయపడ్డారు. అనేక మంది యువ వ్యాపారవేత్తలు ఇటువంటి గుత్తాధిపత్యాన్ని చూసి భయపడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. దీనిపై బిజెపి నుంచి విమర్శలు వ్యక్తం కావడంతో రాహుల్ క్లారిటీ ఇచ్చారు.

# విశాఖలో బ్యాడ్మింటన్ అకాడమీ నిర్మాణానికి పీవీ సింధు శంకుస్థాపన

ఆరిలోవ, నవంబర్ 7, ప్రభాతవార్త

ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు తన బ్యాడ్మింటన్ అకాడమీ నిర్మాణానికి గురువారం విశాఖలోని పెందుర్తి కూడలి వద్ద రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన మూడు ఎకరాల స్థలంలో పీవీ సింధుతో పాటు ఆమె తల్లిదండ్రులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ సింధు మీడియాతో మాట్లాడుతూ అకాడమీ నిర్మాణం జరిగితే రానున్న రోజుల్లో ఈ ప్రాంతానికి కొత్త కళ వస్తుందని, అనేక మంది ఔత్సాహిక క్రీడాకారులకు ఇది వరంగా మారుతుందని, అకాడమీ సామర్థ్యం, శిక్షణ తదితర వివరాలను త్వరలో వెల్లడించనున్నట్లు ఆమె తెలిపారు. భారతీయ బ్యాడ్మింటన్ ... ఫలితాల వరంగా సవాళ్లను ఎదుర్కొంటున్నప్పుడు, తదుపరి తరానికి దారి చూపడం, మార్గనిర్దేశం చేయడం నా బాధ్యతగా భావిస్తాను. భారతీయ బ్యాడ్మింటన్‌ను మరింత అభివృద్ధి చేయడమే కాకుండా మొత్తంగా మన దేశంలో క్రీడల అభివృద్ధికి దోహదపడేలా ఒక వైవిధ్యాన్ని సృష్టించడమే తన ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె తెలిపారు. ఏడాదిలోగా బ్యాడ్మింటన్ అకాడమీ నిర్మాణం పూర్తి చేయడానికి ప్రయత్నిస్తామని సింధు తెలిపారు.

## కక్ష రాజకీయాలకు కూటమి దూరం..

7వ పేజీ తరువాయి..

హెచ్చరించారు. సోషల్ మీడియా పేరుతో రెచ్చిపోతే బెండ్ తీస్తామని అన్నారు. వ్యక్తిగతంగా ఆడబిడ్డలపై అనుచిత వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే వారిపై తీవ్ర చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నేరస్థులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నేరస్థులను శిక్షించుకుని మరింత కఠిన మైన చట్టాలను రూపొందించనున్నట్లు తెలిపారు. గౌరవప్రదమైన రాజకీయాలు చేయాలని వ్యక్తిగత విమర్శలు కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదన్నారు. అధికారం కోల్పోయిన వైసీపీ సోషల్ మీడియాను వేదికగా చేసుకుని విషం చిమ్ముతుందని అన్నారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కృషి మూలంగా విద్యుత్ సబ్‌స్టేషన్ ఉన్నతీకరణకు నిధులు మంజూరు కాబడినట్లు తెలిపారు. దీనివల్ల ఈ ప్రాంత ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు అవకాశం ఉంటుందని యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. నాణ్యమైన విద్యుత్ నిరంతరం అందుబాటులో ఉంటుందన్నారు. మాకవరపాలెం లోగ 300ఎకరాల ఏపీఐఐసీకి సేకరించిన భూమిలో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ ప్రస్తుతం 132/33 కె వి విద్యుత్ సబ్‌స్టేషన్ ను 230కెవి స్థాయికి పెంచడం వల్ల అనకాపల్లి జిల్లాలోని ఆరు మండలాల్లో గల 369 గ్రామాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నిరంతర నాణ్యమైన విద్యుత్ లభ్యం కావడం వల్ల ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుటకు అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వి వి రమణ జెడ్ పీటీసీ సుకల రమణమ్మ మునిసిపల్ కమీషనర్ సురేంద్రకుమార్, కౌన్సిలర్ లు సి హెచ్ పద్మావతి, ఎం రామరాజు, ఎపిఈపీడిసిఎల్ చీఫ్ ఇంజనీర్ బి శ్యామ్‌ప్రసాద్ జనసేన నియోజకవర్గం ఇన్చార్జి సూర్య చంద్ర ఇతర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## చురుకుగా తెదేపా సభ్యత్వ నమోదు

7వ పేజీ తరువాయి..

ఒక్కరికీ వివరించాలని దీనిని ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా నిలవాలన్నదే పార్టీ ఉద్దేశ్యం అని అన్నారు. కార్యకర్తల సమిష్టి కృషి వలనే ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెదేపా కు అఖండ మెజారిటీని అందించారని గుర్తు చేశారు. వాడవాడలా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అనంతరం అక్కడికి వచ్చిన వారికి సభ్యత్వం ఇచ్చి యాప్ ను ఆవిష్కరించారు తొలుత మహానేత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జి ప్రసాదుల శ్రీనివాసరావు వార్డు అధ్యక్షులు రట్టి వాసు, కాకి స్వరూపారాణి, వెంకటేశ్వరరావు, మంగ , దేముడు, సుజాత, జయమ్మ నాగేశ్వరరావు కామేశ్వరరావు ఎల్ వి రమణ, చిన్న గురుమూర్తి రాజు ఈశ్వరరావు పాల్గొన్నారు.

## వినికిడి లోప రుగ్మతుల నివారణ ఉచిత చికిత్స స్క్రీనింగ్ శిబిరం

### దీన దయాల్ శ్రావణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

మధురవాడ, నవంబర్ 7, ప్రభాతవార్త




జాతీయ వినికిడి లోప రుగ్మతుల నివారణ కార్యక్రమం దీన్ దయాల్ శ్రావణ ఫౌండేషన్ సహకారంతో వినికిడి సమస్యతో బాధపడు తున్న వారికి ఈనెల గురువారం విశాఖ జిల్లా కేజీహెచ్ ప్రభుత్వ హాస్పిటల్నందు డిఈఐసి లో జిల్లా బాలల సత్వర చికిత్య కేంద్రం లో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర వ్హించారు. ఈస్క్రీనింగ్ శిబిరానికి జిల్లా వ్యాప్తంగా లభించింది. ఈ శిబిరానికి జిల్లా వ్యాప్తంగా వివిద గ్రామాల నుంచి జీరో నుంచి 19ఏళ్ల పిల్లలు, వృద్ధులు కలిపి మొత్తం 130మంది పాల్గొన్నారు. వీరికి ఆడియో మెట్రీషియాన్ పరీక్షలు నిర్వహించి వినికిడి సమస్యలు ఉన్న వారిని గుర్తించి బాధితులకు త్వరలో అవసరమైన చికిత్స వినికిడి పరికరాలు అందజేస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డీఎంహెచ్ వో డాక్టర్ పి జగదీశ్వరరావు దీన్ దయాల్ శ్రావణ ఫౌండేషన్ ప్రతినిధి బి రవితేజ ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా. బుచ్చిరాజు, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. శివానంద డా. చక్రవర్తి ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. సమత, ఆడియో మెట్రీషియన్ డిఈఐసి స్టాఫ్ పాల్గొన్నారు.

## 10న శ్రీభువనేశ్వరి అమ్మవారికి 'శంఖంపువ్వు పత్రి'తో అధివాస మహోత్సవం

జగదాంబ,నవంబర్ 7,ప్రభాతవార్త



చెల్లయ్యమ్మతోట యాతపాలెం గ్రామంలో గల శ్రీభవనేశ వ్రీ దేవి ఆరాధాన పీఠంలో ఓం భువనేశ్వరి సంస్థాన్‌ట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ ఆదివారం ఉదయం శ్రీభువనేశ్వరీదేవి అమ్మవారి కి 'శంఖం పువ్వు పత్రి'తో అధివాస మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు పీఠం నిర్వాహకులు మురళీకృష్ణ తెలిపారు. గురువారం డాబాగార్డెన్స్ లోనిపీఠం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీక్రోధినామ సంవత్సర కార్తీక మాసం సందర్భంగా పదో తేదీన అధివాస మహోత్సవం సందర్భంగా అమ్మవరికి మంగలస్నానం, దివ్య పంచామృతాలతో పాలు తదితర కర్పూరాది సుగంధి, గంధాదాదులతో చేయించి అర్చనాది కార్యక్రమాలు శాస్త్రోక్తంగా చేయించి, అమ్మవారిఆశీస్సులను భక్తులంతా పొందాలని,ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు మురళీకృష్ణ తెలిపారు. మురళీకృష్ణ తెలిపారు.



## లేఔట్‌లను తనిఖీచేసిన హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్

విశాఖపట్నం, నవంబర్ 7 ప్రభాతవార్త

జీవిఎంసీ పరిధిలో గల పలు గ్రామాలలో లేఔట్‌లను హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురువారం తనిఖీ చేసారు. ఆయన గొల్లలపాలెం-2, పెదముసిడివాడ, పైడివాడ అగ్రహారం లేఔట్‌లను ఆయన పరిశీలించారు. ఆయనతోపాటు ఏపీఎస్‌హెచ్‌సీఎల్ చీఫ్ ఇంజనీర్ తనిఖీ చేసారు.

## స్కోడా నూతన కైలాక్ విడుదల

ఆరిలోవ, నవంబర్ 7, ప్రభాతవార్త

ఎస్‌యూవీ కైలాక్‌ను స్కోడా ఆటో ఇండియా విడుదల చేసిందని సంస్థ మీడియా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఇది భారతదేశం, ప్రపంచంలో మొట్టమొదటి సారిగా వాహనాన్ని ఒకేసారి విడుదల చేసిందని, భారతదేశంలో స్కోడా ఆటోకు కైలాక్ కొత్త తరానికి నాంది పలికిందన్నారు. ఇది కొత్త మార్కెట్‌లలోకి ప్రవేశించి, నూతన వినియోగదారులను ఆకట్టుకోనుందని, ఒక నెల తర్వాత కైలాక్ ఇప్పుడు దాని ప్రపంచ ప్రీమియర్‌ను ప్రదర్శించగా బుకింగ్‌లు డిసెంబర్ 2 నుంచి ప్రారంభం అవుతాయన్నారు. ఈ సందర్భంగా స్కోడా ఆటో సీఈఓ క్లాస్ జెల్మెర్ మాట్లాడుతూ స్కోడా కైలాక్ మా మొదటి సబ్-4 మీటర్ ఎస్‌యూవీ కాగా దీన్ని భారతదేశంలో మా బ్రాండ్‌కు కొత్త ఎంట్రీ పాయింట్‌గా తయారు చేశామని, ఇది ప్రపంచంలోని మూడవ అదిపెద్ద కార్ మార్కెట్, కొత్త వాహనాల విక్రయాలలో ఎస్‌యూవీల వాటా 50 శాతం మేర ఉన్నాయన్నారు.

## కాన్సర్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డా.జగదీశ్వరరావు

మధురవాడ, నవంబర్ 7, ప్రభాతవార్త



కాన్సర్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పీ జగదీశ్వరరావు సూచించారు. గురువారం విశాఖపట్నంలో జిల్లాలోని ఆయన కార్యాలయంలో నుంచి సత్యం జంక్షన్ కూడలి వరకు నర్సింగ్, స్టూడెంట్స్, సిబ్బందితో కలసి కాన్సర్ అవాగహనర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుస్తు పరీక్ష క్యాన్సర్ నుంచి రక్త, క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తోనే సాధ్యం అలాగే 18సంవత్సరాల పైబడిన వారందరూ తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవాలి మీ ఇంటి వద్దనే ఆరోగ్య సిబ్బంది వచ్చి స్క్రీనింగ్ చేస్తారు అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ మొక్క అవకావంను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈర్యాలీలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్స్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఈస్ట్ షిర్డిసాయి బాబా ఆలయంలో స్వాములకు భోజనాలు





విశాఖపట్నం, నవంబర్ 7 ప్రభాతవార్త

**దీక్షలో ఉన్న స్వాములకు గురువారం విశాఖడైరీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనాలు , రాత్రి అల్పాహారం ఏర్పాటు చేసారు. గత నెల 27 ఆదివారం నుండి 15 డిసెంబర్ 12 వరకు అల్పాహారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి బోత్రా షిప్పింగ్ సర్వీసెస్ ప్రై లిమిటెడ్ వారి సహాయంతో కార్యక్రమం ఏర్పాటు చేసారు. ప్రతీరోజు ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు ఈ ఏర్పాటు చేసారు.**



## గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, జెడ్ ఫ్లిప్6లపై సామ్‌సంగ్ రాయితీలు

విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ తమ అత్యంత ప్రజాదరణ పొందిన ఆరవ తరం ఫోల్డబుల్స్మార్ట్‌ఫోన్‌లు గెలాక్సీ జెడ్ ఫోల్డ్6, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6పై అదు భుతమైన రీతిలో పరిమితి కాల ఆఫర్‌లను ప్రకటించింది. గెలాక్సీ జెడ్ వినియోగదారులు 24నెలల నో కాస్ట్ ఈఎంఐ తో పాటుగా తక్కువ ధరకే స్మార్ట్‌ఫోన్‌ను పొందుతారు. అదేవిదంగా గెలాక్సీ జెడ్ ఫ్లిప్ జెడ్ ఫ్లిప్ 6ని కొనగోలు చేసే వినియోగదారులు పరిమితి కాలపు పండుగ ఆఫర్‌లో భాగంగా 24నెలల నోకాస్ట్ ఈఎంఐ తో పరికరాన్ని కేవలం 89999కి పొందుతారు. గెలాక్సీ జెడ్ ఫ్లిప్6ధర రూ.10999నుంచి ప్రారంభవుతుంది. గెలాక్సీ జెడ్ ఫిప్ 6ను రూ.2500నుంచి గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6 నుంచ రూ.4028 తో ప్రారంభమయ్యే సౌకర్యవంతమైన ఈఎంఐ అవకాశాల ద్వారా కొనుగోలు చేయవచ్చు. అదనంగా గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6 లేదా గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6ని కోనుగోలు చేసే కస్టమర్ లు పరిమిత కాలానికి కేవలం చేసే కస్టమర్ లు పరిమిత కాలానికి కేవలం రూ.999కే గెలాక్సీ జెడ్ అస్యూరెన్స్‌ని పొందుతారు. పూర్తి పరికర రక్షణను అందించే గెలాక్సీ జెడ్ ఫ్లిప్ కోసం రూ9999 ధర వసూలు చేయనున్నారు.

## పదో వార్డులో టీడీపీ సభ్యత్వ నమోదు

ఆరిలోవ, నవంబర్ 7, ప్రభాతవార్త



విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాలు మేరకు గురువారం స్థానిక 10వ వార్డు రవీంద్రనగర్‌లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్థానికులు హాజరయ్యారు. వంద రూపాయలతో సభ్యత్వ నమోదు చేసుకుంటే 5 లక్షల ఇన్సూరెన్స్‌తో పాటు విద్య, వైద్యం ఖర్చులు వర్తిస్తాయన్నారు. పార్టీ నాయకులు కేత సత్యనారాయణ, బలగ సుధాకర్, మామిడి మోహన్, కొండమ్మ, మాణిక్యలరావు, గుత్తుల తులసీ పార్వతీ పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం కానివ్వం

జగదాంబ, నవంబర్ 7, ప్రభాతవార్త



జివిఎంసి ఎదురుగా స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టిన సంగతి ప్రజలకు తెలిసిందే. సిఐటియు జగదాంబ జోన్1318వ రోజు సందర్భంగా దీక్షలో పాల్గొన్నారు. ఈ దీక్షను ఉద్దేశించి సిఐటియు సీనియర్ నాయకులపై వైరాజు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ, ప్రజల ఉద్దేశాలకు వ్యతిరేకంగా గత పది సంవత్సరాలుగా వ్యవహరిస్తుందని దానలో భాగంగానే ప్రభుత్వ రంగంలో కొనసాగుతున్న సంస్థలన్నీ ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం, నిజమైన దేశద్రోహం అన్నారు.ఈ సందర్భంగా ఎం.సుబ్బారావు మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ఎవరు దయాదాక్షిణ్యంతో వచ్చింది కాదని ఎంతోమంది ప్రాణత్యాగంతో స్టీల్‌ప్లాంట్‌ను సాధించారన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకోవడమే నిజమైన దేశభక్తి అని, దీన్ని ఎట్టిపరిస్థితుల్లో ప్రైవేటుపరం కానివ్వమన్నారు.ఈకార్యక్రమంలో మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్, ముఠాకళాసీ యూనియన్ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## అదృశ్యమైన బాలికను, కనుగొని కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)



కుటుంబ మనస్పర్థలు కారణంగా ఇంటి నుండి అలిగి వెళ్లిపోయిన బాలిక ఆచూకీ గుర్తించి పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. చింతపల్లి మండలానికి చెందిన ఓ బాలిక ఇంటి నుండి పారిపోయి గత రాత్రి విశాఖలో ఓల్డ్ జైల్ రోడ్ వద్ద ఒంటరిగా తిరుగుతుంది. ప్రజల ఫిర్యాదు మేరకు ఆ బాలికను గుర్తించి టిఎస్సార్ కంప్లెక్స్, నైట్ షెల్టర్ నందు భద్రముగా ఉంచారు. బాలిక తల్లికి అప్పగించారు. తప్పిపోయిన కుమార్తెను తిరిగి భద్రముగా అప్పగించిన విశాఖ నగర పోలీసులకు బాలిక తల్లి తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నగర పోలీస్ కమిషనర్ నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాలికని భద్రముగా ఉంచి, ఆమె తల్లికి అప్పగించిన సిబ్బందిని అభినందించారు

## స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని సందర్శించిన సీపీ

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ లో ఉన్న నగర స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని గురువారం సీపీ శంఖబ్రత బాగ్చి సందర్శించి తనికీలు చేపట్టారు. నగరంలో లా అండ్ ఆర్డర్ అదుపులో ఉంచుతూ నగరం మొత్తం ప్రశాంతముగా ఉండేలా ఇప్పటికే పలు క్రైమ్, లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లు, పలు ఏ.సి.పి సబ్ డివిజన్ల నందు సిపి శంఖబ్రత తనిఖీలు చేపడుతున్న విషయం విధితమే.అందులో భాగంగా సిటీ స్పెషల్ బ్రాంచ్ ఆఫీసును సందర్శించిన సిపి అధికారులు, సిబ్బంది విధులను సమీక్షించి, స్పెషల్ బ్రాంచ్ సంబంధిత రికార్డులు అన్నీ సక్రమముగా ఉన్నదీ, లేనిదీ పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలను జారీ చేసారు.

## ముగ్గురు గంజాయి నిందితులకు ఏడాది జైలు

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త ):

గంజాయి అక్రమ రవాణా కేసులో నేరం రుజువు కావడంతో ముగ్గురు నిందితులకు ఏడాది జైలుశిక్ష, రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ 9వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి రత్నకుమార్ తీర్పు చెప్పారు. 2013 అక్టోబరు-31న అల్లూరి జిల్లా ముంచింగిపుట్ మండలం లంబూరి జంక్షన్లో 10కిలోల గంజాయి తరలిస్తూ ముగ్గురిని పోలీసులు పట్టుబడ్డారు. ఈమేరకు కేసును విచారించిన జిల్లా జడ్జి..నిందితులకు శిక్షవిధిస్తూ తీర్పునిచ్చారు.

## ఆగి ఉన్న లారీని ఢీ కొని వ్యక్తి మృతి

ఆనందపురం నవంబర్ 7, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని పెద్ది పాలెం వద్ద జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విజయనగరం బీసీ కాలనీకి చెందిన వంక భాస్కర్ పెయింటింగ్ పనులు నిమిత్తం ఆనందపురం మండలం చందక గ్రామం వచ్చాడు. అక్కడ పనులు ముగించుకొని సాయంత్రం తన స్వగ్రామం చేరుకోవడానికి మోటార్ బైక్ పై వెళ్తుండగా మండలంలోని పెద్దిపాలెం జాతీయ రహదారిపై ప్యారడైజ్ హోటల్ కు ఎదురుగా రోడ్డుపై ఆగి ఉన్న గ్యాస్ సిలిండర్ల లారీ నీ ఢీ కొన్నాడు. ఈ సంఘటనలో భాస్కర్ తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సిఐ వాసు నాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ సంతోష్ కేసుని దర్యాప్తు చేస్తున్నారు.

## డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్స్ అధారిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

### జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ వెంకట శేషమ్మ, ప్రాజెక్ట్ డైరెక్టర్ జయదేవి

మధురవాడ నవంబర్ 7, ప్రభాతవార్త




జిల్లా సమగ్ర బాలల సంరక్షణ కార్యాలయం నందు డిస్ట్రిక్ట్ సీనియన్ సివిల్ జడ్జ్ వెంకటశేషమ్మ అధ్యక్షతన ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జయదేవి సమక్షంలో అనాధ బాలికలకు ఊయలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి ఊయలలు జిల్లాలో పలు ప్రాంతాలలో ఉంచాలని, వాటికి సిసి కెమెరాల పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. తదుపరి కార్యాలయం నుందు శిశు రక్షణ దినోత్సవం సందర్భంగా లైన్ డిపార్ట్మెంట్స్ అందరితో కలిసి జిల్లా లీగల్ సర్వీసెస్ ఆధారిటీ వైద్య ఆరోగ్య శాఖ శిశు సంరక్షణ శాఖ ఆద్వర్యంలో సమావేశం జరిగింది. ఈసమావేశంలో సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటశేషమ్మ మాట్లాడుతూ పిల్లలను దత్తత తీసుకోవాలని అటువంటి వారిని ఉదాహరణగా బీహార్ నుంచి ఒక జంట లోకల్ గా ఉన్న ఒక జంట దత్తత తీసుకుని ఆ ప్లిలలకు తల్లితండ్రులవడమే కాకుండా అన్ని విధాలా సంరక్షణ కలుగచేస్తు న్నారని కనుక ఎవరూ కూడా చట్ట విరుద్ధంగా దత్తత తీసుకోరాదని , శిశు రక్షణ దినోత్సవం ఒక సంవత్సరములోపు పిల్లలనే శిశువులు అంటారని కానీ పిల్లలనగా 5-6సంవత్సరాల పిల్లలు కూడా 18సంవత్సలోపు వారిని చట్టబద్ధంగా పిల్లలంటారని పిల్లలు కలగని వారు ఇక్కడ దత్తత తీసుకోవచ్చని తెలిపారు.అనంతరం ప్రాజెక్ట్ డైరెక్టర్ ఐసిడిఎస్ జయదేవి మాట్లాడుతూ శిశు గృహములనందు 15మంది పిల్లలు కలరని, వారి సంరక్షణ మా సిబ్బంది పర్యవేక్షిస్తుంటారని పిల్లల దత్తత కావాల్సిన వారు కారైసెడ్స్ అనే వెబ్సైట్ నందు ఆన్‌లైన్ లో ఆప్లై చేసుకోవాలని అన్ని నియమ నిబంధనలు పాటించిన తర్వాత వారికి పిల్లలను దత్తత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శిశు సంరక్షణ అధికారి రాధ మాట్లాడుతూ శశువులను, పిల్లలను గుర్తించి రక్షణ కలగచేయడం బాధ్యతగా భావిస్తామని తెలియజేశారు. ఈసమావేశంలో డిపిఎంఓ డా. ఉమావతి, డెమో బి నాగేశ్వరరావు, ఐసిడిఎస్ అధికారులు సిబ్బంది, శిశువులు, తల్లి తండ్రులు, దత్తత తీసుకున్నవారు , లీగల్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో విదేశీ విద్యార్థులకు అవగాహన

విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త



వివిధ దేశాల నుంచి వచ్చి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న అంతర్జాతీయ విద్యార్థులు భారత దేశ సంస్కృతి సంప్రదాయాలను అర్థం చేసుకుని మంచిని గ్రహించి విద్యార్థులతో సాంస్కృతిక సంబంధాలను పెంచుకోవడం ద్వారా ఉన్నత వ్యక్తిత్వంతో పట్టభద్రులుగా తమ దేశాలకు వెళ్ళాలని డిప్యూటీ కమీషనర్ వి అజిత్ పేర్కొన్నారు. గీతంలో నూతనంగా ప్రవేశం పొందిన విదేశీ విద్యార్థులకు గురువారం అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విదేశీ విద్యార్థులకు విశాఖ సురక్షితమైనదని పేర్కొన్నారు. ప్రారంభంలో సిలబస్‌ను అర్థం చేసుకుని అధ్యాపకులను అనుసరిస్తూ తదనంతరం బాహ్యప్రపంచం పై దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా చుట్టూ ఉన్నా సమాజాన్ని అర్థం చేసుకుని వక్తిత్వవికాసంతో ఎదగాలన్నారు. వివిధ దేశాల విద్యార్థుల పరస్పర అవగాహన , ఒకరి సంస్కృతిని మరొకరు అర్థం చేసుకుని ఎదగాలని సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర బి గీతాంజలి మాట్లాడుతూ అంకిత భావం కష్టపడే గుణం ఉంటే ఉన్నత విద్యలో ఉత్తమ ఫలితాలను సాధించవచ్చునని ఆమె సూచించారు. గీతంలో అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు అధ్యాపకుల మార్గదర్శకం విదేశి విద్యార్థులు సకాలంలో కోర్సులు పూర్తి చేసి తిరిగి దేశాలకు వెళ్ళేలా వీలు కల్పిస్తున్నాయన్నారు. గీతం అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం డైరెక్టర్ కె పిసి కిషన్ మాట్లాడుతూ గీతం ప్రస్తుతం 40దేశాలకు చెందిన 450మందికి పైగా విదేశీ విద్యార్థులు వివిధ కోర్సులు అభ్యసిస్తున్నారని కొత్త విద్యా సంవత్సరంలో 29 దేశాల నుంచి విద్యార్థులు ప్రవేశం పొందారని వెల్లడించారు. విదేశీ విద్యార్థుల ద్వారా గీతం అంతర్జాతీయంగా గుర్తుంపు పొందుతోందని తెలిపారు. భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అంతర్జాతీయ విద్యార్థులకు స్కాలర్‌షిప్ రూపంలో ప్రోత్సహింస్తోందని తెలిపారు. గీతంలో ప్రవేశం పొందుతున్న విద్యార్థుల సంఖ్య ఏటా పెరుగుతోందన్నారు. గీతంలో నిర్వహిస్తున్న కోర్సులు సిలబస్ బోధన హాజరు ఈ-లెర్నింగ్ సదుపాయాలు విద్యార్థులు అవగాహన చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయంగా వస్తున్న మార్పులను గీతంలో అమలు చేస్తున్నామని తెలిపారు. గీతం లోని విదేశీ విద్యార్థుల సంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ వివిధ సంగీత నృత్య కార్యక్రమాలు ప్రదర్శించారు.

## గీతంలో సివి రామన్ 136వ జయంతి

విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి వి రామన్ 136వజయంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లో గల సర్ సి వి రామన్ విగ్రహం వద్ద గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు ఆర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నోబుల్ బహుమతి గ్రహీతలను స్ఫూర్తిగా తీసుకుని శాస్త్ర విజ్ఞాన రంగంలో పరిశోధనలు జరపాలని పిలుపునిచ్చారు. భారతీయ శాస్త్ర వేత్తలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అలాగే ఇతర దేశాలకు వెళ్లి తమ ప్రతిభను చాటుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం శాస్త్ర వేత్తలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అలాగే ఇతర దేశాలకు వెళ్లి తమ ప్రతిభను చాటుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ శాస్త్ర విజ్ఞాన అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో నోబుల్ బహుమతి అందుకునే స్థాయిలో పరిశోధనలు జరపాలని సూచించారు. గీతంలో మూర్తి పేరిట పరిశోధన కేంద్రాలను అభివృద్ధి చేశామని తెలిపారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేదవతి, గీతం మూర్తి ప్రయోగశాలల విశిష్ట ప్రొఫెసర్ టాటా, వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నున్న స్కిల్ డెవలపెమ్మెంట్ సెంటర్లో హెచ్ పిసి ఎల్ సౌన్యంతో ఇగ్నైట్ ఇన్సిటిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రాం (ఐఐఏటిపి)ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇండస్ట్రీయల్ వెల్డర్ పైప్ ఫిట్టర్ ఫైర్ అండ్ సేఫ్టీ కోర్సుల్లో ఉచిత నైపుణ్య శిక్షణకు దరఖాసులు ఆహ్వానిస్తున్నారు. ఇంటర్ ఐటిఐ విద్యార్హత కలిగిన వారు ఈ నైపుణ్య శిక్షణకు కోర్సుల్లో చేరడానికి అర్హులు 60నుంచి 80రోజుల శిక్షణలో భాగంగా ఉచిత వసతి, భోజనం సదుపాయాలను కల్పిస్తారు. నిరుద్యోగులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నైపుణ్య శిక్షణ పొందాలని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల 18నుంచి 27సంవత్సరాల వయస్కులు నవంబర్ 15లోగ 7981336432, 8374660705 నెంబర్లు లో సంప్రదించాలి శిక్షణ పూర్తి చేసిన వారికి ఉపాధి కల్పన దిశగా నిర్వాహకులు కృషి చేస్తారు.

## 10న నెహ్రూ-ఇండియా అంశంపై సదస్సు

జగదాంబ, నవంబర్ 7, ప్రభాతవార్త

స్వేఛ్ఛా భారతి మొదటి ప్రధాని నెహ్రూ జయంతిని పురస్కరించుకుని, బాలవికాస ఫౌండేషన్, గాంధీ సెంటర్ సంయుక్త ఆద్వర్యంలో ఈనెల 10న ఆదివారం ఉదయం పది గంటలకు డాక్టర్ ఎల్‌బి కాలేజీ ప్రాంగణంలో గల గాంధీ సెంటర్ సెమినార్‌మాల్లో నెహ్రూ ఇండియా అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్టు బివిఎఫ్ వ్యవస్థాపక కార్యదర్శి నరవప్రకాశరావు తెలిపారు. ఈ సదస్సులో ఆచార్య వి.బాలమోహన్‌దాస్ ఆచార్య పి.పద్దయ్య,సీనియర్ అడ్వకేట్ సియోన్. ఎస్.పి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ఉత్సాహవంతులు పొల్గొనాలని కార్యదర్శి నరవప్రకాశరావు విజ్ఞప్తి చేసారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శుక్రవారం, 8 నవంబరు, 2024


# కామన్‌వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు



విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

ఆస్ట్రేలియా సిడ్నిలో గురువారం జరిగిన 67వ జనరల్ అసెంబ్లీ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీ స్పీకర్ చింత కాయల అయ్యన్న పాత్రుడు పాల్గొన్నారు. ఆయనతో పాటు ఎపి లెజిస్లేటివ్ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర ఉన్నారు.



# కక్ష రాజకీయాలకు కూటమి దూరం..



- సోషల్ మీడియా పేరుతో రెచ్చిపోతే బెండు తీస్తాం
- పతనమైపోయిన వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం
- రూ.67.35కోట్లతో 220 కెవి సబ్‌స్టేషన్ పనులకు శంకుస్థాపన

నర్సీపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేసుకుపోతుందని , కక్ష రాజకీయాలకు తావే లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. గురువారం అమరావతి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 5సబ్ స్టేషన్లు ప్రారంబోత్సవం 12 సభ స్టేషన్ లకు శంకుస్థాపన కార్యక్రమాలు ముఖ్యమంత్రి వర్చువల్ గా చేశారు. అందులో భాగంగా నర్సీపట్నం లో 67.35 కోట్ల రూపాయలతో 220కె వి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కరెంటు సమృద్ధిగా ఉంటే పారిశ్రామిక అభివృద్ధి ఉంటుందని ఉద్యోగుల కల్పన జరిగి పేదరికం పోతుందని తెలిపారు. ఇప్పుడు శంకుస్థాపన చేసిన పనులను సంవత్సరకాలంలో పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారని అన్నారు గత ఐదు సంవత్సరాలుగా కుంటుబడిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతామని తెలిపారు. 1998సంవత్సరంలో దేశంలోనే విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసికొచ్చిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని శాంతి భద్రతల విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మిగతా6లో



6లో

# విశాఖలో బ్యాడ్మింటన్ అకాడమీ నిర్మాణానికి పీవీ సింధు శంకుస్థాపన

రానున్న రోజుల్లో విశాఖకు కొత్త కళ -భారతీయ బ్యాడ్మింటన్‌ను మరింత అభివృద్ధి చేయడమే నా లక్ష్యం : ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు



6లో



జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం జీరో అవర్‌లో సభ్యులు అడిగిన సమస్యలకు

# పరిష్కార మార్గం చేపట్టండి

నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి





11లో

# చురుకుగా తెదేపా సభ్యత్వ నమోదు

అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం
-100రోజుల కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు ఆనందంగా ఉన్నారు : ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

గాజువాక, నవంబర్ 7, ప్రభాతవార్త

అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని వంద రోజులు కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు ఆనందంగా ఉన్నారని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గురువారం జీవీఎంసీ 65వ వార్డు బీసీ రోడ్డు కూడలి వద్ద వార్డు కార్పొరేటర్ బోడ్డు నరసింహాపాత్రుడు ఆధ్వర్యంలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్లా శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ సభ్యత్వం ద్వారా కలిగే ప్రయోజనాన్ని ప్రతి మిగతా 6లో



# సమస్యల పరిష్కారంపై సంతృప్తి స్థాయిని పెంచేందుకు కృషి

జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

8లో

దీపం లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి

# టోల్ ఫ్రీ నెంబర్ 1967

ఈకేవైసీ తప్పని సరి
-ఉచిత సిలెండర్ ఇంటి వద్దకే -ఒక్క గృహంలో ఒక్కరికే పథకం - జాయింట్ కలెక్టర్ జాహ్నవి



8లో

# జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్



8లో



# నేటి నుంచి నక్కపల్లిలో రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు



8లో



# స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని సందర్శించిన సీపీ



6లో

## వైద్యం అందరికీ అందించడమే మా సంకల్పం..



ఎలమంచిలి, నవంబర్ 7, (ప్రభాతవార్త)

ఏవి చారిటబుల్ ట్రస్ట్, మరిడిమాంబ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల ఒకటో తారీఖున ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు అనంతరం ఆపరేషన్ కొరకు విశాఖ అనిల్ నీరుకొండ హాస్పిటల్‌కు గురువారం బస్సులో తరలించారు. ఏవి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డా.ఎంవిస్ శాంతి స్వరూప్ మాట్లాడుతూ వైద్యం అందరికీ అందించడమే మా సంకల్పమని ఆపరేషన్ అయిన తరువాత ఆసుపత్రి నుండి ఇంటికి చేర్చడం జరుగు తుందని తెలియజేశారు. పూర్తిగా ఉచితంగా వైద్య పరీక్షలు ఆపరేషన్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలు పట్టణాల నుండి పల్లెలకు అవసరమని దీనికి అన్ని విధాలుగా సహకరించిన మరిడి మహాలక్ష్మి ఉత్సవ కమిటీ వారికి వైద్య బృందానికి మాకు వెన్నంటే ఉండే స్వచ్ఛంద సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. మరిడి మహాలక్ష్మి ఉత్సవ కమిటీ అధ్యక్షులు తొట్టా నాగ శ్రీనివాస్, నక్క వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

### సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, పాఠశాలలను తరచూ పరిశీలించాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు



ఎలమంచిలి, నవంబర్ 7, (ప్రభాతవార్త)

పట్టణంలో గల జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను గురువారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాలలోని ఉపాధ్యాయుల బోధన మధ్యాహ్న భోజన పథకం గురించి అడిగి తెలుసుకున్నారు ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా అంటూ అడిగారు. విద్యార్థినిలు స్కూలు ఆవరణలో అంతా బాగా ఉందని మధ్యాహ్నం భోజన పథకం కూడా బాగుందని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్‌కు తెలియజేశారు. విద్యార్థినులు తరగతి గదుల్లో నేలపై కూర్చోవడంతో ఎమ్మెల్యే ప్రధాన ఉపాధ్యాయురాలును విద్యార్థులను నేలపై ఎందుకు కూర్చోబెడుతున్నారంటూ బెంచీలు సరిపోలేదా పూర్తిస్థాయిలో వివరాలు నాకు ఇవ్వవలసిందిగా ఆదేశించారు అనంతరం టాయిలెట్స్‌ను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం తయారు చేసే విధానాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం నిర్వహించాలని సూచించారు. భోజన పథకం నిర్వాహకులకు కట్టెల పొయ్య వంట చేస్తే మధ్యాహ్నం భోజన పథకం నిర్వాహకులను మార్చవలసి ఉంటుందని వంట గ్యాస్ ఉపయోగించి వంట చేయాలన్నారు వంట చేసే ప్రాంతం అంతా పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. రుచికరమైన ఆహారాన్ని పిల్లలకు వండి పెట్టాలని సూచించారు, ఇకపై తరచూ పాఠశాలకు వస్తానని విద్యార్థినిలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి అప్పారావు, ఎంఈఓ అరుణ్ కుమార్, బాలు కొన్నది పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది కూటమి నాయకులు, పట్టణ ఎస్ఐ సావిత్రి, రూరల్ ఎస్సై ఉపేంద్ర పాల్గొన్నారు.

## అధునాతన పరికరాలతో మెడికల్ సెంటర్ ప్రారంభం

### గ్రామీణులకు అందుబాటులో అధునాతన పరికరాలు జిజి మెడికల్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు



ఎలమంచిలి, నవంబర్ 7, (ప్రభాతవార్త)

పట్టణ ప్రజలతో పాటు గ్రామీణ ప్రజలు కూడా ఆరోగ్యపరంగా అధునాతన పరికరాలు అందుబాటులో తేవడం ఆనందదాయకమని ప్రాంత శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని సౌభాగ్య అపార్ట్‌మెంట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జిజి మెడికల్ సెంటర్‌ను ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ రమకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ పట్టణములోని మెరుగైన వైద్య సదుపాయాలతో కూడిన మెడికల్ సెంటర్‌లో అందరికీ వైద్యం అందుబాటులోకి తేవడం చాలా ఆనందదాయకమని అన్నారు. ఎంతోమందికి ఇది ఉపయోగపడుతుందని సకాలంలో వైద్యం అందక అనకాపల్లి విశాఖపట్నం తరలి వెళ్తున్నారని అలాంటి వారికోసం ఇలాంటి మెడికల్ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు. అత్యాధునిక పరికరాలతో ఏర్పాటుచేసిన మెడికల్ సెంటర్ వైద్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్ల రమకుమారి మాట్లాడుతూ అందరికీ అందుబాటులో మెడికల్ లేబలు తీసుకురావడం ప్రజలకు చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ జోత్స్న పావని, డాక్టర్ గుప్తా మాట్లాడుతూ ఎలమంచిలి మున్సిపాలిటీగా అభివృద్ధి చెందిన అవసరమైన మెడికల్ సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఇక్కడ స్కానింగ్, అల్ట్రా స్కానింగ్, ఈసీజీ, మెడికల్ టెస్ట్‌తో పాటు న్యూరాలజీ, రేడియాలజిస్ట్ జనరల్ డాక్టర్లు అందుబాటులోకి తేవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ రాజన శేషు, తెలుగుదేశం పార్టీ నాయకులు కరణం రవి, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండి అవగహన కలిగి ఉండాలి



మాకవరపాలెం, నవంబర్ 7, (ప్రభాతవార్త)

క్యాన్సర్ వ్యాధి లక్షణాలను ముందుగానే గుర్తిస్తే అయితే నివారణ సాధ్యమని బూరుగుపాలెం పిహెచ్సి వైద్యాధికారి బి.చరిష్మా అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని తామరం ఇమ్మానియేల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు ఒక్కరోజు శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నర్సింగ్ విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ కరిష్మా మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి క్షణాలతో పాటు వ్యాధి తీవ్రతపై అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థులు ముఖ్యంగా వ్యాధిపై శిక్షణ కాలములోనే అవగాహన పెంచుకోవడం ఎంతో అవసరమన్నారు. క్యాన్సర్ వ్యాధి ప్రాణాంతకం కాదని, నివారణకు అవసరమైన వైద్యం అందుబాటులోనికి వచ్చిందని శ్రీనివాసరావు తెలిపారు. ముందుగా వ్యాధి లక్షణాలు గుర్తించి సకాలంలో వైద్యం అందించాలన్నారు. నర్సింగ్ విద్యార్థులు వ్యాధి లక్షణాలు రోగి పరిస్థితి గుర్తించగలగాలన్నారు. క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆరోగ్య పర్యవేక్షకులు సరస్వతి సూపర్వైజర్ ప్రభాకర్ రావు తామరం ఆరోగ్య కార్యకర్త ఇమ్మానియేల్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నివారణకు.. ఆరోగ్య శాఖ అవగాహన



గొలుగొండ, నవంబర్ 7, (ప్రభాతవార్త)

ప్రస్తుతం క్యాన్సర్ వ్యాధి నిశ్శబ్దంగా ప్రాణాలను హరిస్తుందని నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద అవగాహన కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. గొలుగొండ, కృష్ణాదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు, సబ్ సెంటర్ల వద్ద కూడా క్యాన్సర్ నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. డాక్టర్లు హరి ప్రవీణ్, గాయత్రి, కీర్తి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు. ఆరోగ్యశాఖ సిబ్బంది గ్రామాల్లో పర్యటించి క్యాన్సర్ కారకాలను ప్రతి ఒక్కరికి వివరించాలని తెలిపారు. క్యాన్సర్ వ్యాధి నిశ్శబ్దంగా శరీరంలోకి చేరి విస్తరిస్తున్నాయన్నారు. వ్యాధికి కారణమైన పొగాకు ఇతర గుట్కాలను నియంత్రించాలని ఈద్వారా క్యాన్సర్‌ను జయించవచ్చన్నారు. ఈ విషయాన్ని ప్రజలు అవగాహన చేసుకోవాలని ఇందుకు ఆరోగ్య శాఖ సిబ్బంది,ఆశా వర్కర్లు విస్తృత ప్రచారం సాగించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ ఓ ప్రసాద్, హెచ్ వి అరుణ కుమారి, జయకృష్ణ, ఎంఎల్‌హెచ్‌పిఎస్ సాయి మణి, షకీన, చిట్టెమ్మ, ఏఎన్ఎంలు వరలక్ష్మి,రత్నం, విజయ, మహాలక్ష్మితో పాటు విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.


## జడ్పీ సీఈవో ఆకస్మిక తనిఖీ-సంతృప్తి



నక్కపల్లి, నవంబర్ 7, (ప్రభాతవార్త)

ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యనిర్వాహణ అధికారి పి.నారాయణమూర్తి నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయాన్ని గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు పలు రికార్డులను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఎండిఒ దెందుకూరు సీతారామరాజు మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సీఈఓకు వివరించారు. గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉండవద్దని సూచించారు. ఎండిఒ దెందుకూరు సీతారామరాజు పనితీరు కార్యాలయ సిబ్బంది పనితీరు పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ మరింతగా పనిచేయాలని ఆదేశించారు.

## దళిత కాలనీలో తీరిన తాగునీటి సమస్య



గొలుగొండ, నవంబర్ 7, (ప్రభాతవార్త)

ఏఎల్ పురం పాత వీధి దళిత కాలనీలో ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు గురువారం పరిష్కారం చూపారు. తాగునీటి ట్యాంక్ ఏర్పాటు చేసి చేయించి నీటిని అందించారు. సర్పంచ్ లోచల సుజాత ఎంపీపీ గజ్జలపు మణికుమారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత వీధిలో గత కొన్నాళ్లుగా పైపులైన్లు మరమ్మతుకు గురయ్యాయని తెలిపారు. దీంతో తాగునీరు కాలనీ ప్రజలకు అందకుండా పోయిందని, లింగంపేట నుండి సరఫరా జరిగే తాగునీరు కూడా అప్పుడప్పుడు నిలిచిపోతుందని అన్నారు. ప్రధాన పైపులైన్లలో తరచు లీకేజీ కావడంతో నీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారు అన్నారు. ఈ సమస్యపై పరిశీలించి తక్షణమే స్పందించి వీధిలో ఉన్న సామాజిక భవనముపై పంచాయతీ బోర్ ద్వారా 2000 లీటర్ల మినీ ట్యాంకును ఏర్పాటు చేసి ప్రారంభించారు. టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు భోజ జెమీలు, సి.హెచ్.ప్రకాష్, వార్డు మెంబర్ సంజీవి, ఎస్సీ కోలనీ పెద్దలు ఎం.రాజుబాబు, పెదపూడి శివ సత్యనారాయణ, రాజు, ఆనంద్, అప్పారావు, చిన్న, కాకర రమేష్, యూత్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## దీపం లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ 1967 : జాయింట్ కలెక్టర్ జాహ్నవి



అనకాపల్లి, నవంబర్ 7, (ప్రభాతవార్త)

దీపం 2 పథకం లబ్ధిదారులు సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబరు 1967కు ఫోన్ చేసి వారి సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి తెలిపారు. గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా అర్హులు అయిన పేద కుటుంబములు వారికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందచేస్తున్నట్టు తెలిపారు. ఈ పథకాన్ని అక్టోబర్ 31వ తేదీ నుండి అమలు చేస్తున్నామన్నారు. అర్హులైన లబ్ధిదారులకు "కూటమి ప్రభుత్వము" గ్యాస్ సిలిండర్ ధర భరించి ఉచితముగా సరఫరా చేస్తోందని, ముఖ్యంగా ఈ పథకం కొనసాగుతుందని, అందువలన ఎటువంటి అందోళన ప్రజలు చెంద వద్దని తెలిపారు. ప్రజల సౌకర్యార్ధం మరి కొన్ని వెసులుబాట్లు కల్పించామని, అనకాపల్లి జిల్లా యందు సుమారు 5,17,081 గ్యాస్ కనెక్షన్స్ కలవని తెలిపారు. ఇది వరకే అర్హులైన దీపం, ఉజ్వల-1, ఉజ్వల-2, సీఎస్ఆర్-(ఫ్రీ), జనరల్ (సామాన్య) వారందరికి తెల్లరేషన్ కార్డు, బుకింగ్ చేయు చున్న గ్యాస్ కనెక్షన్, ఆధార్ కార్డు, గ్యాస్ వినియోగదారునితో అనుసంధించబడిన ప్రజుకు ఖాతా గల వారందరికీ ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. సిస్టం సైడ్ వాలిడేషన్‌లో గల రేషన్ కార్డు దారులకు ఈ దీపం-2 పథకం వర్తించదని అటువంటి వారు గ్రామ సచివాలయం యందు తిరిగి దరఖాస్తు చేసుకున్నచో తగు శాఖావరమైన విచారణ జరిపిన తరువాత రేషన్ కార్డు పొందే అర్హులకు ఈ పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం పొందుటకు ఈ కేవైసీ చేసి ఉండాలని ఈకెవైసి పూర్తి కాని లేదా అవని వారు ఎటువంటి ఆందోళన చెందనవసరములేదని, గ్యాస్ సిలిండర్ మీ ఇంటికి తెచ్చినప్పుడు ఆ గ్యాస్ సిలిండర్ డెలివరీ చేసిన బాయ్ ఉచితంగా మీ ఇంటి వద్దనే చేయునని తెలిపారు. దీపం 2 పథకములో ఇబ్బందులు లేకుండా "గ్యాస్ సిలిండర్ డోర్ డెలివరీ బాయ్స్" అధ్వర్యములోనే ఈకెవైసి ప్రక్రియ అనకాపల్లి జిల్లా వ్యాప్తముగా జరుగుతున్నదన్నారు. ఇంత వరకు ఈ జిల్లా యందు ఆయిల్ / గ్యాస్ కంపెనీల ద్వారా తేది నవంబర్ 6వ తేదీ వరకు 61838 లబ్ధిదారులు గ్యాస్ బుక్ చేసుకోగా అందులో 50% అనగా 31168 మందికి ఉచితముగా సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. పథకము కేవలం దీపం పథకం లబ్ధిదారులకే వర్తిస్తుందని ప్రజల్లో అపోహ ఉందని,అది అవాస్తమని, కాగా జిల్లాలో మొత్తం 5,17,081 గ్యాస్ కనెక్షన్స్ ఉన్న వారందరూ లబ్ధిదారులుగా ఎంపిక చేయడమైనదని, వారిలో 3,60,000 మంది ఇప్పటికే దీపం -2 పథకం క్రింద అర్హులుగా గుర్తించడమైనదని తెలిపారు. కావున ఈ పదకము అమలు తీరు మరియు ఇబ్బందులు లేదా సూచనలు చేయుటకు పౌర సరఫరా శాఖ టోల్ ఫ్రీ సంఖ్య 1967 ద్వారా తెలియపరచవచ్చునని ప్రభుత్వము తెలియజేస్తోందని తెలిపారు. అంతే కాక ఈ దీపం-2 పథకం పై లబ్ధిదారులు తమకేమైనా ఇబ్బందులు ఉంటె తమ సంబంధిత వార్డ్ లేదా గ్రామ సచివాలయము యందు లేదా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ యందు తెలియపరచవచ్చునని, తద్వారా ఈ పథకము సక్రమముగా సత్వరంగా అమలై సదరు లబ్ధిదారులకు అందేటట్లు తగిన చర్యలు తీసుకోబడునన్నారు. ఈ పథకం కేవలం ఒక్క గృహములో ఒక్కరికే వర్తిస్తుందని తెలియజేశారు. ఇంకనూ అర్హత గల లబ్ధిదారులు మిగిలి ఉంటే అర్హతమేరకు వారికి కూడా ఈ పథకము లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అధికంగా మేలు చేయుటకు ఉద్దేశించిన ఈ పథకాన్ని లబ్ధిదారులు వినియోగించుకొని ఎటువంటి అవకతవకలు గాని, "బ్లాక్ మార్కెట్" కు తరలించడం గాని పాల్పడరాదని విజ్ఞప్తి చేసారు.

## నేడు నక్కపల్లి మండల పరిషత్ సమావేశం

నక్కపల్లి, నవంబర్ 7, (ప్రభాతవార్త)

నక్కపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం మండల పరిషత్ అధ్యక్షురాలు ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరుగుతుందని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ లతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు హాజరవుతారని వారు పాల్గొని సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొనాలని కోరారు.

## కసింకోటలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ర్యాలీ



కసింకోట, నవంబర్ 7, (ప్రభాతవార్త)

మండల కేంద్రమైన కసింకోటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు ఎస్ తిరుపతి రావు ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ కాన్సర్ వ్యాధిని గుర్తించి ప్రజలందరికి అవగాహన కల్పించాలని వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి చికిత్సలు అందేలా చూడాల్సిన బాధ్యత మనందరిది పైన ఉందని అన్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు. ఎంపీ హెచ్ఈ సత్యనారాయణ, పీహెచ్ఎన్ సత్యవతి, సూపర్ వైసర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## జీడి రైతులకు పంటల బీమా..

### స్వచ్ఛంద బీమా పథకంలో రైతులు చేరాలి



గొలుగొండ, నవంబర్ 7, (ప్రభాతవార్త)

జీడి తోటలకు ప్రభుత్వం స్వచ్ఛంద బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని మండల ఉద్యాన అధికారి ఎస్ శిరీష తెలిపారు. నాగన్న దొరపాలెంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి బీమా పథకాన్ని అమలు చేస్తుందని ఎకరాకు 1540 చెల్లించి బీమా పొందాలన్నారు. రబీ సీజన్‌లో అధిక వర్షాలు, తుఫాను ప్రభావంతో అధిక వేడి ఉష్ణోగ్రతల కారణంగా దెబ్బతిన్న తోటలకు బీమా వర్తిస్తుందని తెలియజేశారు. ఎకరం విస్తీర్ణంలో దెబ్బతిన్న జీడి తోటలకు నష్టపరిహారంగా రూ.30,800 బీమా సొమ్ము పొందవచ్చు అన్నారు. ఈ అవకాశం నవంబర్ 15 వరకు ప్రీమియం చెల్లించే అవకాశం కల్పించిందన్నారు. అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ (ఏఐసి) ద్వారా జీడి తోటలకు బీమా సౌకర్యం కల్పించారన్నారు. అలాగే జీడి పంటలపై బ్యాంకులో రుణం పొందిన రైతులు స్వచ్ఛంద డిక్లరేషన్ సమర్పిస్తే సరిపోతుందన్నారు. బ్యాంక్ రుణాలు పొందని రైతులు పిఎసిఎస్, బ్యాంకు అధికారులు, ఏఐసీ కంపెనీ ఇంచార్జ్ వి.దుర్గామోహన్ (88869 29474), ఫీల్డ్ కోఆర్డినేటర్‌ను పూర్తి వివరాలకు సంప్రదించవచ్చు అన్నారు. గ్రామ సచివాలయం, నేషనల్ కార్పొరేషన్ ఇన్సూరెన్స్ పోర్టల్, (ఎన్.సి.ఐ.పి) ద్వారా కూడా రైతులు నేరుగా తమ ప్రీమియం చెల్లించవచ్చని పేర్కొన్నారు. ఈ పథకాన్ని పొందేందుకు భూ యజమాని ఆధార్ కార్డు, భూమి పత్రాలు, పంట సాగు ధృవీకరణ పత్రాలు, బ్యాంక్ పాస్ బుక్, ఫోన్ నెంబర్లతో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు పద్మ, సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలపై పలకలు ఏర్పాటు

వార్త ప్రభావం

నక్కపల్లి, నవంబర్ 7, (ప్రభాతవార్త)

జాతీయ రహదారి పక్కన ఉన్న డ్రైనేజీలపై పలకలు నేషనల్ హైవే అథారిటీ గురువారం ఏర్పాటు చేశారు. జాతీయ రహదారి పక్కన ఉన్న డ్రైనేజీలపై పలకలు ఏర్పాటు చేయాల అనే వార్త "ప్రభాతవార్త"లో ప్రచురణమైన విషయం తెలిసిందే.! దీనిపై స్పందించిన ఎన్.హెచ్ అధికారులు హుటాహుటిన నదిచే వారికి ఇబ్బంది లేకుండా పలకలు ఏర్పాటు చేశారు. స్పందించిన ఎన్‌హెచ్ సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు. టోల్ ప్లాజా మేనేజర్ కృష్ణ మాట్లాడుతూ



ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పాడైన చోట తక్షణమే పనులు చేస్తున్నామని చెప్పారు.

## వివోఏల మూడేళ్ల కాల పరిమితి సర్క్యులర్ రద్దుకై ధర్నా

నర్సీపట్నం, నవంబర్ 7,(ప్రభాతవార్త)



వెలుగు వివోఏలుగా పనిచేస్తున్న యానిమేటర్లను ప్రతి మూడు సంవత్సరాలకి మార్చాలనే సర్క్యులర్ ను వెంటనే రద్దు చేయాలని, ఐదు నెలల బకాయి వేతనాలు విడుదల చేయాలని నర్సీపట్నం వెలుగు మండల కార్యాలయం వద్ద గురువారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా ఏపీ వెలుగు వివోఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం (సిఐటియు) నర్సీపట్నం మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు వివి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వివోఏల పై కత్తి కట్టిందన్నారు. ఈ సర్క్యులర్ ప్రకారం మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేస్తామన్న హామీని మరచి సెర్ప్ ఆ సర్క్యులర్ ప్రకారం మూడు సంవత్సరాలకు వివోఏలను మార్పు చేయవచ్చనే విధంగా మంత్రి ప్రకటనలు ఉన్నాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఈ సర్క్యులర్ ఇచ్చిన తమ సంఘం పోరాటాల ఫలితంగా దీనిని అమలు చేయకుండా నిలుపుదల చేసుకోగలిగామన్నారు. నేడు మరలా కూటమి ప్రభుత్వం ఈ సర్క్యులర్ తెరపైకి తేవడం అన్యాయమన్నారు. ఐదు నెలలకు ఒకసారి ఒకే నెల జీతాన్ని మాత్రమే ఇస్తున్నారని వాపోయారు. ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్ వంటి పదుపాయాలు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, వివోఏలు రాజ్యలక్ష్మి, లలిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## నేటి నుంచి నక్కపల్లిలో రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు

### క్రీడా ప్రాంగణం సిద్ధం -ఏర్పాట్లులో నిమగ్నమైన నిర్వాహకులు -తరలివస్తున్న క్రీడాకారులు



నక్కపల్లి, నవంబర్ 7, (ప్రభాతవార్త)

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 68వ అండర్14 సంవత్సరాల బాలబాలికల రాష్ట్రస్థాయి హాకీటోర్నమెంట్ పోటీలకు నక్కపల్లి క్రీడా ప్రాంగణం సర్వం సిద్ధమయ్యాయి. నక్కపల్లి బాలు రుణత పాఠశాల క్రీడా మైదానంలో పాటు హైస్కూల్ హాకీ క్రీడామైదానంలో ఈ పోటీలు జరుగుతాయి. 8,9,10 తారీకులో మూడు రోజులు పాటు ఈ పోటీలు నిర్వహించేందుకు నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. కార్యదర్శి నాగేశ్వరరావు నేతృత్వంలో రాష్ట్రంలో 13 జిల్లాల నుండి 26 టీములుగా 468 మంది బాలబాలికలు,కోచ్ మేనేజ ర్లు పాల్గొననున్నారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో జాతీయ స్థాయిలో ఎంపికయ్య టీం గుర్తిస్తారు. ఇందుకు సంబంధించి స్కూల్ గేమ్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కార్యదర్శి గురువారం స్థానిక ఉన్నత పాఠశాలలో మండలవిద్యాశాఖాధికారులు నరేష్, వి.సూరరాజు ఆధ్వర్యంలో జిల్లాలో వివిధ మండలాల నుండి హాజరైన వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లతో పోటీలు విజయవంతం పై సమీక్ష నిర్వహించారు. ఈనెల 8 నుండి 10 వరకు నిర్వహించనున్న సెలక్షన్స్, పోటీలపై సమావేశంలో పెద్ద ఎత్తున చర్చించారు. ఈ పోటీలను రాష్ట్ర హోంమంత్రి వంగల పూడి అనిత, జిల్లా కలెక్టర్ లా చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి తెలిపారు. ఇంత ప్రాధాన్యత కలిగిన ఈ పోటీలు నక్కపల్లిలో జరగడం అంతా అదృష్టంగా భావిస్తున్నామని ఎంఈఓ లు నరేష్, వి.సూరరాజులు చెబుతూ విజయవంతంగా జరిగేటట్లు సమిష్టిగా కృషి చేద్దామని సూచించారు ఇప్పటికే క్రీడ మైదానాలు పెద్ద ఎత్తున క్రీడాకారుల కోసం సిద్ధం చేశారు. రాష్ట్ర నలుమూలల నుండి ఈ క్రీడల్లో పాల్గొనేందుకు వివిధ జట్లులు నక్కపల్లి కి చేరుకున్నాయి. రాష్ట్రస్థాయి క్రీడల పోటీలు నక్కపల్లిలో జరుగుతుండడం వలన నక్కపల్లి సందడి వాతావరణం నెలకొంది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఈ పోటీలు విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారు. వీరితో పాటు బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ అధ్వర్యంలో ఏర్పాటులో నిమగ్నమయ్యారు. పోటీలు విజయవంతం పై నిర్వహించిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు రాణీలలిత, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధి కె.ఎం నాయుడు, స్థానిక హాకీ క్లబ్ డైరెక్టర్ సూరిబాబు, కార్యదర్శి కొల్నాటి తాతాజీ లతోపాటు కొలనాటి నానాజీ, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంపై సంతృప్తి స్థాయిని పెంచేందుకు కృషి చేయండి

### జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



అనకాపల్లి, నవంబర్ 7, (ప్రభాతవార్త)

ప్రజా పరిష్కార వేదిక, రెవెన్యూ గ్రామ సభలలో వచ్చిన సమస్యల పరిష్కారంపై సంతృప్తి స్థాయిని పెంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. రెవెన్యూ గ్రామ సభలలో రీ సర్వే అభ్యంతరాలపై వచ్చిన అర్జీలపై పూర్తి విచారణ చేసి పరిష్కరించాలని తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఎక్సైజ్, మైన్స్ శాఖలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మొదటిగా రీ సర్వే, గ్రామసభలు, పిజిఆర్ఎస్ తదితర అంశాలపై రెవెన్యూ అధికారులతోను, అనంతరం మైనింగ్, ప్రొహిబిషన్ శాఖ అధికారులతో సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ గ్రామ సభలలో వచ్చిన అర్జీలపై సంపూర్ణ అవగాహన..స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ఆచరణతోనే సమస్య పరిష్కారం సులభం అవుతుందని, తహసిల్దారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సమస్యల పరిష్కారానికి సిబ్బందికి తగు సూచనలు ఇవ్వాలని తెలిపారు. రీ సర్వే అభ్యంతరాలపై రోజువారి నివేదికలు సిద్ధం చేసుకోవాలని, నిబంధనలు అనుసరించి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామసభలలో ప్రత్యేక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని అందుకుగాను వచ్చిన ప్రతీ అర్జీని అవగాహన చేసుకోవడం, అర్జీ దారుని వద్దకు వెళ్లి సమస్య గూర్చి మాట్లాడడం, సమస్య సంబంధిత శాఖ పరిధిలోనిది కాకపోతే తెలియజేయడం, అందుకు గల కారణాలను వివరించడం, తదుపరి కార్యాచరణ పై అర్జీదారునికి అవగాహన కల్పించడం వంటి పంచ సూత్రాలను పాటించాలని తెలియజేసారు. 22 ఏ భూములకు సంబంధించి అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులు వద్ద వివరణ తీసుకోవాలన్నారు. జిల్లాలో మాజీ సైనికులకు ఇచ్చిన భూమి వివరాలు, పట్టా కొరకు దరఖాస్తు చేసిన వివరాలు వెంటనే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం గనుల శాఖ అధికారులతో సమీక్ష చేస్తూ గనుల కేటాయింపులకు సంబంధించి వచ్చిన దరఖాస్తులపై సమీక్ష చేశారు. జిల్లాలో లభ్యమవుతున్న లాటరైట్, క్వే, కలర్ గ్రానైట్, గ్రావెల్ గనులకు సంబంధించి అనుమతులు మంజూరుకు పెండింగు దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో గనుల అక్రమ తవ్వకాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖకు సంబంధించి సమీక్షలో ప్రభుత్వం రూపొందించిన లిక్కర్ పాలసీని సక్రమంగా అమలు చేయాలన్నారు. మద్యం షాపులపై ప్రజలు నుండి వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఐది గుడికి దగ్గరలో షాపులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బెల్ట్ షాపులు నిర్మూలించకుండా అరికట్టాలని, అందుకు క్షేత్రస్థాయి లో విస్తృత తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, ఎస్‌డిసిలు, ఆర్డీఓలు షేక్ ఆయిషా, వివి రమణ, తహసీల్దార్లు, డీటీలు సర్వేయర్లు, మైనింగ్, ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగుల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి

### నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న 104 ఉద్యోగులు



మునగంగిపుట్టు, నవంబర్ 7, (ప్రభాతవార్త)

గడచిన మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని 104 ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు బకాయిపడ్డ మూడు నెలలకు చెందిన వేతనాలను వెంటనే చెల్లించి తమను ఆర్థిక ఇబ్బందుల నుండి తప్పించాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఇందులో భాగంగా గురువారం 104 ఉద్యోగులు మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వేతన సమస్యలతో కూడిన వినతి పత్రాలను కిలగడ వైద్యాధికారి శిరీష కు అందజేశారు. అదేవిధంగా మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో అధికారులకు మరియు ఎంపీడీవో కార్యాలయ అధికారులకు వినతి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా 104 ఉద్యోగులు కిముడు. కృష్ణవేణి, సమరెడ్డి గణపతి రాజులు మాట్లాడుతూ మూడు నెలల వేతనాలు అందకపోవడంతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని కుటుంబ పోషణ కష్టంగా మారుతుందని 104 సేవలను ప్రభుత్వమే నిర్వహించాలని అరబిందో యాజమాన్యం నుండి 104 ఉద్యోగులకు రావలసిన మూడు నెలల బకాయిలతో పాటు ఇతర బకాయిలను ప్రభుత్వం వసూలు చేసి తమకు అందించాలని ఆర్థిక కష్టాల నుండి తమను బయటపడేయాలని 104 ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన సదస్సు



మోతుగూడెం, నవంబర్7, (ప్రభాతవార్త)

అల్లూరి జిల్లా చింతూరాయి గ్రామంలో ఐసీడీఎస్ డిపార్ట్మెంట్ స్థానిక కార్యకర్తలు కరణ జయకుమారి చింతల నాగమణి ఆధ్వర్యంలో 11 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయసు గల యువతకు గంజాయి వివిధ మత్తు పదార్థాల వలన జరిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎంపీటీసీ కరణ వెంకటరమణ స్థానిక పోలీస్ ఎస్ఐ శివ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి వంటి మత్తుపదార్థాల జోలికి ఎవరు వెళ్లవద్దు అని దాని వలన బంగారం లాంటి భవిష్యత్ కి తీవ్ర నష్టం వాటిల్లుతుంది అని సమాజానికి కుటుంబానికి చేటు చేస్తుందని కాబట్టి యుక్త వయసు నుండే చెడు వ్యసనాలకు బానిసలు కాకుండామంచి నడవడిక అలవాటు చేసుకుని సమాజం లో ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ్య సందీప్ ఆవార్యలు సచివాలయం మహిళా పోలీస్ బేబీ స్థానిక జిల్లా పరిషత్ హెడ్ మాస్టర్ ప్రవీణ్ గారు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో రక్తదాన శిబిరం



విశాఖపట్నం, నవంబర్7, ప్రభాతవార్త

శ్రీ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు డా.బి.ఎస్.రావు సతీమణి డా.జాన్సీ లక్ష్మీబాయి పుట్టినరోజు సందర్భంగా పెందుర్తి శ్రీ చైతన్య పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి.తారకేశ్వరరావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఘనంగా జరిగింది. తారకేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థలను స్థాపించి ఎంతో మంది విద్యార్థుల జీవితాలకు వెలుగునిచ్చి అహర్నిశం కష్టపడుతున్న డా. జాన్సీ లక్ష్మీబాయి పుట్టినరోజున రక్తదాన శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. "ఎన్టీఆర్ బ్లడ్ గ్రూప్" వారి ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది రక్తదానం ఎన్.ఏ.డి బ్రాంచ్ నందు చేశారు. ఉత్తరాంధ్ర పాఠశాలల ఎ.జి.ఎం.ఎం.వి. సురేష్, రీజనల్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ డా.జాన్సీ లక్ష్మీబాయికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అకడమిక్ డీన్ ఎస్.వి.గోవిందరావు, సిబ్యాచ్ ఇంచార్జ్ ఎం.ఆర్. వి.శేషగిరి, అసిస్టెంట్ డీన్ హాఫ్ సా, ప్రైమరీ ఇంచార్జ్ వి.ధనలక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ టి. శోభ,ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## దీపం 2.0 ఉచిత గ్యాస్ నమోదు గడువు మార్చి 31

### జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ



పాడేరు,నవంబర్7, ప్రభాతవార్త

పేదలకు ఆర్థికంగా మేలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దీపం 2.0 ఉచిత గ్యాస్ పొందడానికి వచ్చే మార్చి 31 లోగా లబ్ధిదారులు ఇకెవైసి చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం. జె. అభిషేక్ గౌడ స్పష్టం చేసారు. ఉచిత గ్యాస్ పంపిణీ ఇకెవైసీపై గురువారం ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. అర్హులైన లబ్దిదారులకు ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు సరఫారా చేస్తారని ఆయన చెప్పారు. లబ్దిదారులకు ఆధార్ కార్డు, రైస్ కార్డు, ఎల్.పి.జి కనెక్షను ఉండి ఇకెవైసీ చేసుకోవాలని జేసి స్పష్టం చేశారు. గ్యాస్ డోర్ డెలివరీ సిబ్బందితో ఇకెవైసీ చేసుకునే అవకాశం ఉందన్నారు. లబ్దిదారులు ముందుగా నగదు చెల్లించి గ్యాస్ సిలెండర్ విడిపించుకోవాలని ఆయన అన్నారు. సిలెండర్ తీసుకున్న తరువాత 48 గంటల్లో లబ్దిదారుల ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. దీపం, సి ఎస్ ఆర్, సాదారణ కనక్షన్లు, ఉజ్వల్ కనక్షన్లు కలిగిన లబ్దిదారులకు దీపం పథకం 2.0 ఉచిత గ్యాస్ పంపిణీ వర్తింప చేస్తామన్నారు. ఏప్రిల్ నెల నుండి జూలై వరకు 1, ఆగస్టు నుండి నవంబరు వరకు 1, డిసెంబరు నుండి మార్చి నెల వరకు 1 సిలెండరును సరఫారా చేయడం జరుగుతుందన్నారు. అల్లూరి జిల్లాలో 23 గ్యాస్ ఏజెన్సీల పరిధిలో 2 లక్షల 28 వేల 955 గ్యాస్ కనక్షన్లు ఉన్నాయని ఇప్పటి వరకు 1లక్ష 46 వేల 508 మంది లబ్దిదారులకు ఇకెవైసీ చేయడం జరిగిందని జెసి అభిషేక్ గౌడ తెలిపారు. జిల్లాలో 34 ఇకెవైసీ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసామని అవసరమైన చోట అదనపు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని జెసి తెలియజేసారు. ఇన్చార్జి డిఎస్ఓ బి.గణేష్ కుమార్ పాల్గొన్నారు.

## తలారిసింగి ఆశ్రమ పాఠశాలలో ఘనంగా భారత స్కౌట్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ డే



పాడేరు,నవంబర్7, ప్రభాతవార్త

భారత స్కౌట్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ డే పురస్కరించుకుని తలారిసింగి బాలురు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో భారత స్కౌట్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ డే గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ, జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఎల్. రజిని విద్యాశాఖ ఏడి ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రామారావు తలారి సింగి పాఠశాల విద్యార్థులు కేజీబీవీ లగిశపల్లి కేజీబీవీ హుకుంపేట శ్రీ గౌతమి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి స్కౌట్ అండ్ గైడ్ సంబంధించి చక్కటి సలహాలు సూచనలు చేశారు. ఈ స్కౌట్ అండ్ గైడ్ వల్ల మంచి క్రమశిక్షణ అలవర్తోందని తద్వారా మంచి పౌరులుగా ఎదగడానికి సహకరిస్తుందన్నారు. అలాగే డిప్యూటీ డైరెక్టర్ ఎల్.రజిని మాట్లాడుతూ పిల్లలు రేపటి పౌరులుగా ఉండాలంటే క్రమశిక్షణతో పాటు చక్కటి మంచి అలవాట్లు అలవార్చుకోవాలన్నారు. అలాగే విద్యాశాఖ ఏడి వినయ్ మోహన్ రావు పిల్లలను ఉద్దేశించి తాను చిన్ననాటి స్కౌట్ అండ్ గైడ్లో తీసుకున్నటువంటి శిక్షణ కార్యక్రమాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి స్కౌట్ అండ్ గైడ్ జిల్లా సెక్రటరీ బాక లవకుశ షరీఫ్ బిలస్కార్ తదితరులు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త

104 రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 104 ఉద్యోగుల మూడు నెలల జీతాలు బకాయిలు వెంటనే చెల్లించాలంటూ రాష్ట్ర స్థాయిలో కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. 104 వైద్య సేవలను నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలని, ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక పరమైన అంశాలన్నీ ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకుని 104 ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ రాజవొమ్మంగి మండల తహసీల్దార్ అల్లు సత్యనారాయణ వినతి పత్రాన్ని 104 యూనియన్ జిల్లా ఉప కార్యదర్శి ఎం.శ్రీనివాస్, డ్రైవర్ కనకరాజు ఇచ్చి సమస్యలను వివరించారు. మా సమస్యను పి.ఓ దృష్టికి తీసుకుని వెళ్లాల్సిందిగా కోరారు.

## గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలి : హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ బాబు ఆదేశాలు



పాడేరు,నవంబర్7, ప్రభాతవార్త


నిరుపేద పీవీటిజీ లకు పీఎం జన్మన్ యోజన గృహ నిర్మాణపథకం కింద చేపట్టిన గృహ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చెయాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ బి.బాబు ఆదేశించారు. గురువారం పాడేరు మండలం ఇరాడపల్లి పంచాయతీలో గల పీవీటిజీ గ్రామలలో పీఎం జన్మన్ 2023-2024 2024-2025 మొత్తం 150 మంజూరు అయ్యాయని ఈ గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఇరడాపల్లి పంచాయితీ పరిదిలో ఉన్న పివిటిజి గ్రామాల్లో పిడి బాబు పర్యటించి గృహాల నిర్మాణాలపై లబ్ధిదారుల్లో అవగాహన తీసుకు వచ్చారు. హౌసింగ్ ఏఈ టి.ఈశ్వరరావు,ఎంపీటీసీ ఎం.సత్యనారాయణ,వార్డు మెంబర్ కే.శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు.

## పర్యాటక కేంద్రాలలో డస్ట్ బిన్‌లు ఏర్పాటు : ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్

పాడేరు,నవంబర్7, ప్రభాతవార్త

పర్యాటక ప్రాంతాల్లో డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ఆదేశించారు. గురువారం ఐటీడీఏ కార్యాలయం నుండి పాడేరు, అనంతగిరి, అరకు వ్యాలీ, చింతపల్లి తాసిల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యటన ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని సూచించారు. పర్యాటకులు ప్లాస్టిక్ సంచులు, వాటర్ బాటిల్స్ వెంట తీసుకు రాకుండా నియంత్రించాలని చెప్పారు. ప్లాస్టిక్‌ను నియంత్రించి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వెంకటేశ్వరరావు, డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్ కుమార్, తహశీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.


## పిఎం జన్ మన్ గృహాలకు ఐదు లక్షలు మంజూరు చేయాలి : గిరిజన సంఘం నాయకులు



గూడెంకొత్తవీధి, నవంబర్ 7, ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న పిఎం జన్ మన్ గృహాల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని మండల గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం హౌసింగ్ కార్యాలయం ఎదుట గిరిజన సంఘం నాయకులు కొర్ర బాలయ్య, సత్యనారాయణ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పిఎం జన్ మన్ సాధారణ గృహాలకు ఇస్తున్న నగదు సరిపోకపోవడంతో లబ్ధిదారులు అప్పు చేసుకోవలసిన పరిస్థితులు ఎదురవుతున్నాయని అప్పుల బారిన పడకుండా లబ్ధిదారులకు ప్రభుత్వం ఆదుకునే విధంగా ఆలోచన చేయాలన్నారు.ప్రస్తుతం హౌసింగ్ మెటీరియల్ అధిక రేట్లు కావడంతో పెరుగుతున్న రేట్ల కనుగుణంగా ఐదు లక్షలు నిధులు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు.గత ప్రభుత్వంలో వాలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటింట సర్వే చేయడంతో ప్రజలు లబ్ది పొందే వారని కూటమి ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థ రద్దు చేయడంతో హౌసింగ్ సంబంధిత పత్రాలతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లబ్ధిదారులకు ఏర్పడిందన్నారు.అర్హులైన లబ్ధిదారులకు ఎటువంటి ఆంక్షలు లేకుండా గృహాల మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## నిబంధనలకు కట్టుబడి ఉండాలి : సబ్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్



డుంబ్రిగుడరూరల్, నవంబర్ 7, ప్రభాతవార్త

జాతీయ రహదారి నిర్మాణ పనులకు నిభందనలకు కట్టుబడి దుకాణదారులు సహకరించాలని సబ్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో సందర్శించిన ఆయన సాయంత్రం వరకు కార్యాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. అనంతరం మండల కేంద్రంలో జరుగుతున్న జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా దుకాణాలను పరిశీలించి సర్వే చేశారు. జాతీయ రహదారి నిర్మాణ అధికారులు నిర్దేశించిన ప్రకారం కట్టుబడి ఉండాలన్నారు. ఇప్పటికే నష్టపోయిన దుకాణదారులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందన్నారు. సంబంధిత అధికారులు సూచించిన ప్రకారం నిర్దేశించిన స్థలాలను అతిక్రమించకూడదని ఆదేశించారు. మూడు రోజుల్లోగా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఇన్చార్జి తహసీల్దార్ ముజీబ్, రెవెన్యూ సిబ్బంది, జాతీయ రహదారి అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్‌పై సమీక్ష నిర్వహించిన ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్



రంపచోడవరం, నవంబర్ 7, ప్రభాతవార్త

శాసనమండలి ఎన్నికలు నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియామవాళి అమలులో ఉన్నందున ఎన్నికల కోడ్ అమలుపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ పంచాయతీ కార్యధర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు మేరకు మండలంలో మోడల్ కోడ్ అఫ్ కాండక్ట్ గ్రామాలలో అమలు చేయడంపై ఆరా తీసారు. ఇప్పటికే ఎన్నికల కోడ్ అమలుపై ఆదేశాలు జారీ చేసిన ఎంపిడిఓ గ్రామ పంచాయతీలలో, సచివాలయం పరిధిలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల నియామవాళిని అతిక్రమించిన సిబ్బందిపై చర్యలుంటాయని విగ్రహాలకు గౌరవ ప్రధంగా ముసుగువేసి, సంభదిత పార్టీ వారికి సమాచారం ఇచ్చి ఫ్లెక్సీలు తొలగించాలని అన్నారు. రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుభంద సంఘాల వ్యక్తులు ఎన్నికల ప్రవర్తన నియామవాళిని గౌరవించి మండలంలో ఎలక్షన్ కోడ్ అమలుకు సహకరించాలని ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్ కోరారు. ర్యాలీలకు, ఎన్నికల ప్రాచారాలకు సంభందిత వ్యక్తులు, వాహనాలకు అనుమతులు పొందాలన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి మద్యం, నగదు పంపిణీ చేయకూడదని, చట్టం పరిదిలో అందరు సమానులే అని ఎంపిడిఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి రత్నకుమారి, ఏఈ ఆర్.డబ్యూ.యస్ నారాయణ, ఏపిఓ మణికుమారి, ఏపియం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పా నదిలో తరలిస్తున్న చెత్తను అడ్డుకున్న టీడీపీ నాయకులు



మాకవరపాలెం, నవంబర్ 7, ప్రభాతవార్త

పంచాయతీ పరిధిలోని చెత్తాచెదారం సర్పానదిలోకి తరలించవద్దని వాహనాన్ని అడ్డుకున్నారు. ఈ మేరకు మండల కేంద్రం మాకవరపాలెం పంచాయతీ పరిధిలో సేకరించిన చెత్తను సర్పానదిలో వేయటాన్ని కొండల అగ్రహారం నాయకులు అభ్యంతరం తెలిపారు. గురువారం ఉదయం మాకవరపాలెంలో చెత్తను ట్రాక్టర్ సహాయంతో తరలిస్తుండగా కొండల అగ్రహారానికి చెందిన టిడిపి నాయకులు సుర్ల గౌరీ శంకర్రావు ఆధ్వర్యంలో చెత్త తరలించడానికి అడ్డగించారు. కార్తీకమాసం భక్తుల సౌకర్యార్థం సర్పానది రెండు వైపులా జె సి పి సహాయంతో సదును చేయించడం జరిగిందన్నారు.మరి ముఖ్యంగా కార్తీక మాసం నెలరోజులపాటు భక్తి శ్రద్దలతో సర్పానదిలో స్నానమాచరించడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. స్నానాల కోసం భక్తులు నదిలో దిగేందుకు వీలుగా వైపుల సదును చేయించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో నదిలో వ్యర్ద పదార్థాలు తరలించేందుకు వీలులేదని చెత్త వాహనాన్ని అడ్డుకున్నారు.

## మంజూరైన గృహాలను లబ్ధిదారులు వేగవంతంగా నిర్మాణాలు చేపట్టాలి

### నాణ్యత లోపం లేకుండా గృహాలను నిర్మించుకోండి : గృహ నిర్మాణ శాఖ ఎఈ సూరిబాబు



గూడెంకొత్తవీధి, నవంబర్ 7, ప్రభాతవార్త

గృహాలు మంజూరైన లబ్ధిదారులు నాణ్యతతో గృహాలను నిర్మించుకోవాలని గృహ నిర్మాణశాఖ ఎఈ సెగ్గే సూరి బాబు అన్నారు. గురువారం వంచుల పంచాయితీ మురగడపల్లి గ్రామానికి సందర్శించి గృహాలు మంజూరైన లబ్ధిదారులతో మాట్లాడారు. గ్రామంలో 27 గృహాలు మంజూరయ్యాయని బేస్మెంట్ లెవెల్‌లో ఉన్న గృహాలకు బిల్లులు పెట్టడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పేదలకు అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎట్టి పరిస్థితులలో నాణ్యత లోపం లేకుండా గృహాలను నిర్మించుకోవాలని సూచించారు. హౌసింగ్ ఇన్స్పెక్టర్ పడాల్, గృహలబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రీ స్కూల్స్ నిర్వహణపై అంగన్వాడీలకు శిక్షణ



రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్రాల్లో ఫ్రీ స్కూల్స్ నిర్వహణపై గురువారం రాజవొమ్మంగి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సీడిపిఓ ఎల్.దేవమణి అధ్యక్షతన జిల్లా కో ఆర్డినేటర్ పవన్ కుమార్ 101 మంది అంగన్వాడీ వర్కర్లకు శిక్షణను ఇచ్చారు. చిన్నారుల్లో మేధాశక్తి, భాష, సామాజిక, సృజనాత్మకత, గణితాభివృద్ధి రూపొందించిన సమగ్ర అభివృద్ధి నిర్వహణపై వివరించారు. తల్లులు కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. తల్లులు భాగస్వాములను చేయాలన్నారు. ప్రతీనెలా మూడో శనివారం తల్లులు కమిటీ, 5 న ప్రీ స్కూల్ ప్రగతిపై సమావేశాలను నిర్వహించాలని వర్కర్లకు శిక్షణలో వివరించారు. ఈకార్యక్రమంలో పవన్ కుమార్, సీడిపిఓ ఎల్.దేవమణి, సూపర్ వైజర్లు ఆరుణలత, నాగజయలక్ష్మి, అమ్మాజీ, అమ్మిరాజు, బీపిఏ.సోను, యు.డి.సి సత్యకుమారి, చక్రవేణి, వర్కర్లు పాల్గొన్నారు.

## వైద్యసేవలు పొందుతూ ఉపాధ్యాయుడు మృతి



రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త

రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కొచ్చా అర్జున్ రాజమండ్రి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ మరణించారు. ఈనెల 4 తేదీ ఆశ్రమోన్నత పాఠశాలలో విద్యాబోధన చేస్తూ ఉపాధ్యాయులు అర్జున్ ఒక్కసారిగా అస్వస్థతకు గురి కావడంతో రాజవొమ్మంగి ప్రభుత్వ ఆసుపత్రికి సహచర ఉపాధ్యాయులు 108లో తరలించారు. అక్కడ ప్రాథమిక వైద్యసేవలు అనంతరం రాజమండ్రి ఆసుపత్రికి కుటుంబీకులు తరలించారు. బుధవారం రాత్రి వైద్యసేవలు పొందుతూ మరణించారు. అర్జున్ పార్దివదేహాన్ని తంటికొండ స్వగ్రామానికి తీసుకొని వచ్చారు. కుటుంబీకులకు రూ. 25 వేలు మట్టిఖర్చులు నిమిత్తం ఐటిడి ఏ ద్వారా ప్రధానోపాధ్యాయులు దినకర్ అందించారు. భార్య సత్యవేణి, ప్రదీప్ కుమార్, జ్యోతిర్మయి ఇరువురు సంతానం కలరు.

## ఉపాధ్యాయ, ఉద్యోగ నియామకాల్లో స్థానిక గిజనులతో భర్తీ చేయాలి



పాడేరు,నవంబర్7, ప్రభాతవార్త

అరకు ఎన్నికల సభలో, ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నాడు ఆదివాసీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని జి.ఓ.3 స్థానంలో షెడ్యూల్ ఏరియా ఉద్యోగ నియామకాల చట్టం చేసి ఏజెన్సీ లోకల్ కేడర్ పోస్టులన్నీ స్థానిక ఆదివాసులచే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ అల్లూరి జిల్లాలో ఉన్న అన్ని మండల తహశీల్దార్ కార్యాలయాల్లో ఆదివాసీ జేఏసి, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు ఆయా మండలాల తహశీల్దార్లకు వినతిపత్రం గురువారం అందజేసినట్లు ఆదివాసీ జేఏసి రాష్ట్ర పథాన కార్యదర్శి, గిరిజన ఉద్యోగుల సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి పేర్కొన్నారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. డిఎస్సీ నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేస్తే ఆ మరుక్షణమే ఆ ప్రతురలను దగ్ధం చేసి రాష్ట్ర మన్యం బంద్‌కు పిలుపు నివ్వనున్నామని ముఖి శేషాద్రి హెచ్చరించారు. గిరిజన ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, జేఏసి ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నాక్ పీర్ టీం సందర్శన

### చైర్మన్ రమేష్ శర్మ నేతృత్వంలో కళాశాల పరిశీలన



పాడేరు,నవంబర్7, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నాక్ పీర్ టీం గురువారం సందర్శించింది. నాక్ చైర్మన్ రమేష్ శర్మ నేతృత్వంలో కో-ఆర్డినేటర్ నెంబర్ కుల భూషణ్ చందేల్, నెంబర్ సుష్మ గోస్లే ఈ ముగ్గురు బృంద సభ్యులు కళాశాలలో ఉన్న వివిధ విభాగాలను పరిశీలించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అన్ని విషయాలను ప్రిన్సిపాల్ డా.వనము చిట్టి అబ్బాయి వివరించారు. విద్యార్థినీ విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక రంగాలలో మంచి శిక్షణ అందించాలని టీమ్ సూచించారు. ఐక్యూ ఏసీ రూమ్ లో సిబ్బందికి పలు సూచనలు చేశారు.టీమ్ సాయంత్రం విద్యార్థినీ విద్యార్థులు చేసిన కల్చరల్ ఈవెంట్ ను తిలకించారు. కూచిపూడి జింసా కోలాటం ఫోక్ డాన్స్ మొదలైన వాటిని తిలకించి ఇక్కడ కల్చర్ను గూర్చి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీ విద్యార్థుల పెర్ఫార్మన్స్ చూసి వారిని అభినందించారు.రీజనల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శోభారాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ వనుము చిట్టి అబ్బాయి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎన్ రసూల్, సీనియర్ అధ్యాపకులు కళాశాల సిబ్బంది నాన్ టీచింగ్ సిబ్బంది, నక్కపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివయ్య ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాధవధార, నవంబర్ 7, ప్రభాతవార్త

నవంబర్ 8వతేది శుక్రవారం ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో గల 11 కేవి ఎన్ ఎస్ టి ఎల్ సెక్షన్ లో నిర్వహణ పనుల నిమిత్తం ఈరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని స్థానిక జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో కనకమహాలక్ష్మి టెంపుల్ రోడ్డు,శ్రీ శాంతి ల్యాండ్ మార్క్, విజేత సూపర్ మార్కెట్,మాధవధార ఉడా కాలనీ,అంబేద్కర్ కాలనీ,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు,మహాత్మా కాలనీ పార్క్,వంశీ నగర్,ఉడా అపార్ట్మెంట్స్,గంగ గోదావరి అపార్ట్మెంట్స్,అప్పయ్యనగర్, రైవాడా పంప్ హౌస్, ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## నీలవరం గ్రామంలో జనసైనికుల పర్యటన

### సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం : అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వీర వెంకట్



గూడెంకొత్తవీధి, నవంబర్ 7 ప్రభాతవార్త

గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు కృషి తప్పనిసరిగా చేస్తామని అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ అన్నారు. గురువారం జీకేవీది పంచాయితీ పరిధిలో నీలవరం గ్రామస్తుల ఆహ్వానంతో జనసేన పార్టీ బూత్ కన్వీనర్ గడుతూరి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామంలో పర్యటించారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రానికి కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు లేక నేటికీ గ్రామ అభివృద్ధి జరగలేదని దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు జనసేన నాయకుల ఎదుట వాపోయారు. పివిటిజి కోట నుంచి హౌసింగ్ కూడా మంజూరు కాలేదని గ్రామంలో డ్రైనేజీ, సిసి రోడ్లు, చెక్ డ్యామ్ లాంటి అనేక సమస్యలు విలయతాండవం చేస్తున్నాయన్నారు. మా సమస్యలను కూటమి ప్రభుత్వంలో హయంలోనైనా పరిష్కారం అవుతుందని నమ్మకంతో గ్రామానికి రావాలని ఆహ్వానం పంపమన్నారు. సమస్యలు తెలుసుకున్న నాయకులు పరిష్కారం దిశగా ఆలోచన చేస్తామని ఎవరు అధైర్య పడుద్దని భరోసా కల్పించారు.మీ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి అలాగే మా కూటమి ప్రభుత్వం దృష్టిలో పెట్టి సమస్యలకు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు బాలరాజు,సోషల్ మీడియా ఐటి ఇంచార్జ్ కొయ్యం ఇమ్మానుయేల్ (సిద్దు) కూడ మధు, పాంగి చంటిబాబు, వంతల రాజు,నాయుడు, నాడెలీ సత్యారావు,గ్రామస్తులు గెమ్మెలి అప్పన్న పాల్గొన్నారు.

## మత్స్యగెడ్డలో గల్లంతైన గిరిజనుడి మృతదేహం లభ్యం



ముంచంగిపుట్టు, నవంబర్ 7, ప్రభాతవార్త

మత్స్య గడ్డలో బుధవారం చేపల వేటకు వెళ్లి గల్లంతైన గిరిజనుండి మృతదేహం గురువారం మధ్యాహ్నం అయింది. అందుకు సంబంధించిన వివరాలు ఏ విధంగా ఉన్నాయి. ముంచంగిపుట్టు మండలం సుజన కోట పంచాయతీ గొడుగుల పొట్టు గ్రామానికి చెందిన పనస గుడియ. సొంబ్రన్న(49) బుధవారం మధ్యాహ్నం చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మచ్చగడ్డలో గల్లంతు కావడంతో గ్రామస్తులు బంధువులు రెవెన్యూ పోలీస్ సిబ్బంది బుధవారం సాయంత్రం వరకు తీవ్రంగా గాలించినప్పటికీ గల్లంతైన గిరిజనుడి మృతదేహం లభ్యం కాలేదు. దీంతో సుజన కోట సర్పంచ్ వెంగడ. రమేష్, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, స్థానిక ఎస్సై జె.రామకృష్ణ, వీఆర్వో భాస్కర్‌లు గురువారం ఉదయం మరల నాటు పడవల సహాయంతో తీవ్రంగా గాలించడంతో సంఘటన స్థలానికి కూతవేటు దూరంలో గల్లంతైన గిరిజనుడు సొంబ్రన్న మృతదేహం ఉదయం 11గం.ల సమయంలో లభ్యం అయింది. మృతదేహాన్ని గడ్డ నుండి బయటకు తీసి అంబులెన్స్ సహాయముతో స్థానిక సిహెచ్సికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కుటుంబ పెద్ద సొంబ్రన్న మృతి చెందడంతో కుటుంబ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది అంటూ మృతుడి భార్య పిల్లలు బంధువులు తీవ్రంగా విలపిస్తు న్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలంటూ మృతుడి భార్య రంభ కుమారుడు వినోద్ కుమార్ బంధు వులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని స్వగ్రామమైన గొడుగు లపుట్టు గ్రామానికి తరలించారు.ఈ విషయంపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన గుడివాడ లతీష్



గాజువాక,నవంబర్ 7,ప్రభాతవార్త

జీవీఎంసీ 68వ వార్డు పరిధిలో గల పలు ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను వార్డు వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ గుడివాడ లతీష్,ఎ,ఎం, హెచ్,ఓ కిరణ్ పరిశీలించారు. గురువారం అక్కిరెడ్డిపాలెం, వికాస్ కాలేజ్ వెనుక ప్రాంతాన గెయిల్,మింది శివారు ప్రాంతంలో డ్రైనేజీలను వారు పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం. 9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

**స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, చినవాల్తేరు బ్రాంచ్ వారికి ఋణగ్రహీత: శ్రీ పల్లి సత్యనారాయణ మరియు హామీదారు: శ్రీ సీకారి రాంబాబు వారు చెల్లించవలసిన బకాయి రూ.24,21,263.10 (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ఇరవై ఒక వేల రెండు వందల అరవై మూడు రూపాయలు మరియు పది పైసలు) మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, రీజనల్ ఆఫీస్-I విశాఖపట్నం అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 11-12-2024న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారులకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

**ఇ-వేలం తేది: 11-12-2024, మ॥ 12.00 గం.ల నుండి మ॥ 1.00 గం.ల వరకు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరాబ్యాంక్, చినవాల్తేరు బ్రాంచ్ వారి ఖాతా నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0013582కు తేది: 09.12.2024, సా॥ 5.00 గం.ల లోపుగా చెల్లించవలెను.**

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జిల్లా పరిధి, విశాఖపట్నం జిల్లా, పెదగంట్యాడ రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, గాజువాక మండలం, పద్మపూడి గ్రామం, సర్వే నెం. 119/4సి/1, ప్లాట్ నెం. 1ఎ &1బి, శ్రీరామనగర్ లే-అవుట్, అసెస్మెంట్ నెం. 520100 1088187256, ఎలక్ట్రికల్ సర్వీస్ నెం. 6809, డోర్ నెం.27-8-313, మొత్తం 547 చ॥గ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు స్థలం 46.50 చ॥గ॥ లేదా 38.88 చ॥మీ॥ వాటాతో "అవినాష్ ఆర్కేడ్", గ్రౌండ్ ఫ్లోర్‌లో 1200 చ॥అ॥ ప్లింత్ ఏరియా (ఉమ్మడి ఏరియాలు, బాల్కనీలు, కారు పార్కింగ్ కలుపుకొని) కలిగిన రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 101. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 1 (60 అ॥ లేదా 18.29 మీ॥), దక్షిణం: ఫ్లాట్ నెం. 19 & 20 (82 అ॥ లేదా 24.99 మీ॥), పడమర: రైల్వే సరిహద్దు (60 అ॥ లేదా 18.29 మీ॥), ఉత్తరం: 33 అ॥ వెడల్పు రోడ్డు (82 అ॥ లేదా 24.99 మీ॥). గ్రౌండ్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం. 101కు హద్దులు: తూర్పు: ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, దక్షిణం: ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, పడమర: మెట్లు, 7అ॥ ఉమ్మడి వరండా మరియు లిఫ్ట్, ఉత్తరం: ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్.

**రిజర్వు ధర: రూ. 42,64,000/- ధరావత్తు సొమ్ము: రూ. 4,26,400/-**

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.comలో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, చినవాల్తేరు బ్రాంచ్, మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ నెం: 9902264766/ 0891-2550257/ 8331019134.
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Ebkray), వెబ్‌పోర్టల్ https://ebkray.in హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.ebkray@psballiance.com

తేది: 05-11-2024, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం. 9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

**స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, ద్వారకానగర్ బ్రాంచ్ వారికి ఋణగ్రహీత: శ్రీమతి ములుకుట్ల సుష్మ @ సుష్మ చౌదరి ములుకుట్ల & శ్రీ ఈగల అప్పలరాజు (హామీదారు) వారు చెల్లించవలసిన బకాయి రూ. 1,16,48,881.86 (అక్షరాల ఒక కోటి పదహారు లక్షల నలభై ఎనిమిది వేల ఎనిమిది వందల ఎనభై ఒక రూపాయలు మరియు ఎనభై ఆరు పైసలు) మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, రీజనల్ ఆఫీస్-I విశాఖపట్నం అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 11-12-2024న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారులకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

**ఇ-వేలం తేది: 11-12-2024, మ॥ 12.00 గం.ల నుండి మ॥ 1.00 గం.ల వరకు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరాబ్యాంక్, ద్వారకానగర్ బ్రాంచ్ వారి ఖాతా నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0002424కు తేది: 09.12.2024, సా॥ 5.00 గం.ల లోపుగా చెల్లించవలెను.**

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
సేల్ డీడ్ నెం. 2882/2016 ప్రకారం: విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, పెదగంట్యాడ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, గాజువాక మండలం, చిన గంట్యాడ, ప్రశాంతినగర్, ఎస్. నెం. 181/4, డోర్ నెం. 26-54-8 నందు 400 చ॥గ॥ స్థలం మరియు అందులోని ఆర్‌సిసి బిల్డింగ్. హద్దులు: తూర్పు: 10 అ॥ వెడల్పు సిసి రోడ్డు, దక్షిణం: శ్రీ ఎల్. కన్నారావు ఆస్తి, పడమర: గంటా రవి స్థలం, ఉత్తరం: 10 అ॥ వెడల్పు సిసి రోడ్డు. వాస్తవికంగా: విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, పెదగంట్యాడ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, గాజువాక మండలం, చిన గంట్యాడ, ప్రశాంతినగర్, ఎస్. నెం. 181/4 నందు డోర్ నెం. 26-54-8 కలిగిన మొత్తం విస్తీర్ణం 400 చ॥గ॥ స్థలం మరియు అందులోని గ్రౌండ్ + 2 అంతస్తుల రెసిడెన్షియల్ ఆర్‌సిసి బిల్డింగ్. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక ఫ్లాట్, 1వ అంతస్తులో ఫ్లాట్ నెంలు. 101, 102 & 103 మరియు 2వ అంతస్తులో ఫ్లాట్ నెంలు. 201, 202, 203 & 204. హద్దులు: తూర్పు: 10 అ॥ వెడల్పు సిసి రోడ్డు, దక్షిణం: శ్రీ ఎల్. కన్నారావు ఆస్తి, పడమర: గంటా రవి స్థలం, ఉత్తరం: 10 అ॥ వెడల్పు సిసి రోడ్డు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఫ్లాట్ (ప్లింత్ ఏరియా 1565 అ॥, అవిభాజ్యపు వాటా 83.89 చ॥గ॥) హద్దులు: తూర్పు: సెట్ బ్యాక్ స్థలం, దక్షిణం: సెట్ బ్యాక్ స్థలం, పడమర: బహిరంగ స్థలం, ఉత్తరం: బహిరంగ స్థలం. 1వ అంతస్తులో ఫ్లాట్ నెం. 101 (ఫ్లాట్ నెం.1 ప్లింత్ ఏరియా 851 చ॥అ॥ ఉమ్మడి ఏరియా కలుపుకొని, అవిభాజ్యపు వాటా 45.62 చ॥గ॥): తూర్పు: వరండా మరియు ఫ్లాట్ 3, దక్షిణం : శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: 1వ అంతస్తు ఫ్లాట్ 2. 1వ అంతస్తులో ఫ్లాట్ నెం. 102 లో (ఫ్లాట్ నెం.2 ప్లింత్ ఏరియా 919 చ॥అ॥ ఉమ్మడి ఏరియా కలుపుకొని, అవిభాజ్యపు వాటా 49.26 చ॥గ॥): తూర్పు: మెట్లు మరియు వరండా మరియు ఫ్లాట్ 3, దక్షిణం : 1వ అంతస్తు ఫ్లాట్ 1, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: శూన్యాకాశం. 1వ అంతస్తులో ఫ్లాట్ నెం. 103 (ఫ్లాట్ నెం.3 ప్లింత్ ఏరియా 1178.24 చ॥అ॥ ఉమ్మడి ఏరియా కలుపుకొని, అవిభాజ్యపు వాటా 63.15 చ॥గ॥): తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: మెట్లు మరియు వరండా మరియు ఫ్లాట్ 3, ఉత్తరం: శూన్యాకాశం. 2వ అంతస్తులో ఫ్లాట్ నెం. 201 (ఫ్లాట్ నెం.S1 ప్లింత్ ఏరియా 851 చ॥అ॥ ఉమ్మడి ఏరియా కలుపుకొని, అవిభాజ్యపు వాటా 45.62 చ॥గ॥): తూర్పు: వరండా మరియు ఫ్లాట్ 3, దక్షిణం : శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: 2వ అంతస్తు ఫ్లాట్ 2. 2వ అంతస్తులో ఫ్లాట్ నెం. 202 (ఫ్లాట్ నెం.S2 ప్లింత్ ఏరియా 919 చ॥అ॥ ఉమ్మడి ఏరియా కలుపుకొని అవిభాజ్యపు వాటా 49.26 చ॥గ॥): తూర్పు: మెట్లు, వరండా మరియు ఫ్లాట్ 4 & 3, దక్షిణం : 2వ అంతస్తు ఫ్లాట్ 1, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: శూన్యాకాశం. 2వ అంతస్తులో ఫ్లాట్ నెం. 203 (ఫ్లాట్ నెం.S3 ప్లింత్ ఏరియా 764.24 చ॥అ॥ ఉమ్మడి ఏరియా కలుపుకొని, అవిభాజ్యపు వాటా 41.20 చ॥గ॥): తూర్పు: శూన్యాకాశం, దక్షిణం : వరండా మరియు శూన్యాకాశం, పడమర: వరండా మరియు ఫ్లాట్ 1 & 2, ఉత్తరం: ఫ్లాట్ నెం.4. 2వ అంతస్తులో ఫ్లాట్ నెం. 204 (ఫ్లాట్ నెం.S4 ప్లింత్ ఏరియా 414 చ॥అ॥ ఉమ్మడి ఏరియా కలుపుకొని, అవిభాజ్యపు వాటా 22 చ॥గ॥): తూర్పు: శూన్యాకాశం, దక్షిణం : ఫ్లాట్ నెం.3, పడమర: వరండా, మెట్లు మరియు ఫ్లాట్ 2, ఉత్తరం: శూన్యాకాశం.

**రిజర్వు ధర: రూ. 1,03,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 10,30,000/-**

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.comలో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ద్వారకానగర్ బ్రాంచ్, మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ నెం: 8331015611 / 0891 2547985 / 8331019134.
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Ebkray), వెబ్‌పోర్టల్ https://ebkray.in హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.ebkray@psballiance.com

తేది: 05-11-2024, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## ప్రతీ కార్డుదారునికి కందిపప్పు పంచదార సిద్ధం : జి.సి.సి మేనేజర్ విజయలక్ష్మి

రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త

మండలంలో గల అన్ని జి.సి.సి డిపోలకు కందిపప్పు, పంచదార చేరిందని ప్రతీ రేషన్ కార్డుదారులు వాటిని నిర్ణీత ధరలకు తీసుకోవాలని రాజవొమ్మంగి జి.సి.సి.బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి బుధవారం తెలిపారు. 15 టన్నులు కందిపప్పు, 9 టన్నుల పంచదారను డిపోలకు తరలించామని గోడౌన్ సూపరిండెంట్ ఆర్.శ్రీనివాసరావు అన్నారు. కిలో కందిపప్పు రూ.67లు, పంచదార అరకిలో రూ.17లు, ఏ. ఏ. వై కార్డుదారులకు రూ13.50లు అని మేనేజర్ వెల్లడించారు.

## ఎఫ్ఆర్ఎస్ తెచ్చిన తంట...

### ఎం.ఎల్.హెచ్.పికి తృటిలో తప్పిన ప్రమాదం.. ద్విచక్ర వాహన ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన ఎం.ఎల్.హెచ్.పి.ముత్యాల దేవి

ముంచంగిపుట్టు నవంబర్ 7, ప్రభాతవార్త



రోడకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల బూసిపుట్టు సబ్ సెంటర్ పరిధిలో ఎమ్మెల్సీగా విధులు నిర్వహిస్తున్న ముత్యాల దేవి గురువారం ద్విచక్ర వాహనం ప్రమాదంలో తీవ్రగాయాల పాలయింది అందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి ఎఫ్ఆర్ఎస్ (ముఖ హాజరు) వేసుకునేందుకు రోడకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల బూసిపుట్టు సబ్ సెంటర్ పరిధిలో ఎంఎల్‌హెచ్‌పి గా పనిచేస్తున్న ముత్యాల దేవి గురువారం మండల కేంద్రం నుండి తన ద్విచక్ర వాహనంపై బయలుదేరి వెళుతుండగా మార్గమధ్యలో గల కరిముకు పుట్టు గ్రామ సమీపంలో తాను నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడడంతో ఆమెకు తీవ్ర గాయాలు కావడంతో పాటు ద్విచక్ర వాహనం ధ్వంసం అయింది. అయితే అదే మార్గంలో వెళ్తున్న సహచర ఉద్యోగులు సంఘటన గ్రహించి తీవ్ర గాయాల పాలై రోడ్డు మీద పడి ఉన్న ఆమెనువెంటనే రోడకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి వైద్యులు ఆమెకు ప్రథమ చికిత్స చేశారు. అయితే ఆమె పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. ముఖ హాజరు వేసుకునేందుకు సమయం మించిపోతుండడంతో తొందరలో ద్విచక్ర వాహనంపై వెళుతుండడంతో ఈ ప్రమాదం జరిగినట్లు బాధితురాలు తెలిపింది.

## ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలి : ఎంపీడీఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త



ఎమ్మెల్సీ ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని రాజవొమ్మంగి ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వర రావు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల నియమావళి పై పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, మహిళా పోలీసులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యంపీపీఓ మాట్లాడుతూ రోడ్లు, ప్రభుత్వ స్థలాలు, విద్యుత్ స్తంభాలు వంటి ప్రాంతాల్లో రాజకీయ నాయకులు ప్లెక్స్ లు, బ్యానర్లు ఉండరాదని అన్నారు. తక్షణమే వాటిని తొలగించి వివరాలను తెలుపాలన్నారు. మండల కేంద్రంలో యం.సి.సి టీమ్‌కు యంపిడిఓ, సచివాలయ పరిధిలో పంచాయితీ కార్యదర్శి, విఆర్వో, మహిళా పోలీస్ కమిటీగా విధులను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, కిషోర్, వంశీ , శిరీష, బాలురెడ్డి, నాగూర్ వల్లీ, రాంబాబు, శ్రీనివాస్, రాంబాబు, హేమశ్రీ, కృష్ణమూర్తి, సచివాలయ ఉద్యోగులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీ బుట్ట దాఖలు కూటమి ప్రభుత్వం

### వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు

డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 7, ప్రభాతవార్త



ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు చిక్కుడు మల్లేశ్వ రరావు డిమాండ్ చేశారు. గురువారం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజన యువకు లకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడంలో విఫలం చెందుతున్నా రని ఆయన అన్నారు. నవంబర్ 7న అరకులో పర్యటించి బహిరంగ సభలో గిరిజన యువతకు గిరిజన ప్రాంతంలో 100% ఉపాధ్యాయ ఉద్యోగాలు యువతకు కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు, జీవో నెం.3కి ప్రత్యన్ మాయ జిఓ వచ్చి గిరిజన ప్రాంతంలో ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వాలని లేదంటే గిరిజన ప్రజానీకమంతా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కొలిబుబ్లు మాటలు చెప్పి అధికారంలో రావడం కాదని మాట నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి ప్రధాన కార్యదర్శి నరసింహారావు, మండల వైసిపి కార్యదర్శి బాక సింహాచలం, వైసీపీ సీనియర్ నాయకులు పొండోయి అశోక్ కుమార్,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి : డా.రాంబాబు

డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 7, ప్రభాతవార్త

క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాంబాబు అన్నారు. గురువారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అవగాహన కలిగించారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వ్యాధి లక్షణాలను గుర్తించడం సమర్థవంతమైన చికిత్స విధానాలను ప్రజలకు అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సిబ్బందిని సూచించారు. ఎటువంటి లక్షణాలు ఉన్న నేరుగా ఆసుపత్రికి సంప్రదించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. వైద్య అధికారి అంబికా రమణి, ఎమ్మెల్హే హెచ్‌పి శౌరి, వైద్య సిబ్బంది రామారావు, సంజీవరావు, ప్రభాకర్, స్వామి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటపాటలతోనే విద్య బోధన : సిడిపిఓ నీలిమ

డుంబ్రిగుడ, రూరల్, నవంబర్7, ప్రభాతవార్త



ఆటపాటలతోనే విద్యాబోధన జరగాలని ఐసిడిఎస్ పిఓ నీలిమ అన్నారు. గురువారం ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతమైన రంగి సింగి, గుంటసీమ పంచాయతీ కేంద్రంలో సందర్శించి చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధన చేసే విధంగా అంగన్వాడీ కార్యకర్తలు కృషి చేయాలని ఆమె అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో చికెన్ గార్డెన్ పెంచుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన 48 గంటల ఆదివాసీల ఆవేదన దీక్ష

### మెగా డీఎస్సీ నోటిఫికేషన్ పూర్తిగా వ్యతిరేకిస్తాం –నోటిఫికేషన్ ఇచ్చిన మరుక్షణమే రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ - ఆదివాసీ జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,అల్లూరి జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి

పాడేరు,నవంబర్7, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ, అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం ఏజెన్సీ వ్యాప్తంగా సంయుక్తంగా నిర్వహించిన 48 గంటల పాటు నిర్వహించిన "ఆదివాసీ ఆవేదన దీక్ష" విజయవంతంగా ముగిసింది. ముగింపు సభలో ఆదివాసీ జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అల్లూరి జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి మాట్లాడు తూ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ మేము వ్యతిరేకం కాదు, కానీ జనరల్ కేటగిరి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ లో కలిపి ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాల నియామకాలను మేము వ్యతిరేకిస్తున్నామన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు, కానీ పరిశ్ర మలు కానీ లేనందున ఆదివాసీల ఆయువుపట్టు అయిన జీవో నెం.3 రద్దు కాబడి నందున, నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్నందున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెంటనే ట్రైబల్ అడ్వైజరీ కమిటీ(టిఏసి) సమావేశం ఏర్పాటు చేసి, తీర్మానం చేసి జీవో.3 స్థానంలో "షెడ్యూల్ ఏరియా ఉద్యోగ నియామకాల చట్టం చేసి షెడ్యూల్ ఏరియా ఉపాధ్యాయ పోస్టులను ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా అన్ని శాఖల లోకల్ కేడర్ పోస్టులను భర్తీ చేయాలని ముఖి శేషాద్రి కోరారు. ఏజెన్సీలో జనరల్ డీఎస్సీని తాము అంగీకరించటంలేదని స్పష్టం చేసారు. ఏజెన్సీ ఉపాధ్యాయ పోస్టులను జనరల్ డీఎస్సీ ద్వారా భర్తీ చేసే నోటిఫికేషన్ ను వ్యతిరేకిస్తున్నామని టీచర్ పోస్టులను జనరల్ డీఎస్ ద్వారా భర్తీ చేసే విధంగా జనరల్ డీఎస్సీ ఏజెన్సీ నోటిఫికేషన్ విడుదలైన మరుక్షణమే ప్రతులను దహనం చేస్తామని హెచ్చరించారు. ఆ మరుక్షణమే "రాష్ట్రవ్యాప్త మన్యం బంద్"కు పిలుపు ఇస్తామని శేషాద్రి స్పష్టం చేసారు.

**ఉద్యమ కార్యాచరణ..**

గురువారం అన్ని మండలాల తహసీల్దార్లకు వినతిపత్రాలు ఇవ్వనున్నామని, 8న నిరుద్యోగులు విద్యార్థులతో శాంతియుత నిరసన ర్యాలీ, బంద్ అనంతరం వివిధ స్థాయిల్లో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని నిర్వహిస్తామని కావున ముఖ్యమంత్రి చంద్రబాబు అరకు ఎన్నికల సభ లో ఇచ్చిన హామీని అమలు చేయాలని, ఉద్యోగ వివిధ కేటగిరీల పోస్టుల భర్తీలో స్థానిక ఆదివాసీ యువతకు నూరు శాతం భర్తీ చేయాలని ముఖి శేషాద్రి డిమాండ్ చేశారు.ఉద్యమ కార్య చరణను రాష్ట్ర వ్యాప్తంగా శీతంపేట నుంచి చింతూరు వరకూ ఆదివాసీలంతా విజయవంతం చేయాలని ముఖి శేషాద్రి పిలుపునిచ్చారు. ఈ 48 గంటలు దీక్ష ముగింపు సభలో జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం, జిల్లా కోశాధికారి వంతాలరామారావు, ఏపీసీపీఎస్ జిల్లా అధ్యక్షులు మాసాద ఈశ్వరరావు, ఆదివాసీ జేఏసి జిల్లా కన్వీనర్ రామారావు దొర, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు నర్స అప్పారావు, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, జే ఏసీ జిల్లా అధ్యక్షులు డి.ప్రభాకర్, గిరిజన ఉద్యోగుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు పలాసి కృష్ణారావు, ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయి ఫెడరేషన్ జిల్లా నాయకులు చిట్టపులి శ్రీనివాస్, సోమెలి సింహాచలం,గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భీమున్ రాంబాబు, రాష్ట్ర నాయకులు కీల్లు గంగన్న పడాల్,అమ్మ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు సోనాయి గంగరాజు, జేఏసి నాయకులు మర్రిచెట్టు పోతురాజు, బిజెపిలో మినుములు గోపాల కృష్ణ, ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంగన్ని ఆనంద్, పాంగి మత్స్య కొండబాబు, జీఏసీయు నాయకులు కిరసాని కిషోర్, మాధవ్, బీసిసై నాయకులు కిల్లో రాజన్, పల్లల ప్రసాద్, వండలం కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవ రత్న అవార్డు అందుకున్న కృష్ణకుమారి

డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 7, ప్రభాతవార్త



మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న మానవ హక్కుల నేర నిరోధక సంగం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారికు గురువారం న్యూఢిల్లీలో జాతీయ సేవ రత్న అవార్డును హెచ్ఆర్ఏసిఏ సభ్యుల చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు. ఈ అవార్డు రావడంతో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ భవాని, ఉపాధ్యాయులు, ప్రజా సంఘ నాయకులు, కుటుంబీకులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యలో వెనుకబడిన వారికి ప్రత్యేక శ్రద్ధ వహించాలి : ఎం.ఇ.ఓ.కె.వి.వి.సత్యనారాయణ దొర

రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త



విద్యలో వెనుకబడిన వారికి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి కె.వి.వి. సత్యనారాయణ దొర సూచించారు. గురువారం సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలను ఎం.ఇ.ఓ తనికీలను నిర్వహించారు. అకడమిక్ రిజిస్టర్, అడ్మిషన్ రిజిస్టర్, హెల్త్ రిజిస్టర్, అన్ని రికార్డులను తనిఖీలు చేశారు. అపార్‌లో 239 మంది విద్యార్థినులకు 200 మందికి పూర్తి అయ్యిందని హెచ్.యం.సుబ్రమణ్యేశ్వరి తెలిపారు.పదోతరగతి పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. స్యాంప్.2 పరీక్షలను పరిశీలించారు. 9 మంది సికెల్ సెల్ ఎనీమియా ట్రెడ్ వారికి మందులు అందుతున్నాయా అని అడిగి తెలుసుకొన్నారు.యం.ఇ.ఓ.కె.వి.వి.సత్యనారాయణ దొర, హెచ్.ఎం.సుబ్రమణ్యేశ్వరి, ఉపాధ్యాయులు వి.లక్ష్మీబాయి, కె.ఆర్.శాంతిపాప, యం.సత్యవతి, డి.ప్రవంతి, కె.గౌతమీదేవి, సి.హెచ్.నాగదేవి, కె.నూకరాజు, బి.ఫ్లారెన్స్ మణి, బి.రాణివిక్టోరియా, సి.హెచ్.లావణ్య, కె.వరలక్ష్మి, కె.భవాని, ఎం.ఎస్.భాస్కరరావు, పి.రాజ్యలక్ష్మి, అటెండర్ లక్ష్మి పాల్గొన్నారు.

## కూరగాయల పెంపకంలో మేలైన సాగు పద్ధతులపై అవగాహన

ముంచంగిపుట్టు నవంబర్ 7, ప్రభాతవార్త



కూరగాయల పెంపకంలోమేలైన సాగు పద్ధతులపై గురువారం మండలంలోని పెదగూడ పంచాయతీ గూడ మాలిపుట్టు గ్రామములో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం శ్రీనివాస్ బాబు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా చర్చించిన అంశాలు ఈ విధంగా ఉన్నాయి.కూరగాయ మొక్కలు నాటే ముందు లోతు దుక్కులు చేసుకోవాలని, వేప పిండి, పశువుల గత్తం సమ పాలల్లో కలిపి జల్లుకోవాలని, నారు పోసిన తరువాత బోదే సాల పద్ధతిలో నారు పొలంలో నాటుకోవాలని, కాయ తొలుచు పురుగు పంటకు శానిటేషన్ చేయాలని, రసం పీల్చు పురుగుల నివారణ కు పసుపు, నీలి రంగు జిగురు అట్టలు, ఎర పంటలు గా బంతి, ఆవాలు వేసుకోవాలని, పంట మార్పిడి చేసుకోవాలని, మరియు నాణ్యమైన విత్తనాలు ఎంచుకోవాలని, ఈ కార్యక్రమంలో ప్రధానంగా చర్చించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి విజయ లక్ష్మి, పాడేరు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ప్రదీప్, ఉద్యాన అధికారినిశరణ్య, మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస బాబు, తదితరులతోపాటు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నవజాత శిశువు రక్షణ బాధ్యత అందరి పైనా ఉంది : జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ

పాడేరు, నవంబర్7, ప్రభాతవార్త



నవ జాత శిశువు రక్షణ బాధ్యత అందరిపైనా ఉందని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఐసిడి ఎస్, వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా లీగల్ సెల్ అధారిటీ సంయుక్తంగా శిశు సంరక్షణపై గురువారం నిర్వహించిన అవగాహనా సదస్సుకు అయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన బిడ్డ సురక్షితంగా ఆరోగ్యంగా ఉండాలంటే తల్లి గర్భం దాల్చిన దగ్గర నుండి నెలనెలా వైద్య పరీక్షలు చేయించుకున వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని చెప్పారు. ఆసుపత్రి ప్రసవం తల్లిబిడ్డకు క్షేమమని అన్నారు. చిన్న పిల్లల్లో సహజంగా రోగ నిరోధక శక్తి తక్కుగా ఉంటుందని, నవ శిశు జన్మించిన దగ్గర నుండి ఆరు నెలల వరకు తల్లిపాలను పట్టించాలని అన్నారు. ఆరు నెలల తరువాత అదనపు పోషకాహారం బిడ్డకు అందించాలని పేర్కొన్నారు. ఆసుపత్రి ప్రసవాలు తల్లి బిడ్డకు రక్షణ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ మాట్లాడుతూ ఆసుపత్రి ప్రసవాలు పెరగాలని అన్నారు. ఆసుపత్రి ప్రసవాల వలన వైద్యుల పర్యవేక్షణలో సుఖ ప్రసవం జరిగి తల్లి బిడ్డ సురక్షితరంగా ఉంటారని చెప్పారు. వైద్యుల సూచనల మేరకు పుట్టిన బిడ్డకు వ్యాక్సినేషన్ (టీకాలు) వేయించాలని సూచించారు. గ్రామాల్లో వ్యాక్సినేషన్పై అవగాహన కల్పించాలని చెప్పారు. గర్భవతులు బర్త్ వెయింటింగ్ హాలులో రెండు వారాలు ఉండి ఆసుపత్రిలో ప్రసవం పొందాలన్నారు. ఆర్‌సిహెచ్ పోర్టల్లో గర్భవతులను సక్రమంగా నమోదు చేయడం లేదన్నారు. ఐసిడి ఎస్, వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో పని చేయాలని చెప్పారు. ప్రభుత్వ పథకాలు, జననీ సురక్ష వంటి పథకాల తల్లులకు వర్తింప చేయాలని పేర్కొన్నారు. ఐసిడి ఎస్ పథక సంచాలకులు సూర్యలక్ష్మి మాట్లాడుతూ పుట్టిన బిడ్డల్ని కని తలిదండ్రులకు ఇష్టం లేకపోతే ముళ్ల పొదలలోను, బయట విడిచి పెట్టి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఐసిడి ఎస్ ఆధ్వర్యంలో ఊయలలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. త్వరలో ఊయల ప్రొగ్రాం అమలు చేస్తున్నామన్నారు. బిడ్డలను సంరక్షిద్దామని పిలుపు నిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డా. విశ్వామిత్ర మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు తల్లిపాలు మాత్రమే పట్టాలన్నారు. డబ్బా పాలు, ఆవుపాలు వంటి పట్టకూడదన్నారు. ఈ సమావేశంలో సిడిపి ఓ ఝాన్సీ లక్ష్మి, సూపరిండెంట్ బలివాడ వేంకటేశ్వర రావు, డి ఎల్ ఎస్ ఎ సభ్యులు టి. ప్రసాదానాయుడు, మిషన్ వాత్సల్య ప్రొగ్రాం అధికారి ఎస్. అశోక్, ఒన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, పలువురు తల్లులు పాల్గొన్నారు.

## వివోఏల సమస్యలు పరిష్కరించాలి

### సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రెండవ రోజు నిరాహార దీక్ష చేపట్టిన మండల వివో ఏలు


ముంచంగిపుట్టు, నవంబర్ 7, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల వెలుగు వివో ఏలు తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం రెండవ రోజున నాలుగు రోడ్ల కూడలిలో నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. వివో ఏ లకు మూడు సంవత్సరాల కాల పరిమితి జీవనం తక్షణమే రద్దు చేయాలని, ఆరు నెలలకు చెందిన వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని, అక్రమ వేధింపులు, తొలగింపులను తక్షణమే ఆపాలని కోరుతూ పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు అధ్యక్షులు శంకర్రావు, ఉపాధ్యక్షులు భీమరాజు, గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొర్రా. త్రినాధ్, వెలుగు వివో లా సంఘం అధ్యక్షురాలు జ్యోతి కార్యదర్శి రాజారావు తోపాటు అధిక సంఖ్యలో మండలంలో గల వివోఏలు పాల్గొన్నారు.

## వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల నూతన సమన్వయకర్త విజయసాయి రెడ్డిని కలిసిన పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు,నవంబర్7,ప్రభాతవార్త



విశాఖపట్నం కేంద్రంగా ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల నూతన సమన్వయకర్త బివిజయసాయి రెడ్డి గురువారం సమావేశం నిర్వహించారు. పాడేరు మాజీ ఎమ్మెల్యే,వైసిపి రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హాజరయ్యారు. వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల నూతన సమన్వయకర్త విజయసాయి రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూల బొకే అందజేసి భాగ్యలక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతం గురించి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలకు కల్పించే భరోసా అంశాలపై ప్రత్యేకంగా చర్చించనట్టు భాగ్యలక్ష్మి తెలిపారు. ఎమ్మెల్యే డా.కుంభరవిబాబు, అరకు శాసన సభ్యులు రేగం మత్య లింగం, బిఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకువేలి జెడ్పీటీసీ శెట్టి రోషిణి, మాజీ జిసిసి ఛైర్పర్సన్ శోభా స్వాతీ రాణి, ఎస్.కోట బి.మాజీ ఎమ్మెల్యేశోభా హైమావతి పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు... వి(రే) రాజులు

### అర్ధరాత్రి సమయంలో సరిహద్దులు దాటుతున్న వైనం - చోద్యం చూస్తున్న అధికారులు -మాకు ఎదురులేదు... అంత మేమే. అంటున్న అక్రమార్కులు

ఎటపాక, నవంబర్ 7, ప్రభాతవార్త



దోచుకున్న వారికి దోచుకున్నంత అన్న చందంగా ఉంది మండలంలో ఇసుక పరిస్థితి.మండల పరిధిలోని రాయన పేట, గుండాల, పురుషోత్త పట్నం తదితర గ్రామాల్లో కొందరు అక్రమ మార్కులు అర్ధరాత్రి సమయంలో గుట్టు చప్పుడు కాకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తూ కాసులు దండుకుంటున్నారు. నిఘా వ్యవస్తను కూడా లెక్కచేయకుండా సరిహద్దులో ఉన్న భద్రాచలం ప్రాంతానికి రాత్రి సమయంలో ఇసుక రవాణా చేస్తున్నారు. రవాణా చేయడానికి ముందు రెండు బైక్‌లు ఎస్కార్ట్‌గా ఉంటూ వారు అందించిన సమాచారం మేరకు ట్రాక్టర్ లా ద్వారా అక్రమ ఇసుకను రవాణా చేస్తున్నారు అనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. అడ్డ దారిలో గమ్య స్థానానికి చేరి అక్కడ నిల్వ చేసి ఎక్కడ నుండి అధిక ధరకు ప్రక్కన ఉన్న భద్రాచలానికి రవాణా చేసి కాసులు జేబులు నింపుకుంటున్నారు. రోజు వారి ఆదాయం వేలల్లో ఉంటుంది అని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.నిఘా వ్యవస్థ వారిని నియంత్రించడం లో వైఫల్యం చెందడం తోనే అక్రమార్కులు రెచ్చిపోతున్నారు అన్న విమర్శలు కూడా వెల్లువెత్తున్నాయి.ఇసుక అక్రమార్కుల పై నిఘా వ్యవస్థ పటిష్ఠమైన చర్యలు తీసుకుంటే తప్ప అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేయవచ్చు అని పలువురు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.




## షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామకం చట్టం చేయాలి

### నవంబర్ 8 నుంచి 14 వరకు ప్రజా హెూరు -పెదపాడు, శీలంగొంది వంతెనలు నిర్మించాలి : సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అప్పలనరస

డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 7, ప్రభాతవార్త




షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామక చట్టం చేయాలని సిపిఎం అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పి అప్పలనరస డిమాండ్ చేశారు. స్థానిక మండల కేంద్రంలోని కమ్యూనిటీ భవనంలో గురువారం ఆ పార్టీ మండల మహాసభ జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మెగా డీఎస్సీ తోపాటు స్పెషల్ డిఎస్సి కలిపి నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ శాఖ ఉద్యోగాలు వంద శాతం రిజర్వేషన్ కల్పించిన జీవో నెంబర్ 3ను పునరుద్ధరిస్తానంటూ ఎన్నికల ముందు అరకులో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటివరకు ఎటువంటి ప్రకటన చేయలేదన్నారు. అధికారం చేపట్టి నాలుగైదు క్యాబినెట్ సమావేశాలు జరిగిన అందులో దీనిపై ఎటువంటి చర్చ కూడా జరపలేదని విమర్శించారు. రేపటి నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలలో షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామక చట్టంపై చర్చించి చట్టం చేసిన తర్వాత మెగా డీఎస్సీ, స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. పివిటిజి గిరిజనులకు మంజూరు చేసిన పీఎం జన్మన్ గృహ పథకంలో భాగంగా లబ్ధిదారులకు ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్ పై రాష్ట్రవ్యాప్తంగా రూ17400 కోట్లు భారాన్ని ప్రజలపై మోపారు అన్నారు.

**పెదపాడు శీలం ఉంది వంతెనలను వెంటనే నిర్మించాలి..**

మండలంలోని పెదపాడు, శీలం గొంది గడ్డల్లో వెంటనే వంతెనలు నిర్మించాలని చెప్పారు. శీలం గొంది వంతెన 2014లో కురిసిన హుదూద్ తుఫాన్‌కు కొట్టుకుపోయిన ఇప్పటికి ఎటువంటి పునర్నిర్మాణ పనులు చేపట్టలేదని చెప్పారు. పెదపాడు ప్రాంత గిరిజనులకు చాపరాయి జలపాతం గెడ్డ వద్ద వంతెన నిర్మించాలని వంతెన లేక ఆ ప్రాంత గిరిజనులు రవాణా సౌకర్యానికి వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. వచ్చేనెల 2 నుంచి 4 వరకు పాడేరులో సిపిఎం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని 2,3న ఆదివాసి గిరిజన సంప్రదాయ కళ నృత్యాలను ప్రదర్శించి 4న బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. దీనికి ముందు పార్టీ జెండాను మండల కార్యదర్శి ఎస్ బి పోతురాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అ పార్టీ నాయకులు పి సురేష్ కుమార్, టి.సూర్యనారాయణ, పి సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లూరి విగ్రహానికి వినతి

డుంబ్రిగుడ, నవంబర్ 7, ప్రభాతవార్త



మూడేళ్ల కాల పరిమితి ఉత్వర్వులను రద్దు చేయాలని కోరుతూ వీవోఏల రిలే దీక్ష రెండో రోజుకు చేరుకుంది. రిలే దీక్షలో భాగంగా మండల కేంద్రంలోని అల్లూరి విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్న వీవోఏలు ఇన్చార్జి తహసీల్దార్ ముజీబ్ వినతి పత్రాన్ని అందజేశారు. రిలే దీక్షలో గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర మద్దతుగా మాట్లాడారు. వెలుగులో పని చేస్తున్న వీవోఏల సమస్యలపై ఈనెల 11న జరిగే అసెంబ్లీ సమావేశాల్లో స్థానిక ఎమ్మెల్యేలు లేవనెత్తి సమస్య పరిష్కారమయ్యేలా చొరవ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు భాస్కరరావు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

## డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ

డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 7, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జమాల్ బాషా ఆకస్మిక తనిఖీ చేపట్టారు. పీహెచ్‌సీలో సందర్శించిన ఆయన రికార్డులను పరిశీలించారు. రోజు వారి రోగుల సందర్శనపై అడిగి తెలుసుకున్నారు. మందుల గదిని ఆయన పరిశీలించారు. పూర్తిస్థాయిలో మందులు ఉన్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బాలింతల వార్డుకెళ్లిన ఆయన వైద్యం అందుతున్న తీరును బాలింతలను అడిగి తెలుసుకున్నారు. నైట్ వాచ్మెన్, స్వీపర్, వైద్య సిబ్బంది ఉండేలా భవనాలను ఏర్పాటు చేయాలని వైద్యాధికారి రాంబాబు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వైద్యాధికారిణి అంభిక, వైద్య సిబ్బంది శౌరి, దీన, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిగా అంగన్వాడీలకు అందని బిల్లులపై బైఠాయింపు

రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త



రాజవొమ్మంగి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 101 అంగన్వాడీ వర్కర్లకు గత ఏడాది నవంబరు నుండి ఈ ఏడాది జూన్ వరకూ బిల్లులు అందలేదంటూ గురువారం రాజవొమ్మంగి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీలు ధర్నా,బైఠాయించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు కె.వెంకటలక్ష్మి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు ప్రాజెక్ట్ అధ్యక్షురాలు చిన్ని కుమారిలు మాట్లాడుతూ మండలంలోని రాజవొమ్మంగి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 101 అంగన్వాడి కేంద్రాలు ఉండగా వాటిలో 84మంది మెయిన్ వర్కర్లు, 17మంది మినీ వర్కర్లు,84 మంది హెల్పర్లుకు గత 8 నెలలుగా కూరగాయలు, గ్యాస్, రవాణా ఇతర బిల్లులు సుమారు రూ 6 లక్షలు వరకు రావాల్సి ఉందన్నారు. పీఎంఎస్ బివై, పీఎం జేజే బివై, వంటి బిల్లులు వేస్తామని బ్యాంక్ స్టేట్మెంట్లు కూడా తీసుకురమ్మని చెప్పి బిల్లులు నేటికీ పడలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అరకొర జీతాలతో కాలం వెళ్లదీస్తున్న అంగన్వాడీలు బిల్లులు రాకపోవడం తో అప్పులు చేసి పెట్టుబడి పెట్టి సెంటర్లను నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈనేపథ్యంలో తక్షణం అధికారులు స్పందించి బిల్లులు వచ్చేలా చర్యలు చేపట్టాలని లేకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.రూ.5.42 లక్షలు బడ్జెట్ వెనక్కి పోయిందని ఇది కేవలం స్థానిక ఐసిడిఎస్ అధికారుల నిర్లక్ష్యమని, వారం రోజుల్లో తమ బిల్లులు తమ ఖాతాలో జమ చేయకపోతే ఉద్య మం తీవ్రవతరం చేస్తామని హెచ్చరించారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక ఐసిడిఎస్ సిడిపిఓ దేవమణికి అందజేశారు. వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు రమణి, సుందరమ్మ, పొన్నాలు, సత్యవతి, రత్నకుమారి అంగన్వాడీలు పాల్గొన్నారు. ఈవిషయంపై సి.డి.పి.ఓను ప్రభాతవార్తకు ఫోన్‌లో వివరణ కోరగా బడ్జెట్ వచ్చిన వెంటనే తయారు చేసి నాకు అవివరాలను సీనియర్ అసిస్టెంట్ అందించక పోవడంవల్లే బిల్లుల జాప్యానికి కారణమని అన్నారు. నేను బిల్లులు తయారు చేసి సీడిపిఓకు ఇచ్చానని యు డి.సి సత్యకుమారి వివరణ ఇచ్చారు.

## పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్‌గా డా.తమర్భ నరసింగరావు నియామకం

పాడేరు,నవంబర్7, ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి (జిజిహెచ్) డిప్యూటీ సూపరింటెండెంట్ ఓబీజీ, గైనికాలజీ నిపుణులు ప్రొఫెసర్ డా.తమర్భ నరసింగరావును నియమిస్తూ అల్లూరి జిల్లా పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.పి. విశ్వామిత్ర గురువారం ఉత్తర్వులు జారీ చేసారు. పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్‌గా నియమితులైన డా.నరసింగరావు గైనిక్ విభాగంలో ప్రత్యేక నిపుణులు కావడంతో పాటు నూతనంగా పాడేరులో ప్రారంభం అయినా మెడికల్ కాలేజీ కూడా జిల్లా ఆస్పత్రికి అనుబంధం కావడంతో పాడేరు మెడికల్ కాలేజీ పర్యవేక్షణలో ఉంటుంది.అలాగే అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా డా.దౌరుల ఎర్రయ్యను కూడా నియమితులయ్యారు.

## గురుకుల కళాశాలలో అక్రమంగా బియ్యం నిల్వపై అధికారులు విచారణ

రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త



గత నెల 24న రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో అక్రమంగా 1700 కిలోలు బియ్యం నిల్వపై ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ అయిన విషయం తెలిసిందే. ఈ బియ్యం నిల్వపై సంగ్రావిచారణాధికారిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ.జాన్ రాజు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కె.సింహాచలం నియమించారు. గురువారం ఇ.జాన్ రాజు, గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ ఏ.విజయశాంతి, సహాయ గిరిజన సంక్షేమ అధికారి కృష్ణ మోహన్ లు వేర్వేరుగా విచారణలు నిర్వహించారు. ఈ అక్రమ బియ్యం విషయాన్ని వెలుగులోకి తెచ్చిన ఎంపిపి గోము వెంకటలక్ష్మిని వివరాలు అడిగి నమోదు చేసుకున్నారు. సస్పెన్షన్ అయిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు నుండి వేర్వేరుగా విచారణను చేశారు. విచారణ వివరాలను పి.ఓకు అందజేస్తామని జాన్ రాజు అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి, సహాయ గిరిజన సంక్షేమ అధికారి కృష్ణ మోహన్, గురుకుల సెల్ సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర కుమార్, ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం జీరో అవర్‌లో సభ్యులు అడిగిన సమస్యలకు పరిష్కార మార్గం చేపట్టండి

### నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ నందు సెప్టెంబర్ 24 నుండి 26 వరకు నిర్వహించిన జీవీఎంసీ సర్వసభ్య (సాధారణ) సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలకు/అభ్యంతరాలకు పరిష్కార మార్గం చేపట్టాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ను ఆదేశించారు. గురువారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో జీవీఎంసీ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులతో గత సర్వసభ్య సమావేశం పై సభ్యుల అడిగిన సమస్యల పరిష్కార చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ గత కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు లేవనెత్తిన అభ్యంతరాలు, సమస్యలు మొదలైన వాటిపై జివిఎంసి తీసుకున్న చర్యలపై ఈ సమీక్షలో ఆరా తీశారు. కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు ప్రజా సమస్యలపై, ప్రజల కు కల్పించవలసిన సదుపాయాలు, సంక్షేమ పథకాలు, నగర అభివృద్ధి కొరకు సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరుతున్నందున ఆయా సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత జీవీఎంసీపై ఉందని మేయర్ అధికారులకు తెలిపారు. డిసెంబర్ మొదటి వారంలో కౌన్సిల్ సమావేశం నిర్వహణ ఉంటుందని గత కౌన్సిల్లో సభ్యులు అడిగిన ప్రతి సమస్యను వచ్చే కౌన్సిల్ సమావేశానికి ముందే పరిష్కరించి కౌన్సిల్ సభ్యులకు తెలియపరచాలన్నారు. అలాగే డిసెంబర్ లో నిర్వహించబోయే సాధారణ సమావేశానికి ముందుగా '0' అవర్ సమస్యలపై చేపట్టిన పరిష్కార చర్యలపై మరో సమీక్షా సమావేశం నిర్వహిస్తామని మేయర్ కమిషనర్ కు వివరించారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ గత జీవీఎంసీ సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన ప్రతి సమస్యకు సమాధానము లేదా పరిష్కార మార్గం అధికారులు సిద్ధం చేసి ఉన్నారని, సభ్యులు సూచించిన సమస్యలు, అభ్యంతరాలను తప్పనిసరిగా పరిష్కరించి వారికి సంబంధిత సమాధానాలు మీ ద్వారా వచ్చే సమీక్షా సమావేశంలో పూర్తి వివరాలుతో తెలియజేస్తామని కమిషనర్ మేయర్ కు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డివి రమణమూర్తి ఆర్ సోమన్నారాయణ ఎస్ఎస్ వర్మ, కార్యదర్శి బివి రమణ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి వాసుదేవ రెడ్డి, ఫైనాన్సు అడ్వైజర్ మల్లికాంబ, డిటిహెచ్ ఎం.దామోదర్ రావు, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ శ్రీనివాస్, పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ట్రూ ఆప్ చార్జీల ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి

### పిసిసి ప్రధాన కార్యదర్శి మూల వెంకటరావు

మాధవధార, నవంబర్ 7, ప్రభాతవార్త



రాష్ట్రంలో ట్రూ ఆఫ్ చార్జీల పేరిట 18 వేల కోట్లకు పైగా భారాన్ని విద్యుత్ వినియోగదారులపై మోపడం దారుణమని పిసిసి ప్రధాన కార్యదర్శి ఓబిసి కాంగ్రెస్ డిపార్ట్మెంట్ ఇన్చార్జి మూల వెంకట్రావు ఆక్షేపించారు. ఈ మేరకు విశాఖ ఏపీ ఈపీడీసీఎల్ సీఎండికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. రామారావు తదితర నాయకులతో కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి ఏ పార్టీ వచ్చినా విద్యుత్ వినియోగదారులపై భారం తప్పడం లేదని, ఇబ్బడి ముబ్బడిగా విద్యుత్ చార్జీలు పెంచి పేద సామాన్య ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నారని విమర్శించారు. చార్జీలు పెంచబోమంటూ ఎన్నికల సమయంలో హామిలిచ్చి అందుకు బిన్నంగా ప్రజలపై భారాలు చేస్తున్నారని మండిపడ్డారు. అధిక ధరలు ఒక వైపు, ఆదాయాలు తరిగి పోయి మరోవైపు ప్రజలు సతమతమవుతున్నారన్నారు. ఇలాంటి సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎపిపిసిఏ పేరుతో 12 వేల కోట్లు, ఇటివల 6 వేల కోట్లు వెరసి18 వేల కోట్ల భారం వేస్తున్నారని విమర్శించారు. తాజా ప్రతిపాదనలో విద్యుత్ యూనిట్ గరిష్టంగా రూ.2 ఆదనంగా వడ్డిస్తున్నారని, ఇది 130 శాతం అధికమని వెల్లడించారు. ఇంత మొత్తం భారం ఎందుకు వేస్తున్నారో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, దీనిపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత,ప్రస్తుత ప్రభుత్వాలు చేసిన తప్పులకు ప్రజలు భారాలు మోయాల్సిరావడం అసంబద్ధం, మోసపూరితమైన చర్యలని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి ట్రూ అప్ విధానాన్ని రద్దు చేసి 18 వేల కోట్లు భారాన్నుంచి ప్రజలను విముక్తి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ తరపున డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు.

## అర్హులకు టిడ్కో ఇల్లు మంజూరు చేయాలి



గాజువాక,నవంబర్7,ప్రభాతవార్త

అర్హులైన వారికి ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇండ్లను మంజూరు చేయాలని పశ్చిమ నియోజక వర్గం ప్రధాన కార్యదర్శి కె.సత్యాంజనేయ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఇల్లు,స్థలంలేని పేదవా రికి ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీసిపిఐ పశ్చిమ నియోజక వర్గం కార్యదర్శి కాండ్రేగుల సత్యాంజనేయ కరపత్రాన్ని ఆవిష్క రించారు. గురువారం మల్కాపురం గ్రామమండలిలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లా డుతూ గత వైసిపి ప్రభుత్వంలో అర్హులులైన లబ్ధిదారులను తొలగించారని, వారిని టిడిపి ప్రభుత్వం గుర్తించి తిట్కో ఇల్లులు ఇవ్వాలని, పట్టణ ప్రాంతాల్లో స్థలము లేని వారి పేద వాళ్లకు రెండు సెంట్లు స్థలము ఇచ్చి ప్రభుత్వ వారే ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరారు. గ్రామాలలో ఉన్న వాళ్లకి మూడు సెంట్లు స్థలము ఇవ్వాలని, ఇల్లు స్కీముకు రూ.5 లక్షల అర్హులైన పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ నెల 18తేదీన అన్ని సచివాలయాల కేంద్రాలకు లబ్ధిదారులను ఎంపిక చేసే అర్జీలను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సచివాలయ కార్యదర్శులకు ఇస్తామని అన్నారు. సిపిఐ నాయకులు పశ్చిమ నియోజకవర్గం సహాయ కార్యదర్శి గుడాల రాంబాబు, కామేశ్వరరావు,కె కనకరాజు, సురేష్, వెంకట్ అప్పారావు పాల్గొన్నారు.

## నైట్ షెల్టర్, సచివాలయాలను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



(విశాఖపట్నం - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఉన్న రాత్రి బస కేంద్రాలను నిరాశ్రయులకు ఇబ్బంది కలుగకుండా, వారికి అన్ని సదుపాయాలు ను కల్పిస్తూ నిర్వహించాలని నిర్వాహ కులకు జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశించారు. గురువారం ఆయన జోన్-4 పరిధిలోగల టి ఎస్ ఆర్ కాంప్లెక్స్ మెదటి, రెండవ అంతస్తులో నున్నరెండు సచివాలయ కేంద్రాలను, నైట్ షెల్టర్ ను అధికారులతో కలిసి పరిశీలన చేశారు. ఈ పరిశీలనలో ముందుగా కమిషనర్ టి.ఎస్.ఆర్ కాంప్లెక్స్ మొదట అంతస్థులో ఉన్న 214 మరియు 230 గల సచివాలయ కేంద్రాలను పరిశీలించి అందులో సిబ్బంది పనితీరును, ఒక రోజులో ఎంతమంది ప్రజలు సర్వీసులు సచివాలయంలో పొందుతున్నారు అనే అంశాలపై ఆరా తీసి విషయాలను తెలుసుకుని, ప్రజలకు సేవలు అందించడంలో చిత్తశుద్ధితో వార్డు కార్యదర్శులు విధులు నిర్వహించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సేవలను అందించాలని వార్డు కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం టి.ఎస్.ఆర్ కాంప్లెక్స్ రెండవ అంతస్థులో జీవీఎంసీ- ఏ.యూ.టీ.డి స్వచ్ఛంద సంస్థ "ఆశ్రయ" అనే పేరుతో నిర్వహిస్తున్న నిరాశ్రయుల ఆశ్రయ కేంద్రాన్ని (నైట్ షెల్టర్)ను పరిశీలించి అందులో ఆశ్రయం పొందుతున్న నిరాశ్రయ మహిళలను, పురుషులను పరిశీలించి, ఎంతమంది ఆశ్రయం పొందుతున్నారని ఆరా తీయగా మహిళలు 28, పురుషులు 58 మంది మెత్తం 86 మంది ఈ ఆశ్రయ కేంద్రంలో ఉన్నారని, మంచినీటి సదుపాయం కొరకు ప్రత్యేకంగా ఒక డ్రమ్ము నీటి కుళాయిని ఈ ఆశ్రయ కేంద్రానికి మంజూరు చేయాలని కోరుతూ నిర్వాహకులు ప్రధాన వాసు కమిషనర్ కు తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ షెల్టర్ నందు ఆశ్రయం పొందుతున్న నిరాశ్రయులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. నైట్ షెల్టర్‌కు వస్తున్న నిరాశ్రయులకు మంచి సేవలు అందించి, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఈ షెల్టర్ ను నిర్వహించాలని షెల్టర్ నిర్వాహకులకు ప్రధాన వాసు కు కమిషనర్ ఆదేశించారు. ఈ ఆశ్రయ కేంద్రంలో కావాల్సిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ పి.వి.వి.సత్యనారాయణ రాజుకు కమిషనర్ ఆదేశించారు. జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాస్ ప్రసాద్, యూ సి డి- పిడి ఎలిజి ఫణి రామ్, ఏసిపి రూప్సీ లక్ష్మి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాస్టర్ పార్వతీకుమార్ 80వ జయంతి ఉత్సవాలు

మాధవధార, నవంబర్ 7, ప్రభాతవార్త



సమాజానికి ఎవరికి చేతనైన రీతిలో సేవచేయడమనేది మహోద్యాగమని, తద్వారా ఆత్మ సంతృప్తి లభించడంతో పాటు సంఘ శ్రేయస్సుకు మనం తోడ్పడిన వారమౌతామని ధనిష్ఠా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కంభంపాటి చంద్రశేఖర గురుప్రసాద్ అన్నారు. గురువారం తాటిచెట్లపాలెం లో గల మాస్టర్ ఇ. కె సంస్కృతి సదనంలో జగద్గురు పీఠం నిర్వహించిన మాస్టర్ కె.పార్వతీకుమార్ 80వ జయంతి ఉత్సవ సభలో ఆయన ప్రసంగించారు. దేశ,విదేశాలలో పార్వతీ కుమార్ చేసిన నిస్వార్థసేవలు ఆదర్శనీయమైనవి అని ఆయన చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన జగద్గురుపీఠం డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ మాట్లాడుతూ కర్మ,జ్ఞాన, యోగ మార్గాల సమన్వయ స్వరూపమే పార్వతీకుమార్ అని ఆయన కొనియాడారు.ఆయన బోధనలు, రచనలు అనుసరణీయాలని ఆయన పేర్కొన్నారు.సభలో సత్సంగ్ ఆఫ్ గుడ్ విల్ కార్యదర్శి బి.రామకృష్ణరాజు మాట్లాడుతూ త్యాగ నిరతికి మాస్టర్ ఇ.కె సేవా తత్పరతకు పార్వతీకుమార్ తార్కాణమన్నారు. పార్వతీకుమార్ 80 వ జయంతి సందర్భంగా బాలవికాస్ చిన్నారులకు యూనిఫార్మను, వృత్తివిద్యలో ఉత్తీర్ణులైన 38 మంది మహిళలకు సర్టిఫికెట్లను, కొందరికి కుట్టు మిషన్లను అతిథులు అందించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు సంస్థ డైరెక్టర్ బి.ఈశ్వరి, దాట్ల రాధ,హెూమియో సేవకులు యస్.వి. సత్యనారాయణ, డి. కృష్ణవర్మ సహకరించారని తెలిపారు.

## నేడు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆనందపురం, నవంబర్ 7, ప్రభాతవార్త

ఆనందపురం 33/11 కేవి సబ్ స్టేషన్లో శుక్రవారం మెయింటెనెన్స్ చేయనుండడం వలన, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని జోన్-3 ఈఈ పోలాకి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆ కారణంగా పెద్దిపాలెం, పొడుగుపాలెం చందక, గొట్టిపల్లి వెంకటాపురం, కుసులువాడ, బి.పి కల్లాలు, దుక్కవాని పాలెం, ఆనందపురం, వేములవలస, పాలవలస,బాకూరుపాలెం తర్లువాడ, ఎల్ వి పాలెం, గుడిలోవ,బోని తదితర ప్రాంతాలలో గల గృహ, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు.

## ఉద్యమాలకు ఊపిరి పోసిన రమేష్

ఆనందపురం,నవంబర్ 7, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలో ప్రజా ఉద్యమాలకు కామ్రేడ్ రమేష్ ఊపిరి పోశారని సిఐటియు భీమిలి జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి చెప్పారు. మండలంలోని బొడ్డపాలెం సిఐటియు ఆఫీసు వద్ద గురువారం కామ్రేడ్ రమేష్ ఏడవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ రమేష్ ఈ ప్రాంతంలో ఎన్నో ప్రజా ఉద్యమాలు నిర్మించారని ముఖ్యంగా చిట్టివలస జూట్ మిల్ విషయంలో ఎన్నో కార్మిక ఉద్యమాలు నిర్మించారని ఎంతోమంది కార్యకర్తలను తయారు చేశారని చెప్పారు. ఆయన మరణించి నేటికి ఏడేళ్ళు కావస్తున్నా కార్మిక గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన మృతి ఉద్యమాలకు ఈ ప్రాంతానికి తీరనిలోటని చెప్పారు. జోన్ కమిటీ నాయకులు కే. నాగరాణి, ఎస్. అప్పలనాయుడు, కృష్ణాచార్య, దల్లి రాంబాబు యుఆర్ ఎస్ నాయుడు, బి లక్ష్మణరావు పాల్గొన్నారు.

## ఏపి సివిల్ సర్వీస్ టెన్నిస్ టీంలో వీఎంఆర్డీఏ జేసి రమేష్



(విశాఖపట్నం - ప్రభాతవార్త)

ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టెన్నిస్ టీం టోర్నమెంట్‌లో ఏపి బృందంలో వీఎంఆర్డీఏ జాయింట్ కమీషనర్‌కి చోటు లభించింది. మరి కొన్ని రోజుల్లో జరిగే ఈ టోర్నమెంట్‌కు సన్నద్ధమవుతున్నట్టు తెలిపారు.

## విభాగాల వారీగా సమీక్ష నిర్వహించిన విఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమీషనర్

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

విఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమీషనర్ కెఎస్ విశ్వనాధన్ గురువారం జోన్ల వారీగా సమీక్షా సమావేశం నిర్వహించారు..ఈ సమావేశంలో హెల్త్ అరేనా, సెంట్రల్ పార్క్, సీ హ్యారియర్, చిల్డ్రన్ అరేన నిర్వహణ పనులను సమీక్షించి సాధ్యమైనంత త్వరగా మరమ్మత్తు పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా చీమలాపల్లి, ఎండాడ కన్వెన్షన్ సెంటర్ల పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రధాన ఇంజినీర్ భవానీ శంకర్, కార్యనిర్వాహక ఇంజినీర్లు ఎస్వీఎస్ఎన్ రాజు, రామరాజు, సుధీర్, ఉపకార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితి కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక

ఆనందపురం నవంబర్ 7, ప్రభాతవార్త



ఆనందపురం మండలం పంచాయితి కార్యదర్శుల నూతన కార్య వర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. ఆనందపురం మండలం పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా ఏఆర్‌కే నాయుడు, ఉపాధ్యక్షురాలుగా కే.భాగ్యలక్ష్మి, జనరల్ సెక్రటరీగా ఎ.ధనుంజయ, జాయింట్ సెక్రటరీ1గా షేక్ మౌలాలి, జాయింట్ సెక్రటరీ-2గా వి.ప్రసాద్, కోశాధికారిగా జివివి శ్రీరామ మూర్తి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్‌గా పి.దుర్గాదేవి, కే.చలపతి రావు,కుమారి, విజయలక్ష్మి, సునీత, అనురాధ, సౌజన్యలను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## పంచాయితీ సమస్యల పరిష్కారానికి ఉప ముఖ్య మంత్రి హామీ



ఆనందపురం నవంబర్ 7, ప్రభాతవార్త

పంచాయితీల సమస్యలను పరిష్కరించి ఆర్థికంగా బలోపేతం చేయాలని చేసిన విన్నపానికి ఉప ముఖ్య మంత్రి, పంచాయితీ రాజ్ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారని రాష్ట్ర సర్పంచ్ సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి తెలిపారు. ఆమె గురువారం మాట్లాడుతూ సర్పంచ్‌లతో పవన్ కళ్యాణ్ నిర్వహించిన సమావేశంలో సర్పంచ్ లకు గౌరవం కలిగే విధంగా రాజ్యాంగంలోని విధులు, భాద్యతలను అప్పగించాలని కోరగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు చెప్పారు. రాజధానిలో రాష్ట్ర పంచాయితి సర్పంచ్‌ల సంఘం భవన నిర్మాణానికి రెండు ఎకరాల స్థలం కేటాయించాలని కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పినట్టు వివరించారు. డిప్యూటీ సీఎం పవన్‌ని కలిసిన వారిలో రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షుడు వానపల్లి ముత్యాల రావు ఉన్నారు.

## నర్సీపట్నం సిఐటీయు కార్యాలయంలో కామ్రేడ్ రమేష్ వర్ధంతి



నర్సీపట్నం, నవంబర్ 7,ప్రభాతవార్త

నర్సీపట్నం సీఐటీయూ కార్యాలయంలో గురువారం సీఐటీయూ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి ఎస్. రమేష్ 7వ వర్ధంతి సభ సిఐటీయు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు అధ్యక్షతన జరిగింది. ముందుగా రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం సిఐటియు కార్యదర్శివర్గ సభ్యులు వివి.శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల్యంలో కళాకారుడుగా, విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ నాయుకుడుగా పని చేసి విశాఖపట్నం కృష్ణా కళాశాలలో విద్యార్థి సంఘాల ఎన్నికలలో రెండు దఫాలు ప్రెసిడెంట్గా ఎస్ఎస్ఐఐ సంఘం నుండి ఎన్నికై విద్యార్థుల సమస్యలపై పని చేసారన్నారు. అనంతరం సిఐటియు నాయకుడు ముఠా, బిల్డింగ్, అంగన్వాడీ, ఆశా, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఇతర అనేక ప్రజా సమస్యలపై పని చేశారని చెప్పారు. చివర వరకు ప్రజల కోసం పని చేసిన ధన్యజీవి కామ్రేడ్ రమేష్ అన్నారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.త్రిమూర్తులరెడ్డి, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు ఎల్. గౌరి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎలసీ డివిజన్ నాయకులు యూనియన్ నాయుకులు పడాల్, ఐద్యా జిల్లా ట్రెజరర్ కెవి. సూర్యప్రభ, సిఐటియు నర్సీపట్నం మండలం కార్యదర్శి కె.ప్రసన్న, అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షులు రుత్తల రమణమ్మ, సామ్రాజ్యం, కృష్ణవేణి, పర్వీన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామకృష్ణ, ముఠా కార్మిక సంఘం నాయకులు కె. నానాజీ పాల్గొన్నారు.

## నేడు ముంచంగి పుట్టు మండల కేంద్రంలో వైఎస్సార్సీపి ఆత్మీయ సమ్మేళన సభ

### హాజరుకానున్న అరకు పాడేరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎంపీ, ఎమ్మెల్యేలు, ఉమ్మడి జిల్లాల పరిషత్ చైర్పర్సన్, శాసనమండలి సభ్యులు

ముంచంగిపుట్టు, నవంబర్ 7, ప్రభాతవార్త



ఈనెల 8వ తేదీ శుక్రవారం మండల కేంద్రంలో వైఎస్సార్సీపి ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించనున్నట్లు ముంచంగిపుట్టు మండల వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు గురువారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ సభా కార్యక్రమానికి అరకు నియోజకవర్గ ఎంపీ గుమ్మ తనుజారని, అరకు పాడేరు శాసనసభ్యులు, రేగం మత్స్యలింగం, మత్స్యరాస విశ్వేశ్వర రాజు, శాసనమండలి సభ్యులు కుంభ. రవిబాబు, ఉమ్మడి జిల్లాల విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మిలు హాజరవుతారని కనుక మండలంలో గల ఎంపిపి, వైస్ ఎంపిపిలు మండలంలో గల 23 పంచాయతీల మండల వైఎస్ఆర్సిపి సర్పంచులు ఎంపీటీసీలు, సీనియర్ నేతలు, కార్యకర్తలు అభిమానులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని సభను విజయవంతం చేసేందుకు అందరు కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు కోరారు.

## దారి దోపిడీ దొంగలు అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

దారి కాచి దోపిడీలకు పాల్పడిన నలుగురు నేరస్తులను ఆరిలోవ పోలీసులు అరెస్ట్ చేసారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఈ నెల 5వ తేదీ రాత్రి సుమారు 11.00 గంటల సమయంలో లారీలో మాంగనీస్ లోడును వేసుకొని రెల్లి రాంబాబు తొండ్రన్కి కృష్ణ అనే క్లీనర్ తో బయలుదేరారు .. అలాగే వారితో పాటుగా మరొక లారీలో రెల్లి అప్పలనాయుడు క్లీనర్ చందు తో కలసి వారి వెనుక వెళ్తున్నారు. హనుమంతవాక జంక్షన్ దగ్గరలో జాతీయ రహదారికి ఆనుకొని వున్నవిమ్స్ హాస్పిటల్ గేటు దగ్గరలోకి వచ్చేసరికి ఒక స్కూటీ పై ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి లారీ ని మొదటి లారీని ఆపారు .. ఇంతలో మరో ఇద్దరు అక్కడకు చేరుకోని నలుగురూ కలసి డ్రైవర్ , క్లీనర్ ను లారీ నుండి క్రిందకు లాగి డబ్బులు ఇవ్వమని బెదిరించి చేతులతో ముఖంపై కొట్టారు. . ఇంతలో వెనుకగా వస్తున్న లారీ డ్రైవర్ రెల్లి అప్పలనాయుడు అది చూసి వారి వద్దకు రాగా అతనినిపై కూడా దాడి చేసారు . సెల్ ఫోన్లు, నగదు రూ. 450 లు లాగుకొని పరారైయ్యారు .. బైదుని ఫిర్యాదు మేరకు ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం దారి కాచి దోపిడీకి పాల్పడిన కడుపూట్ల సందీప్ ,అంగటి సాయి,చేతల రాము ,ధర్మాల రాము లను నేరస్తులుగా గుర్తించి వారిని అరెస్ట్ చేసారు. అనంతరం వారి నుండి చోరీ సొత్తును స్వాధీనం చేసుకొన్నారు.

## కార్యకర్తలే టీడీపీ బలం : పెబ్బిలి రవికుమార్

విశాఖపట్నం, నవంబర్ 7 ప్రభాతవార్త



కార్య కర్తలే టీడీపీ బలం అని బీసీ సమైక్య సంఘం అధ్యక్షుడు, అఖిల గాండ్ల తెలుకుల ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ పెబ్బిలి రవి కుమార్ అన్నారు. గాజువాక నియోజక వర్గం పరిధి 87వ వార్డు వడ్ల పూడి బీసీ కాలనీ తో పాటు నగరంలో పలు వార్డుల్లో గురువారం జరిగిన టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంకి విశేష స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో మొత్తం 600 మంది వరకు కార్యకర్తలు టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. పెబ్బిలీ రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు తదితరులు విచ్చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు రూ. వంద సభ్యత్వ నమోదు రుసుం చెల్లించడం ద్వారా రూ.ఐదు లక్షల మేరకు ప్రమాద బీమా సదుపాయం పొందవచ్చు అని గుర్తు చేశారు. కార్యకర్తలు అందరూ టీడీపీ సభ్యత్వ నమోదు ద్వారా లభించే ప్రయోజనాలు ఇతరులకు వివరించాలి అని కోరారు. గాజువాక సహా, విశాఖలోని అన్ని ప్రాంతాల్లో జరిగే టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయ వంతం చేయాలి అని పిలుపు ఇచ్చారు. గత సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమి అధికారంలోకి రావడానికి కార్యకర్తలు చేసిన కృషి కారణం అని కొనియాడారు. కార్యకర్తలకు టీడీపీ అధిష్ఠాన వర్గం అండగా నిలుస్తుంది అని గుర్తు చేశారు. అనంతరం ఆయన సభ్యత్వ యాప్ గురించి కూడా సోదాహరణంగా కార్యకర్తలకు వివరించారు. ఈ సభ్యత్వ కార్యక్రమం విజయవంతం చేసిన వారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకుడు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ దువ్వరపు రామారావు, కార్పొరేటర్ బోండా జగన్, టీడీపీ నేతలు, కార్యకర్తలు,బిసి నేతలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచిత గ్యాస్ సిలిండర్ సబ్సిడీ

### గ్యాస్ బుకింగ్‌కు ఆందోళన వద్దు -ఈ-కేవైసి సేవలు పూర్తిగా ఉచితం -ఖాళీ సిలిండర్ ఉంటేనే గ్యాస్ బుక్ చేయాలి - ఈ ఆర్థిక సంవత్సరంలో మార్చ్ 31 2025 వరకు బుకింగ్‌కు అవకాశం -గ్యాస్ డెలివరీ సమయంలో అదనపు ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు : జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్



విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

అర్హులైన ప్రతి ఒక్కరికి దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సబ్సిడీ అమౌంట్ అందించబడునని జాయింట్ కలెక్టర్ కే మయూర్ అశోక్ పేర్కొన్నారు. గ్యాస్ సబ్సిడీపై ప్రజలు ఆందోళన చెందవద్దని, ఈ కేవైసీ చేయడం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో దీపం పథకం పై జాయింట్ కలెక్టర్ పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో దీపం పథకం కింద అర్హులకు ఒక ఏడాదిలో 3 గ్యాస్ సిలిండర్లు పారదర్శకంగా, ఉచితంగా అందించబడునని తెలియజేశారు. ఈ పథకం క్రింద అర్హులను గుర్తించుటకు ఆధార్ నెంబరు, రేషన్ / బియ్యం కార్డు నెంబరు, ఆధార్ నెంబరు తో లింకు చేయబడిన బ్యాంకు ఖాతా (ఎకౌంటు) నెంబరు, గ్యాస్ కనెక్షన్ నెంబరు మొదలగు వ్యక్తిగత సమాచారంలు తప్పక కలిగి ఉండాలన్నారు. కొంతమంది వినియోగదారులు ఆధార్ కార్డు, బియ్యం కార్డు, గ్యాస్ కనెక్షన్ కలిగి ఉన్నప్పటికీ, ఆధార్ లింక్ చేయబడిన బ్యాంక్ ఖాతాను కలిగి ఉండకపోవడం, మరి కొందరు ఆధార్ కార్డు, ఆధార్ లింక్డ్ బ్యాంక్ ఖాతా, గ్యాస్ కనెక్షన్ కలిగి ఉన్నప్పటికీ బియ్యం కార్డు లేక పోవడం వలన లబ్ధి చేకూరదని తెలిపారు. ఈ పథకం అమలులో లబ్ధిదారులు గ్యాస్ డీలర్ వద్ద లేదా గ్యాస్ డెలివరీ సమయంలో డెలివరీ బాయ్ ద్వారా కూడా ఈ-కేవైసి చేసుకోవచ్చునని అన్నారు. ఈ-కేవైసి అంటే రైస్ కార్డు, లబ్ధిదారుని ఆధారు కార్డును సంబదిత గ్యాస్ కనెక్షన్ తో అనుసంధానం చెయ్యటమని చెప్పారు. లబ్ధిదారులు తమ వివరాలు లేకపోతే ఆయా సంస్థలు, శాఖల నుంచి పొంది నమోదు చేసుకొని ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందవచ్చని ఆయన వివరించారు. ఈ-కేవైసి ఉచితముగా చేయబడునని ఎటువంటి చెల్లింపులు అవసరం లేదన్నారు. ఈ పథకం క్రింద ప్రయోజనం పొందకోరు లబ్ధిదారులు ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ ద్వారా రిజిస్టర్డ్ గ్యాస్ ఏజెన్సీతో గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేసుకొని, నిర్ణీత గ్యాస్ ధర యదావిధిగా సంబధిత గ్యాస్ ఏజెన్సీ వారికి చెల్లించాలని, లబ్ధిదారుని వద్ద ఉన్న ఖాళీ సిలెండర్ ను గ్యాస్ డెలివరీ బాయ్ కు అందజేయాలని పేర్కొన్నారు. గ్యాస్ ఏజెన్సీతో బుక్ చేసుకున్న తర్వాత, లబ్దిదారుడు ఉచిత గ్యాస్ సిలిండర్కు అర్హుడని ఒక %హామీ% సందేశాన్ని లబ్దిదారుని మొబైల్ కు రావడం జరుగుతుందని, లబ్ధిదారుడు ఇదివరలో గ్యాస్ ఏజెన్సీకి చెల్లించిన మొత్తము పైకం, పట్టణ ప్రాంతాల్లో ఒక(01) రోజు తర్వాత, గ్రామీణ ప్రాంతాల్లో రెండు (02) రోజుల తర్వాత లబ్దిదారుడు చెల్లించిన గ్యాస్ ఖర్చు మొత్తం లబ్దిదారుడి ఆధార్ లింక్ చేయబడిన బ్యాంక్ ఖాతాకు జమ చేయబడుతుందని వివరించారు. మొదటిసారి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందేందుకు లబ్ధిదారులు అక్టోబర్ 29 నుండి 2025 మార్చి 31వ తేదీ వరకు గ్యాస్ ఏజెన్సీ వద్ద బుకింగ్ చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఐదు నెలల సుదీర్ఘ సమయం ఇవ్వడం జరిగిందని, కావున ఎవరూ గ్యాస్ బుకింగ్‌కు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. వచ్చే ఏడాది ఆర్థిక సంవత్సరంలో మూడు (03) సిలిండర్లు ఉచితంగా నాలుగు నెలలకు ఒకసారి 1. ఏప్రిల్ నుండి జూలై వరకు మొదట సిలిండర్ 2. ఆగస్ట్ నుండి నవంబర్ మధ్య రెండవది 3. డిసెంబర్ నుండి మార్చి వరకు మూడవ సిలిండర్ ఉచితంగా అందజేయబడునని తెలిపారు. ఈ పథకం పొందుటలో ఏవైనా ఇబ్బందులు తలెత్తినచో ఎటువంటి ఆందోళన చెందకుండా 1967 అనే టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని, అదేవిదంగా ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయము నందు జరుగు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వార, స్థానిక సచివాలయంలో గాని ఫిర్యాదు చెయ్యవచ్చునని అన్నారు. అదేవిధంగా గ్యాస్ డెలివరీ సమయంలో ఎవరైనా అదనపు ఛార్జీలు వసూలు చేస్తే పిర్యాదు చేయాలని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు అన్ని కేటగిరీలలో 93784 మంది గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకున్నారని, 54011 మందికి డెలివరీ జరిగిందని, వాటిలో అర్హులైన 37385 మందికి 3 కోట్ల రూపాయలు దీపం పథకం కింద లబ్ధి చేకూరుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆర్థికంగా మేలు చేయుటకు ఉద్దేశించిన ఈ ఫదకం, లబ్ధిదారులు వినియోగించుకొని ఎటువంటి అవకతవకలకు గాని, బ్లాక్ మార్కెట్‌లో అమ్ముటకు గాని పాల్పడరాదని జిల్లాలోని లబ్ధి దారులు అందరుకు విజ్ఞప్తి చేశారు. ఈ పత్రికా సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వి.భాస్కరరావు పాల్గొన్నారు.

## గ్యాస్ విస్తరణకు వ్యతిరేకంగా సముద్రంలో పడవల ర్యాలీ

### ఘనంగా ఆసియా గ్యాస్ విస్తరణ వ్యతిరేక దినోత్సవం -గ్యాస్ ప్రాజెక్టులొద్దు -సముద్రంలో ప్లాస్టిక్ నివారించాలంటూ నినాదాలు




విశాఖపట్నం, నవంబర్ 7 ప్రభాతవార్త

ఆసియా గ్యాస్ విస్తరణ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం విశాఖ జిల్లా మత్స్యకారులు సముద్రంలో పడవలపై ర్యాలీ నిర్వహించారు. సమత,ఎంఎంఅండ్‌పీ, ఏపీఎండీడీ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పడవల ర్యాలీలో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన మత్స్యకారులు, దళిత,గిరిజన సంఘాల నాయకులు పడవలపై ప్లే కార్డులు, బ్యానర్లు పట్టుకొని సముద్రంలో పడవల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సమత కో-ఆర్డినేటర్ కె.సతీష్ కుమార్ మాట్లాడుతూ సముద్రంలో ప్లాస్టిక్ గణనీయంగా పెరుగుతొందన్నారు. ముఖ్యంగా పర్యాటక ప్రదేశాల్లో ప్లాస్టిక్ నియంత్రణ కొరవడిరదన్నారు. దీని కారణంగా సముద్రం కలుషితమవ్వడమే కాకుండా మత్స్యరాశులకు తీవ్ర విఘాతం ఏర్పడుతుందని పేర్కొన్నారు. అలాగే సముద్రాల్లో వెలికితీస్తున్న గ్యాస్ విస్తరణ ప్రాజెక్టులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గ్యాస్ వెలికతీ కారణంగా వాతావరణంలో సంభవిస్తున్న పెనుమార్పులు మత్స్యకారులంతా ఏటా ఎదుర్కొంటున్నారని, అయినప్పటికీ ఆసియా దేశాలు గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను ఎలా తగ్గించాలి అనే దానికంటే వేగంగా గ్యాస్ ప్రాజెక్టులు పెరుగుతూనే ఉన్నాయని వాపోయారు. సహజ వాయువు, ఎల్ఎన్‌జీప్రాజెక్టులకు ఆర్థిక వనరులు నిలిపివేయాలని పేర్కొన్నారు. గ్యాస్, ఎల్ఎన్‌జీ వద్దన్నారు. ప్రస్తుతం ఆసియాలో బొగ్గుతవ్వకాలు కొంత తగ్గినప్పటికీ,గ్యాస్,పెట్రోలు వెలికితీత మాత్రం గణనీయంగా పెరిగితోం దన్నారు. ఒకపక్క కార్బన్ ఉద్గారాలను తగ్గించాల్సిన అవసరం కనిపిస్తుండగా, కొన్ని దేశాలు శిలాజ ఇంధనాల ఉత్పత్తిని పెంచాయని ఐక్యరాజ్య సమితి పేర్కొందని గుర్తు చేశారు. విచ్చలవిడిగా బొగ్గు,చమురు వెలికితీతే వాతావరణ మార్పులకు ప్రధాన కారణమన్నారు. మీథేన్‌తో గ్లోబల్ వార్మింగ్‌తో పాటు శ్వాస కోశ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. ఉష్ణోగ్రతల పెరుగుదలను 1.5 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు పరి మితం చేయడానికి ప్రపంచ వ్యాప్తంగా బొగ్గు, చమురు,గ్యాస్ ఉత్పత్తిని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

## అదృశ్యమైన మహిళను కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



భర్తతో విభేదాలు కారణంగా ఇంటి నుండి అలిగి వెళ్లిపోయిన మహిళ ఆచూకీ గుర్తించి పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. భర్త ఫిర్యాదు మేరకు కంచరపాలెం పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి, తక్షణం వారి ఆచూకీ కోసం విచారణ జరిపారు. ఈ మేరకు గురువారం మహిళను రాజమండ్రి వద్ద గుర్తించి, ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో మహిళా కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేసారు. సిబ్బందిని సీపీ అభినందించారు.

## ఐకానిక్ ఆహార శ్రేణిని అందుబాటులోకి తీసుకువచ్చిన కేఎఫ్‌సీ

విశాఖపట్నం, నవంబర్ 7, ప్రభాతవార్త

ఎపికి టేస్ట్ బ్రాండ్ ఇప్పుడు దాని తాజా క్యాంపెయిన్ లో కూడా అదే చెబుతోంది. టేస్ట్ ది ఎపిక్ దాదాపు మూడు దశాబ్దాలుగా కేఎఫ్‌సీ ఫింగర్ లికిన్ చక్కని క్రిస్పీ చికెన్ తో ఆనందపరుస్తుంది. నవంబరులో కేఎఫ్‌సీ అత్యధికంగా విక్రయం అవుతున్న వేడుక చేసుకునేందుకు అన్ని రకాదల జింగర్ బర్గర్ లు రోల్స్ మరెన్నింటినో అందుబాటులోకి తీసికొచ్చింది. బెస్ సెల్లింగ్ మెను ఐటెమ్‌లను మూడు వర్గాలలో అనేక రకా ఎంపికలతో మీకు ట్రీట్ ఇచ్చుకునేందుకు సిద్ధంగా ఉండండి ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందిన రుచుల నుంచి ప్రేరణ పొందిన చికెన్ రోల్స్ చికెన్ ఫిల్లెట్‌లు వెజిటేజీని తీసుకువస్తుంది.

## ప్రధాన రహదారి పక్కనే చెత్త -ఇలా అయితే వ్యాధులు సోకవా



**శృంగవరపుకోట, నవంబరు 7 ప్రభాతవార్త**

ప్రధాన రహదారి పక్కనే చెత్త దర్శనమిస్తుందని ఇలా అయితే వ్యాధులు సోకవా చోద్యం చూస్తున్న గ్రామ అధికారులు మండలంలోని బొడ్డవర గ్రామంలో ఈ పరిస్థితి నెలకొంది. గ్రామంలో చోటుచేసుకుంటున్న చెత్తను విశాఖ-అరుకు ప్రధాన రహదారి పక్కనే నడిపిస్తున్నారు. అదేవిధంగా హోటల్, కిరాణా దుకాణాలు పండ్లు దుకాణాలు వద్ద చోటు చేసుకుంటున్న చెత్తను కూడా రహదారి పక్కనే పడేస్తున్నారు. దీంతో పెద్దఎత్తున అపారిశుద్యం నెలకొంది ఎప్పుడు ఏ సమయంలో వ్యాధులు వ్యాప్తి చెందుతాయోనని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలోని గుర్ల, పూసపాటిరేగ మండలాల్లో చాలా మంది డయేరియా వ్యాధికి గురై కొన్ని మరణాలు చోటు చేసుకోకగా మరికొందరు ఆసుపత్రుల పాలయ్యారు. ఇక మండలంలోని దర్మవరం గ్రామంలో ప్రస్తుతం ఒక డెంగ్యూ కేసు నమోదు అయినట్లు సమాచారం. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి ముందుగా తగు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గ్రామసభల ద్వారా 716 ఫిర్యాదులు

**చీపురుపల్లి, నవంబరు 7 ప్రభాతవార్త :**



మండలంలోని నిర్వహించిన గ్రామసభల ద్వారా 716 రెవెన్యూ భూ సమస్యల పరిష్కారం కోరుతూ ఫిర్యాదులు అందాయని చీపురుపల్లి తహశీల్దార్ ఎస్.రాజారావు తెలిపారు. గురువారం తన కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత నెల 18 నుంచి ఈ నెల 4వరకు చీపురుపల్లి మండలంలోని 13 గ్రామాలలో గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. గతంలో భూములు రీ సర్వే జరిగిన గ్రామాల్లోని గ్రామ సభలు నిర్వహించామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సభలలో ఎక్కువ శాతం రైతుల నుంచి ఫిర్యాదులు అందే వన్నారు. సర్వేలు జరగినప్పటికీ తమ భూములు తమ పేరుతో నమోదు కానట్లు ఎక్కువ శాతం ఫిర్యాదులు అందాయన్నారు. వారసత్వంగా వస్తున్న భూములు సైతం వారుసులపేరుతో నమోదు కాకపోవడం వల్ల రీ సర్వే జరిగినప్పటికీ ఉపయోగకరం లేకుండా పోయిందంటూ రైతుల ఫిర్యాదు చేశారన్నారు. ఇప్పటికే గ్రామ సభలు నిర్వహించిన గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి తమ బృందం పరిశీలన జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశ్శాలు జారీ అయిన వెంటనే పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కారంనకు కృషి జరుపుతామని ఆయన వివరించారు.

## చీరలు దుప్పట్లు పంపిణీ



**రామభద్రపురం, నవంబరు 7 ప్రభాతవార్త :**

రామభద్రపురం గ్రామానికి చెందిన విశ్రాంత డిప్యూటీ తహశీల్దార్ చప్ప రామారావు సొంత డబ్బులతో వంద మందికి దుప్పట్లు, చీరలు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. చప్ప రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం తనకు ఇచ్చిన పింఛణ్లు కొంత డబ్బులు సామాజికి సామాజిక కార్యక్రమాలకు ఉపయోగించడంలో తనకు ఎంతో సంతృప్తినిస్తుందని ఆయన అన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడానికి తాను సిద్దంగా ఉన్నానని ఆయన తెలిపారు.

## గిరిజన విద్యార్థులు మృతికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి

**కురుపాం, నవంబరు 7 ప్రభాతవార్త**



రావాడ రామభద్రపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న నిమ్మక జీవన అనే విద్యార్థి మృతి చెందడం చాలా బాదకరమని విద్యార్థి మృతికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని సీపీఎం పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి రెడ్డి వేణు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన కురుపాంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ఎం.శ్రీనివాసరావు, వి.వాసు, వి.అంగడా, అడ్డమేశ్వరరావు కలిసి మాట్లాడారు. ఈ ఒక్క విద్యార్థి కాకుండా ఈ మద్య కాలంలో గిరిజన ఆశ్ర పాఠశాలలో ఏడుగురు విద్యార్థులు మరణించాలని ఇంత జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దారుణమని కొన్ని వందల మంది విద్యార్థులతో ఉన్నటువంటి హాస్టళ్ళకు వారి ఆరోగ్యాన్ని యోగ క్షేమాలు చూసుకోవడానికి కనీసం హాస్టల్‌కు ఒకే ఎఎన్ఎంను కడూఆ వేయకపోవడం చాలా బాదాకరమని గిరిజన విద్యార్థులు అంటే గిరిజనులు ప్రాణాలు అంటే ప్రభుత్వానికి అంత చులకన అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఎఎన్ఎంలను వేసి గిరిజన విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని అలాగే మృతి చెందిన విద్యార్థులు కుటుంబాలకు 25 లక్షలు రూపాయలు నష్టపరిహారం, కుటుంబలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని సిపిఎం పార్టీ ఆదివాసీ గిరిజన సంఘం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి మండంగి శ్రీనివాసరావు, గిరిజన సంఘం నాయకులు మండంగి అడ్డమేశ్వరరావు, వి.వాసు అంగడ పాల్గొన్నారు.

## కొనుగోలుపై శిక్షణ



**పాచిపెంట, నవంబర్ 7 ప్రభాతవార్త :**

కొత్తవలస రైతుభరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులకు కొనుగోలు ఏజెన్సీలకు దాన్యం కొనుగోలుపై శిక్షణ నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్మమం సివిల్ సప్లయి సాంకేతిక సహాయకులు, అన్వేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ తేమ శాతం విషయంలో రైతులకు సరైన సూచనలు అందించాలని కామన్ దాన్యం రకానికి క్వింటాళ్లకు 2,300 గ్రేడ్ ఎ రకానికి 2320 రూపాయలు మద్దతు ధరగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. సాంకేతిక సహాయకులు గణేష్ మాట్లాడుతూ తేమ శాతం 16 శాతం కంటే తక్కువగా ఉండాలని సేంద్రీయ అసేంద్రీయ వ్యర్థాలు ఒక శాతం కంటే ఎక్కువ ఉండకూడదని ఇతర వ్యర్థాలు ఆరు శాతం కంటే మించరాదని అపరిపక్వ పురుగు కొరికిన ఐదు శాతానికి మించి ఉండకుండా ఉండేటట్లుగా రైతులకు తెలియజేయాలని కేలీలు ఎక్కువ ఉన్నట్లయితే మరోకసారి గాలికి పోసేటట్లుగా రైతులకు సూచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి డేటా ఎంట్రీ ఆపరేటర్ సతీష్, గ్రామ వ్యవసాయ సహాయకుకలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికకు ఒక నామినేషన్ దాఖలు

**విజయనగరం, నవంబర్ 7 ప్రభాతవార్త ప్రతినిది :**



శాసన మండలి స్థానిక సంస్థల నియోజకవర్గానికి జరగుతున్న ఉప ఎన్నికల్లో గురవారం ఒక నామినేషన్ దాఖలైంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శంబంగి వెంకట చినప్పలనాయుడు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర ఎస్.సేతు మావన్‌కు మద్యాహ్నం 1.40 గంటలకు ఆయన తన నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి ఎస్.వి.చిన్నప్పలనాయుడుతో రిటర్నింగ్ అధికారి ప్రమాణం చేయించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎస.శ్రీనివాసమూర్తి తదితరులు అధికారులు నామేషన్ ప్రక్రియను పర్యవేక్షించారు.

## సాగునీటి కాలువపై బాక్స్ కల్వర్ట్ నిర్మాణానికి ఆమోదం : మంత్రి

**విజయనగరం, నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి :**

సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న విశాఖపట్నం రాయపూరు జాతీయ రహదారి కొర్లాం గ్రామ పరిధిలో బాక్స్ కల్వర్టు నిర్మాణ సమస్యకు పరిష్కారం దొరికిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చొరవత పరిష్కారమైంది. ఏన్నో ఏళ్ళుగా ఆ ప్రాంత ప్రజలు, ఆరు వందల ఎకరాలకు సాగునీరు కోసం ఉద్దేశించిన ఈ కల్వర్టు నిర్మాణం వల్ల మూడు గ్రామాలకు చెందిన వందలాది మంది రైతులు సాగునీటి సమస్యకు పరిష్కారం లబించినట్లయింది. కొర్లాం గ్రామ పరిధలో చెరుకు కాటా దగ్గరలో ఉన్న డొంకలగెడ్డ నుంచి జగన్నాథపురం వెళ్ళే తాటిపూడి ప్రాజెక్టు ఇరిగేషన్ కెనాల్ నీటి ప్రవహం కోసం గతంలో పైపులైన్లు కల్వర్టు ఉండేది, రెండు వరుల రహదారిగా ఉన్న ఈ జాతీయ రహదారి గ్రీన్‌పీల్డ్ జాతీయ రహదారిగా అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో ఈ కల్వర్టును బాక్స్ కల్వర్టు నిర్మించాలని స్థానిక రైతులు గత సంవత్సర కాలంగా ఆందోళన చేస్తున్నారు. ఈ కల్వర్టు నిర్మాణానికి ఆమోదం లభించడం పట్ల స్థానిక రైతులు ఆ ప్రాంత ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సాగుభూమికి పట్టాలు ఇవ్వాలి

**రామభద్రపురం, నవంబరు 7 ప్రభాతవార్త**

మండల పరిధిలో జోగేంద్ర వలస కరేంద్ర వలస గిరిజన గ్రామాల్లో గిరిజనులకు గత 30 సంవత్సరాల నుంచి సాగు చేస్తున్న ప్రభుత్వ భూమికి పట్టాలు ఇవ్వలేదని గిరిజనులు పిర్యాదు చేశారు. ఈ మేరకు గొల్లలపేటలో జరిగిన రెవెన్యూ సదస్సులో వినతి పత్రాలు అందజేశారు. 70 కుటుంబాలు 200 ఎకరాలు పంటలు పండించుకుని జీవనం సాగిస్తున్నారని అయినప్పటికీ పట్టాలు ఇవ్వకపోవడంతో ఈ భూముల ప్రైవేటు వ్యక్తులు కన్నెసి అక్రమాలకు పాల్పడుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని లేకపోతే తహశీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం కుటుంబాలు వారీగా వ్యక్తిగతంగా వినతి పత్రాలు అందించారు. గొల్లలపేట జరిగిన రెవెన్యూ సదస్సులో పెద్దఎత్తున భూ సమ్యలపై ఫిర్యాదులు అందాయి.

## క్యాన్సర్‌పై అవగాహన



**పార్వతీపురం, నవంబర్ 7 ప్రభాతవార్త :**

అవగాహన ముందుస్తు పరీక్షలతో క్యాన్సర్ ప్రబలకుండా జాగ్రత్త పడవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.విజయపార్వతి తెలియజేశారు. క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ఆరోగ్య కార్యాలయ ప్రాంగణంలో గురువారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ పార్వతి మాట్లాడుతూ ఎన్‌సిడి 3.0 సర్వేలో భాగంగా క్యాన్సర్ స్క్రీనింగ్‌ను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు అన్ని ప్రాథమిక, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో గురువారం క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇతర దీర్ఘకాలిక రోగులను కూడా గుర్తించడం జరిగిందన్నారు. అనంతరం ఆశా నోడల్ అదికారులు సమావేశం నిర్వహించి పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి.జగన్మోహనరావు, డాక్టర్ రఘుకుమార్, డాక్టర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

**మక్కువ, నవంబర్ 7 ప్రభాతవార్త :**




మండలంలోని ములక్కాయవలసకు ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఏపీ స్కూల్ గేమ్స్ అండర్ 14,19 విభాగంలో 18 మంది విద్యార్థులు రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు. విజయనగరం, కర్నూల్‌లో జరిగిన ఆటల పోటీలలో వివిధ ఆటలలో విద్యార్థులు పాఘ్గని గెలుపొందారు. రాష్ట్ర స్థాయి పోటీలకు 18 మంది ఎంపికయ్యారు. విద్యార్థినీ విద్యార్థిలు గురువారం ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ రత్నకుమారితోపాటు ఎస్ఎంసి స్కూల్ ఛైర్‌పర్సన్ శిష్టు బారతి పిడి మోహనరావు, స్కూల్ ఉపాధ్యాయ బృందం అభినందించారుఏ. రాష్ట్ర స్థాయిలో కూడా క్రీడారంగలో పాల్గొని విజయ సాదించి స్కూల్‌కి పేరు ప్రతిష్టలు తేవాలని ఎస్ఎంసి ఛైర్‌పర్సన్ సూచించారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు



**గుర్ల, నవంబరు 7 ప్రభాతవార్త :**

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తుందని ఈ కార్యక్రమాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని మండల సర్వేయర్ శివ అన్నారు. గురువారం మండలంలో పోలాయవలస గ్రామంలో రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ సర్వేలో జరిగిన లోపాలు ఉననట్లయితే రైతులు దరఖాస్తులు చేసుకోవాలని వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. నియోజకవర్గ ఐటిడిపి అద్యక్షుడు నాగులపల్లి నారాయణరావు, డిప్యూటీ తహశీల్దార్ గ్రామ రెవెన్యూ అధికారి టీడీపీ నాయకులు ద్వారపురెడ్డి అప్పారావు పాల్గొన్నారు.

## వివాహిత కనిపించడం లేదు



**బలిజిపేట, నవంబరు 7 ప్రభాతవార్త**

మిర్తివలస గ్రామానికి చెందిన ఉర్లపు సుమ (31) సోమవారం నుంచి ఆరు గంటలు సుమారు ప్రాంతంలో కనిపించడం లేదని స్థానిక బలిజిపేట పోలీస్టేషన్ తన భర్త రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ సింహాచలం తెలిపారు.

## వ్యాను బైకు ఢీ వ్యక్తి మృతి



**మెరకముడిదాం, నవంబర్ 7 ప్రభాతవార్త**

మండలంలో గర్బాం, బైరిపురం మార్కెట్ యార్డ్ మలుపు వద్ద 5వ తేదీ ఉదయం 9 గంటలకు సమయంలో బైకు వ్యాన్ బలంగా ఢీ కొనండటంతో గర్బాం గ్రామానికి చెందిన తాడ్డి రాంబాబు (42) దుర్మరణం పాలయ్యాడు. వివరాల్లోకి వెళితే బుధరాయవలస ఎస్.ఐ జి.లోకేష్‌కుమార్, కుటుంబ సభ్యులు ఇచ్చిన వివరాల ప్రకారం బైరిపురం నుంచి గర్బాం వైపు బైక్‌పై వస్తున్న రాంబాబును అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుతూ వస్తున్న పాల వ్యాన్ డీ కొనడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. అనంతరం చికిత్స నిమిత్తం విజయనగరం తిరుమల ఆసుపత్రికి తరలించగా ఆరోత తేదీ సాయంత్రం ఆసుపత్రిలో కన్నుమూశ్శాడు ఈ మేరకు ఎస్.ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇంటింటి కొళాయిల పైపులైన్స్ పనులు పూర్తి : ఏఈ



**లక్కవరపుకోట, నవంబర్ 7 ప్రభాతవార్త**

మండలంలో ప్రధాన మంత్రి జలజీవన్ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి కొళాయిలు వేసే పనులకు సంబందించి మండలంలోని దాసుల్లుపాలెం, కొట్యాడ, రంగరాయపురం తదితర 15 గ్రామాల్లో అందర లైన్ పైపులు వేయడం జరిగిందని వీటి కోసం ప్రభుత్వం 15.6 కోట్లు కేటాయిచంఇదని తాటిపూడి నుంచి అన్ని గ్రామాలోని ఓవర్‌హెడ్ బ్యాంకులకు నీటిని సరఫరా చేసేందుకు సంబందించి పనులు కూడా కొనసాగుతున్నాయని దీనికి నియోజకవర్గానికి 90 కోట్లు నిధులు ప్రభుత్వం కేటాయించిందని మండలానికి బదిలీపై వచ్చిన ఏఈ రొంగలి సన్యాసిరావు తెలిపారు. వచ్చే ఏడాది చివరలోపు ప్రతి ఇంటికి కొళాయిల ద్వారా తాటిపూడి నీటిని అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.

## నేరాలపై అవగాహన కార్యక్రమం

**పార్వతీపురం, నవంబరు 7 ప్రభాతవార్త :**

గురువారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ పార్వతీపురం సెంట్రల్ క్రైం స్టేషన్ పోలీసుల ఆధ్వర్యంలో నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పార్వతీపురం జిల్లా ఎస్పీ ఎస్.వి. మాదవ్ రెడ్డి ఆదేశాల ప్రకారం సైబర్ నేరాలు, చెయిన్ స్నాచింగ్‌లు తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలు జరగకుండా ఉండటం గురించి ప్రజలకు అవగాహన కార్యరకమాలు నిర్వహించడం జరిగింది. ప్రజలందరూ గుర్తు తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్‌కి రెస్పాన్స్ ఇవ్వరాదని, ఓటీపీలు ఇతరులకు చెప్పరాదని, తాళం వేసిన ఇళ్లలో విలువైన వస్తువులు డబ్బులు ఉండరాదని, దొంతగతనాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవానలి పోలీస్‌లకు సహకరించాని సూచించారుఏ. ఈ కార్యక్రమంలో పార్వతీపురం సిసిఎస్ క్రైం ఎస్.ఐ వి.శ్రీనివాసరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హతను గుర్తించిన అధిష్టానం

### ఎమ్మెల్సీ అబ్యర్ధిగా నామినేషన్‌దాఖులు చేసిన శంబంగి -ఎమ్మెల్సీ ఉప

### ఎన్నిక నోటిఫికేషన్‌తో నామినేషన్ దాఖలు

**బొబ్బిలి: నవంబర్7ప్రభాతవార్త**

ఎమ్మెల్సీ అభ్యర్దులు ఎంపికిలోవైసిపి అధిస్టానం మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పల నాయుడును అభ్యర్థిగా ప్రకటించడం బొబ్బిలి వైసిపినాయకులలో హర్షంవ్యక్తంఅవుతుంది. శంబంగినాయకత్వం ఉమ్మడి విజయనగరం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీఅభ్యర్ధికి ఈప్రాంతంలో వైసిపికి స్థానిక సంస్థలు మెజార్టీ ఉన్నందున ప్రతిపక్షానికి గెలుపునకు సులభతరం అవుతుందని వైసిపి వర్గాలలో ఆశాభావం వ్యక్తం అవుతుంది. శంబంగివెంకట చినఅప్పలనాయుడు బొబ్బిలి నియోజకవర్గం పక్కిగ్రామం ఆయనకు భార్య చిన్నమ్మలు, ఇద్దరు కుమారులు, కుమార్తె ,విద్యార్హతలు బిఎ(సిఎల్) సొంతగ్రామంలో యవ్వనంలోఅనేక పదవులు చేసారు.పాలసేకరణ అధ్యక్షునగా1976-1984,గ్రామ సర్పంచ్‌గా 1980, విశాఖ డెయిరీ ఛైర్మన్‌గా1984, బొబ్బిలి ఎమ్మెల్యేగా1985,టీడీపి జిల్లాఅద్యక్షడుగా 1987-89,రైల్వేజోన్ యూజర్స్ కమిటీ మెంబర్‌గా 1988,నిజామ్ సుగర్స్‌డైరెక్టరుగా1987-1989,టీడిపి జిల్లాఅద్యక్షుడు1992-94, బొబ్బిలి ఎమ్మెల్యేగా1994,రాష్ట్ర కాలుస్యనియంత్రన మండలి అద్యక్షునిగా1994,రాష్ట్ర ప్రభుత్వవిఫ్‌గా1995,టీడిపి జిల్లాఅద్యక్షుడుగా1997-99,2005,2007 ,టీడిపి బొబ్బిలి నియోజకవర్గ ఇన్‌చార్జిగా 2009లో వైఎస్ఆర్‌పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జిగా ,ఎమ్మెల్యే గా19-24వరకు చేసారు. అప్పటిలో ప్రొట్స్‌స్పీకరుగా పని చేసిన అనుభవం ఉంది కనుక అధిష్టానం గుర్తించిందని అంటున్నారు. నేడు ఎన్నికల నోటిఫికేషన్‌కు అనుగుణంగా జిల్లా జాయింట్ కలెక్టర్,రిటర్నింగ్ అధికారి ఎస్ సేతు మాదవన్ వద్దకు నామినేషన్ పత్రాలు అందజేసారు.అనంతరం రిటర్నింగ్అధికారి వైసిపి అబ్యర్థితో ప్రమాణం చేయించారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## జరజాపుపేటలో క్లోరినేషన్‌ను పరిశీలించిన కమీషనర్

**నెల్లిమర్ల, నవంబరు 7 ప్రభాతవార్త**



నగర పంచాయితీలోని జరజాపుపేటలో గురువారం ఉదయం కమీషనర్ కె.అప్పలరాజు పర్యటించారు. జివిఎస్ఆర్ ట్యాంకులో క్లోరినేషన్ చేయడాన్ని పరిశీలించారు.అలాగే గ్రామంలోని పలు కుళాయిల వద్ద నీటి శ్యాంపిల్ తీసుకుని క్లోరినేషన్ లెవెల్స్ ను సిబ్బంది, స్థానికుల సమక్షంలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ శివకుమార్, శానిటరీ ఇనస్పెక్టర్ దుర్గాప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.ఆ తర్వాత కార్యాలయంలో టెండర్ దారుడు సరఫరా చేసిన విద్యుత్ సామగ్రిని ఛైర్‌పర్సన్ బంగారు సరోజినితో కలిసి పరిశీలించారు.

## రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీలకు కెజిబివి విద్యార్థినులు



**నెల్లిమర్ల, నవంబరు 7 ప్రభాతవార్త**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీలకు స్థానిక కస్తూరిబా గాంధీ విద్యాలయ నుంచి నలుగురు విద్యార్థినులు ఎంపికయినట్లు ఆ విద్యాలయ ప్రత్యేక అధికారి ఉమ తెలిపారు. అండర్ 14 విభాగంలో కె.భారతి,కె.అలేఖ్య, అండర్ 19 విభాగంలో ఎస్.జయశ్రీ,ఎం.శివలక్ష్మి ఎంపికయినట్లు ఆమె తెలిపారు.

## ఘనంగా టిడిపి నేత భాస్కరనాయుడు జన్మదిన వేడుకలు

**గజపతినగరం, నవంబరు 7 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ గంట్యాడ మండల కమిటి అధ్యక్షుడు కొండపల్లి భాస్కరనాయుడు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. విజయనగరంలోని పార్టీ కార్యాలయం వద్ద జరిగిన ఈ వేడుకల్లో ఆ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటుచేసిన భారీ కేక్ ను కొండపల్లి భాస్కరనాయుడు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం నియోజక వర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## తాటిపూడి కాలువపై బాక్స్ కల్వర్టు మంజూరు



### మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడి

**గజపతినగరం, నవంబరు 7 ప్రభాతవార్త**

విశాఖపట్నం - రాయ్‌పూర్ జాతీయ రహదారిలో గల తాటిపూడి సాగునీటి కాలువపై బాక్స్ కల్వర్టు నిర్మాణానికి ప్రబుత్వం ఆమోదం తెలిపినట్లు రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలోతెలిపారు. మంత్రి కార్యాలయం ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ఎన్నో ఏళ్లుగా ఆ ప్రాంత ్రజలు , ఆరు వందల ఎకరాలకు సాగు నీటి కోసం ఉద్దేశించిన ఈ కల్వర్టు నిర్మాణం వల్ల మూడు గ్రామాలకు చ,ఎందిన వందలాది మంది రైతుల సాగునీటి సమస్యకు పరిష్కారం లభించినట్లయిందన్నారు కొర్లాం గ్రామ పరిధిలో చెరుకు కాటా దగ్గరలో ఉన్న డొంకల గెడ్డ నుంచి జగన్నాదపురం వెళ్లే తాటిపూడి ప్రోజెక్టు ఇరిగేషన్ కెనాల్ నీటి ప్రవాహం కోసం గతంలో పైప్ లైన్ కల్వర్టు ఉండేదని తెలిపారు రెండు వరుసల రహదారిగా ఉన్న ఈ జాతీయ రహదారి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి గా అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో ఈ కల్వర్టును బాక్స్ కల్వర్టుగా నిర్మించాలని స్థానిక రైతులు గత సంవత్సర కాలంగా చేస్తున్న విజ్ఞప్తులమేరకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులతో సంప్రదించి కల్వర్టు నిర్మాణానికి ఒప్పించినట్లు తెలిపారు.

## పిసిసి అధ్యక్షురాలు షర్మిళను కలిసిన గంటా సతీష్

**నెల్లిమర్ల, నవంబరు 7 ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ సమన్వయ కర్తగా నెల్లిమర్లకు చెందిన గంటా సతీష్‌ను నియమించడం పట్ల ఆయన పిసిసి అధ్యక్షురాలు షర్మిళకు కృతజ్ఞతలు తెలిపారు. అమరావతిలోని పిసిసి కార్యాలయంలో ఆమెను సతీష్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి నియోజకవర్గంలో పార్టీని అభివృద్ధి చేయడానికి తీసుకోవలసిన చర్యలపై ఆమెతో కొద్ది సేపు చర్చించారు. గ్రామ స్థాయిలో సభ్యత్వ నమోదు చేపట్టాలని షర్మిల సూచించినట్లు ఆయన తెలిపారు. షర్మిళను కలిసిన వారిలో గంటా సతీష్ తో పాటు డిసిసి అధ్యక్షుడు విద్యాసాగర్,జిల్లా ఇన్‌చార్జ్ ఉమాశంకర్, పిసిసి సభ్యుడు శ్రీనివాస్,నెల్లిమర్ల నాయకుడు రాయల సురేష్ ఉన్నారు.

## 900 కేజీల పిడిఎఫ్ బియ్యం పట్టివేత

**మెంటాడ, నవంబరు 7 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో ఆంధ్ర స్టేషన్ పరిధిలో ఉన్న కొంపంగి బ్రిడ్జి వద్ద తెల్లవారుజామున ఆటోపై 20 బస్తాల బియ్యం సుమారు 900 కేజీల పిడిఎఫ్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్.ఐ సీతారాం తెలిపారు. ఆటోతో వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హాస్టల్లో అసంపూర్తి భవనాలు పట్టించుకోని అధికారులు



**సాలూరు, నవంబరు 7 ప్రభాతవార్త**

సాలూరు పట్టణ గిరిజన బాలిక, బాలురు హాస్టల్స్‌లో అదనపు గదులకు పునాదులు వేసి వదిలేశారని, ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని దీంతో అక్కడ వసతిని పొందుతున్న విద్యార్థులు ఇబ్బందులు పడుతు న్నారని సిపిఎం పార్టీ విమర్శించింది గురువారం ఈ వసతి గృహాలను సందర్శించిన అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్.వై.నాయుడు మాట్లాడుతూ జిల్లాలో గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థులు మరణిస్తున్న గిరిజన సంక్షేమశాఖ చలించడం లేదని ఆరోపించారు. అలాగే హాస్టల్ ప్రాథమిక వైద్యం ఎందుకు ఏర్పాటు చేయడం లేదని గిరిజన సంక్షేమశాఖ మంత్రి ప్రకటనలకే పరిమితం కాకుండా ఎఎన్ఎంలను నియమించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మంచినీర, ప్రహారీగోడలు, డార్మింటరీలు, కిచెన్‌శ్రీడ్లు, మరుగుదొడ్లు ఇతర సౌకర్యాలు లేని భవనాలను గుర్తించి సమస్యల పరిష్కారానికి ఐటిడిఎ అధికారులు కృషి చేయాలని కోరారు. సిపిఎం నాయకులు టి హిందూ, విజయ్ శంకర్ పాల్గొన్నారు.

**టెండర్ ప్రకటన**

వ్యవసాయ మార్కెట్ కమిటీ, గజపతినగరం, విజయనగరం జిల్లా

R.C.No. 72/20234 తే. 06-11-2024

వ్యవసాయ మార్కెట్ కమిటీ, గజపతినగరం కార్యాలయమునకు అవసరమైన స్టేషనరీ మరియు ప్రింటింగ్ మెటీరియల్ 2024-25 సంనకు సరఫరా చేయుటకు Shield Tender లు తేది. 07-11-2024 నుండి 15-11-2024 మధ్యాహ్నం 3.00 గంటల వరకు స్వీకరించి అదే రోజు అనగా తేది. 15-11-2024 సాయంత్రం 4గంటలకు హాజరైన టెండర్‌దారుల లేదా వారి ప్రజాప్రతినిధుల సమక్షములో Shield Tender లు తెరవబడును. గడువు తేది తరువాత వచ్చిన ధరఖాస్తులు స్వీకరించబడవు. తేదీ 15-11-2024 లోపు షెడ్యుల్స్ కొరకు దరఖాస్తు చేయగోరు అర్హీదారులకు తేదీ 15-11-2024 మ. 12గంల వరకు షెడ్యుల్సు సరఫరా చేయబడును. షెడ్యులు ఒక్కంటికి రూ. 50/- చొప్పున చెల్లించి షెడ్యులు పొందవలెను. టెండర్‌ను రద్దు పరుచుటకు గాని లేదా Re - Tender ను పిలుచుటకు గాని కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదని తెలియజేయడమైనది. వివరాల కొరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ, గజపతినగరం కార్యాలయము ఆఫీస్ పనివేళలయందు సంప్రదించగలరు.

సం/- కార్యదర్శి,
వ్యవసాయ మార్కెట్ కమిటీ, గజపతినగరం

# శ్రీకాకుళం వార్త



## దశ మారుతున్న పల్లెగ్రామాలు



కంచిలి, నవంబర్ 7 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే పల్లె గ్రామాల్లో దశ మారుతున్నాయని తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి మాదిన రామారావు అన్నారు. గురువారం కంచిలి మండలం మండపల్లి గ్రామంలో నాలుగు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పల్లె గ్రామాల్లో ప్రజల సౌకర్యార్థం సీసీ రోడ్లను కూటమి ప్రభుత్వం మంజూరు చేయడం ఎంతో శుభపరిణామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండపల్లి పంచాయతీ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గిరిజన పాఠశాలల్లోని విద్యార్థులకు కంటి సమస్యలపై అవగాహన

కొత్తూరు, నవంబర్ 7 ప్రభాతవార్త



కొత్తూరు మండలం కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మారుమూల గిరిజన ప్రాంతం అల్తి ఏరియాలో ప్రముఖ ఆప్తాలమిక్ ఆఫీసర్ ఇప్పిలి జానకిరామయ్య నేతృత్వంలో వివిధ గ్రామాలకు చెందిన 29 మంది ఆదివాసీలకు కంటి పరీక్షలు జరిపినట్లు తెలిపారు. కంటి పరీక్షలు అనంతరం వారిలో ఏడుగురికి అంతర కుసుమాలు ఉన్నట్లు నిర్ధారించడమైందన్నారు. త్వరలో జరగనున్న ఉచిత నేత్ర శిబిరం ద్వారా వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు అందిస్తామన్నారు. అలాగే మరో ముగ్గురికి కంటి అద్దాలకు సిఫార్సు చేశామన్నారు. ఇతర సాధారణ కంటి జబ్బులు కలిగి ఇతర సమస్యలతో బాధ పడుతున్న వారందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం జాన్నిగూడ, తామరగూడ గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులకు కంటి సబంధిత వ్యాధులు పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలు పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆప్తాలమిక్ వైద్యాధికారి ఇప్పిలి జానకిరామయ్య, ఎఎన్ఎం కృష్ణవేణి, ఆశా కార్యకర్త వజ్రం, కమ్యూనిటీ ఆరోగ్య కార్యకర్తలు ఎస్.సుశీలతో పాటు ఎస్.రుతోని తదితరులు పాల్గొన్నారు.

## పౌర గ్రంథాలయ వాహన పార్కింగ్ ప్రాంతంలో అక్రమంగా వెలసిన స్వీట్ బడ్డీ



రాజాం, నవంబర్ 7 ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీలో ప్రభుత్వ స్థలం కనిపిస్తే చాలు ఆ ప్రాంతంలో రాత్రికి రాత్రే కొందరు ఆక్రమణదారులు బడ్డీలు ఏర్పాటు చేసే పనిలో ఉంటారు. అదే జరిగిందిక్కడ. స్థానిక పౌర గ్రంథాలయం, అలాగే మండల విద్యా కార్యాలయం ముందు ఉన్న ప్రభుత్వ స్థలంలో కొందరు ఆక్రమణదారులు రాత్రికి రాత్రే స్వీట్ బడ్డీని పెట్టారు. ఈ ప్రభుత్వ స్థలంలో గ్రంథాలయానికి వచ్చే పాఠకులు వాహనాలను ఆ స్థలంలో నిలుపుదల చేస్తారు. అయితే ఆ స్థలంలో స్వీట్ బడ్డీ పెట్టడంతో పాఠకులు తమ వాహనాలను ఎక్కడ పార్కు చేయాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు. ఆ ప్రాంతంలో గ్రంథాలయంతో పాటు, మండల విద్యాశాఖ కార్యాలయం, వెలుగు కార్యాలయం, బధురుల పాఠశాల ఉన్నాయి. తక్షణమే మున్సిపల్ కమిషనర్ స్పందించి ఆ ప్రభుత్వ స్థలంలో అక్రమంగా పెట్టిన స్వీట్ బడ్డీని తొలగించాలని లేకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని పాఠకులు తెలిపారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సి.వి.రామన్ జయంతి వేడుకలు

కవిటి, నవంబర్ 7 ప్రభాతవార్త



ప్రభుత్వ ఉన్నత పాఠశాల కవిటిలో సివిరామన్ జయంతి వేడుకలను జరుపుకున్నారు. సర్ సివిరామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సివి రామన్ రామన్ ఎఫెక్ట్ ద్వారా భౌతిక శాస్త్రంలో ఎనలేని కృషి చేస ఫిజిక్స్‌లో మొదటి నోబెల్ బహుమతి అందుకుని దేశానికి ఖ్యాతిని తెచ్చారని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కమిటీ ప్రధానోపాధ్యాయులు బెండాళం మల్లేశ్వరరావు కొనియాడారు. భౌతికశాస్త్రం ఉపాధ్యాయిని తాళ్లూరి రాధిక మాట్లాడుతూ సివి రామన్ సేవలు దేశానికి ఎంతో గొప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జానకిరావు, వాసుదేవరావు, వెంకటరావు, కృష్ణారావు, పీబీకే శర్మ, అరుణకుమారి, జ్యోతికుమారి, గిరిబాబు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

సీతంపేట, నవంబర్ 7 ప్రభాతవార్త

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఎ పీఓ సి.యశ వ్యంత్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఐటిడిఎ ఆధ్వర్యంలో సీతంపేట వైటీసీలో నిర్వహించిన జాబ్‌మేళాకు 45 మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు. ఎంపికైన అభ్యర్థులు శిక్షణ అనంతరం ఉద్యోగంలో చేరాలని అన్నారు. శిక్షణలో ఉద్యోగానికి సంబంధించిన అన్ని అంశాలను నేర్చుకోవాలని హెచ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో నడుపుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్, బొల్లినేని మెడ్ స్కిల్స్ వారి సహకారంతో ప్రొడక్షన్ మిషన్ ఆపరేటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తామని అన్నారు.ఈ శిక్షణ విశాఖపట్నంలో 3 నెలల పాటు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ఏపీఓ చిన్నబాబు, వెలుగు డిపిఎం ఆర్.వి.రమణ, బొల్లినేని మెడి స్కిల్స్ ప్రతినిధి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలి

కోటబొమ్మాళి, నవంబర్ 7 ప్రభాతవార్త



18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని సిహెచ్ఓ చంద్రశేఖర్ అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలో గల దంత మండల పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొంది నారాయణరావు ఆధ్వర్యంలో వైద్య, సచివాలయ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వచ్చి ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. క్యాన్సర్‌కు ప్రధాన కారణమైన పొగాకు ఉత్పత్తులను ఎక్కువగా ఉపయోగించవద్దని తెలిపారు. ఉపాధ్యాయులు, గ్రామ సచివాలయ, వైద్య ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో పోతల దుర్గారావు

వీరఘట్టం, నవంబర్ 7 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో పోతల దుర్గారావును బలపర్చేందుకు ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పలు సంఘాలు సంఘీభావం ప్రకటించాయి. ఈ మేరకు వివిధ సంఘాల జిల్లా ప్రతినిధులు, మిత్ర సంఘాలు గురువారం శ్రీకాకుళం అంబేద్కర్ విజ్ఞాన మందిర్‌లో ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. రానున్న ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయనున్న పోతల దుర్గారావుకి మద్దతు ప్రకటించవల్సిందిగా ఆ శాఖ రాష్ట్ర అధ్యక్షులు బొంతా సుబ్బారాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పల డేనియల్ కోరారు. దీనికి ఆ సంఘ నాయకులు సానుకూలంగా స్పందించారు. 33 ఏళ్ల సంఘ నాయకునిగా సుదీర్ఘ చరిత్రతో పాటు, అనుభవం కలిగి అనేక సామాజిక ఉద్యమాల్లో క్రియాశీలక పాత్ర కలిగిన వ్యక్తి అని, ఇటువంటి వ్యక్తి ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ బరిలో పోటీగా నిలబడటం శుభ పరిణామం అని సభ్యులు కొనియాడారు. మిగిలిన జిల్లాల్లో కూడా వివిధ సంఘాలు మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నం చేస్తామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.డేనియల్ మరియు రాష్ట్ర మీడియా కన్వీనర్ అన్నా వెంకటరావు తెలిపారు.

## ద్వితీయ స్థానంలో యూపీహెచ్

ఆముదాలవలస, నవంబర్ 7 ప్రభాతవార్త



ఆరోగ్య సంరక్షణలో నాణ్యత ప్రమాణాల నిర్ధారణలో ఆముదాలవలస యూపీహెచ్‌సి (అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్) అన్ని విభాగాల్లో అత్యుత్తమంగా నిలిచి 91.64 శాతంగా ద్వితీయ స్థానంలో నిలిచింది. నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ స్టాండర్డ్ (ఎన్‌క్యూఎస్) పబ్లిక్ హెల్త్ స్పెషలిటీస్ నిర్వహణలో ఆముదాలవలస మాణంగి వారిపేటలో ఉన్న యుపిహెచ్‌సిను జాతీయ స్థాయి నుంచి ఇరువురి సభ్యుల బృందం అక్టోబర్ 24, 25 తేదీల్లో పరిశీలించింది. 12 విభాగాల్లో ఆరోగ్య సంరక్షణ నాణ్యత పరిమాణాలను క్షుణ్ణంగా పరిశీలించి 91% పైబడుట ధృవీకరణపత్రాన్ని అందించారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రులతో సరిపాట్లే రెండవస్థానంలో నిలిచిందని యుపిహెచ్‌సి వైద్యాధికారి సురేష్ తెలిపారు. నాణ్యత ప్రమాణాల నిర్వహణలో సిబ్బంది సహకారం ఉత్తమమైనదని ఆయన అన్నారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, నవంబర్ 7 ప్రభాతవార్త

గ్రామస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనక ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమె ్మల్యే కూన రవికుమార్ అన్నారు. మండలంలో చీమలవలస గ్రామంలో గురువారం పల్లె వెలుగు పంచాయతీ వారోత్సవాల కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం ద్వారా రూ.73 లక్షలతో నిర్మించనున్న పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రజలక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే పరిశ్రమల స్థాపన జరగాలని అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం గ్రామాలకు నిధులు వెచ్చించి కళ్లకు కనబడే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. నదుల అనుసంధానం పనులు పూర్తి చేసి తాగు, సాగునీటిని ప్రతి గ్రామానికి అందిస్తామని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో వచ్చే నెల నుంచి గ్రామసభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. తప్పుడు ధృవపత్రాలతో సదరం సర్టిఫికేట్స్‌తో పింఛన్లు పొందుతున్న వారిని గుర్తించి రద్దు చేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ప్రతి ఇంటికి తాగునీటి కొళాయిను అందించడం జరగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ సీనియర్ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, సనపల ఢిల్లేశ్వరరావు, సర్పంచ్ సనపల చల్లమనాయుడు, ఎండ అప్పలనాయుడు, తమ్మినేని రామారావు, బొడ్డేపల్లి గౌరీపతి, మల్లీశ్వరరావు, గొండు రమణమూర్తి సనపల నరసింగరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన ర్యాలీ

రేగిడి, నవంబర్ 7 ప్రభాతవార్త



మండలం బూరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి రీనా చౌదరి ఆధ్వర్యంలో గురువారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. మంచి ఆహారం ఆరోగ్యకరమైన జీవనంతో క్యాన్సర్ వా ్యధికి అడ్డుకట్ట వేయవచ్చునని తెలిపారు. 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఇంటి వద్దనే ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ మరియు రొమ్ము క్యాన్సర్ గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎం.పి.హెచ్.ఈ.ఓ రాధాకృష్ణ, సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి



కోటబొమ్మాళి, నవంబర్ 7 ప్రభాతవార్త

సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కమిటీ సభ్యులు నంబూరు షన్ముఖరావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో సీపీఎం మండల నాయకులు హనుమంతు ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సీపీఎం జిల్లా మమాసభలు నవంబర్ 9, 10 తేదీల్లో పలాసలో జరుగుతున్నాయని, తొమ్మిదో తేదీన పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి పాత బస్టాండ్ వరకు భారీ ర్యాలీ బహిరంగ సభ జరుగుతుందని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోస్టల్ కారిడార్ పేరుతో రైతాంగ భూములను కార్పోరేటర్లుకు కట్టబెట్టే కుట్ర జరుగుతుందని విమర్శించారు. పెంచిన ట్రూఆఫ్ చార్జీలను ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కొండపేట ఎత్తిపోతల పథకాన్ని మరమ్మతులు చేసి వచ్చే ఏడాదికైనా రైతాంగానికి నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

వీరఘట్టం, నవంబర్ 7 ప్రభాతవార్త

వీరఘట్టం ఉపకేంద్రం పరిధిలో శుక్రవారం విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ ఈఈ టిజికే మూర్తి గురువారం విలేకర్లకు తెలిపారు. 11 కేవీ బిటివాడ ఫీడర్ ట్రాన్స్‌ఫార్మర్ నిర్వహణ కారణంగా ఉదయం 9 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఈఈ తెలిపారు. చెట్లు తొలగించుట, ఇతర పనుల నిమిత్తం బిటివాడ ఫీడర్ పరిధిలో పనులు చేయుట వలన ఫీడర్ పరిధిలో ఉన్నటువంటి అన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు తమతో సహకరించవల్సిందిగా ఆయన కోరారు.

## బీసీ సంఘం రాష్ట్రకార్యదర్శిగా నియమితులైన నీలకంఠేశ్వర యాదవ్



రాజాం, నవంబర్ 7 ప్రభాతవార్త

రాజాం బీసీ సంఘ రాష్ట్ర కార్యదర్శిగా నీలకంఠేశ్వర యాదవ్‌ను నియమిస్తున్నట్లు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన జర్నలిస్టుగా 25 సంవత్సరాలుగా సేవలందిస్తూ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా బిసి సంఘంలో పని చేశారు. ఆయన నియామకం పట్ల పలువురు హార్షం వ్యక్తం చేశారు.

## నియోజకవర్గంలో ఇక నిరంతర విద్యుత్

ఇచ్ఛాపురం, నవంబర్ 7 ప్రభాతవార్త



నియోజకవర్గంలో ఇక నిరంతర విద్యుత్ సరఫరా సాధ్యమవుతుంది ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. స్థానిక 132 కెవి సబ్‌స్టేషన్‌లో సోంపేట మండలం కొర్లాం 132 కెవి సబ్ స్టేషన్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో ఒకేరోజు ఐదు విద్యుత్ ఉపకేంద్రాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. మరో 13 ఉప కేంద్రాలకు శంకుస్థాపన చేశారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొర్లాం సబ్‌స్టేషన్ పూర్తయితే 170 గ్రామాలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయవచ్చని చెప్పారు. రైతాంగానికి సాగునీరు అందించేందుకు దోహదపడుతుందని అన్నారు. కవిటి, కంచిలి, సోంపేట, మందస మండలాలకు విద్యుత్ సరఫరా జరుగుతుందని చెప్పారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ హాల్ ఆవరణలో మున్సిపల్ శాఖపై సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ప్రభుత్వంపై ఆధారపడకుండా ఆదాయ వనరులు పెంచుకోవాలని చెప్పారు. తాగునీటి సమస్య తలెత్తకుండా నీటి సరఫరాచేయాలని అన్నారు. ఆస్తిపన్ను, రెవెన్యూ వసూళ్లు చేయాలని చెప్పారు. సమీక్షలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కమిషనర్ రమేష్ పాల్గొన్నారు.

## కోటేరుబంద ఆక్రమణలపై చర్యలు తీసుకోండి



ఇచ్ఛాపురం, నవంబర్ 7 ప్రభాతవార్త

బెల్లుపడ కోటేరుబంద ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని బెల్లుపడ రైతులు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌కు ఫిర్యాదు చేశారు. 35.22 ఎకరాల కోటేరుబందలో 10.78 ఎకరాలు ఆక్రమణలకు గురైందని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. అనంతరం కలెక్టర్ గ్రోయిన్‌లను పరిశీలించారు. 11 ఓపెన్ హెడ్ ఛానళ్ల మరమ్మతులకు 21 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈదుపురంలో నిర్వహించిన దీపం-2 సభలో నిరుపేద జల్లేపల్లి జానకికి ఇచ్చిన హామీ మేరకు 3 సెంట్ల ఇళ్ల స్థలం మంజూరు పత్రాన్ని కలెక్టర్ అందజేశారు. అనంతరం రబీ సీజన్‌కు సంబంధించి ఆరుతడి పంటల విత్తనాలు రాయితీపై అందజేశారు. ఇరిగేషన్ మరియు ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ వెంకటరావు, వ్యవసాయశాఖ ఎడి జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

## అనాధికార దత్తతపై చట్టపరమైన చర్యలు

జలుమూరు, నవంబర్ 7 ప్రభాతవార్త




స్థానిక మండల సమైక్య సమావేశంలో దత్తత ప్రక్రియ అర్హతల గురించి స్పాన్సర్‌షిప్ పథకం, అప్పర్‌కేర్, అనాధికార దత్తత గురించి ఐసిపిఎస్ జిల్లా సోషల్ వర్కర్ జనార్ధనరావు గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనధికార దత్తత ఎవరైనా తీసుకున్నట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గ్రామైక్య సంఘ అధ్యక్షులకు అవగాహన కల్పించడం జరిగింది. వీటిలో భాగంగా బాల్య వివాహాలు వలన కలుగు అనర్థాలు, మాదక ద్రవ్యాలు పట్ల అప్రమత్తత గురించి బాలలపై లైంగిక నేరాలు గురించి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. వెలుగు ఏపీఎం ఎస్.హేమసుందరరావు, ఎంఎంఎస్ అధ్యక్షులు బగ్గు భవాని, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పి.సునీత, ఏడబ్ల్యుడబ్ల్యు జయమ్మ వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.20వేల ఆర్థిక సాయంతో చారిటీ చూపించిన చారిటబుల్ ట్రస్ట్

కొత్తూరు, నవంబర్ 7 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన చింతాడ లక్ష్మీ అనే మహిళ గత కొంత కాలంగా సర్వైకల్ క్యాన్సర్ వ్యాధికి గురై బాధ పడుతూ విశాఖపట్నంలో చికిత్స పొందుతున్నారు. ఇదే విషయాన్ని కొత్తూరుకు చెందిన శ్రీభగత్ సింగ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వివరాలు సేకరించారు. రోగి కుటుంబం పేదరికంలో ఉంటూ కనీసం ఆసుపత్రి ఖర్చులకు, వైద్య చికిత్సకు కూడా డబ్బులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని గురువారం శ్రీభగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్ బృందం రామకృష్ణాపురం గ్రామానికి వెళ్లి రోగి కుటుంబాన్ని పరామర్శించి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.20వేల రూపాయలు చెక్‌ను ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు భగత్‌సింగ్ చిత్రపటానికి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో అగతముడి మాధవరావు, కొత్తూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బండారు రవికుమార్, సొంట్యాన హరి, కడగల పోలినాయుడు, కె.వరహాలునాయుడు, పప్పల రవికుమార్ స్వామితో పాటు పలువురు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాలో 78 మంది ఎంపిక



ఇచ్ఛాపురం, నవంబర్ 7 ప్రభాతవార్త

రత్తకన్న ప్రభుత్వ డిగ్రీకళాశాలలో అంజనా ఫౌండేషన్ నిర్వహించిన జాబ్ మేళాలో 114 మంది పాల్గొన్నారు. 78 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్ పాడి చెప్పారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బచ్చు నవీన్ ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంఓయు కుదుర్చుకున్నారు. ఈ సమావేశంలో శ్రీనివాసరావు, సంతోష్‌కుమార్, శివకుమార్, లోకేష్, బృందావనం, రాధ, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు శ్రీకాకుళం రిమ్స్ సౌజన్యంతో ఎన్ఎస్ఎస్ యూనిట్ రక్తదాన శిబిరం నిర్వహించింది. 20 యూనిట్ల రక్తదానం సేకరించారు. విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు. రిమ్స్ మెడికల్ ఆఫీసర్ వంశిత, తారక్ సేవలందించారు.

## సవరభాష పాఠ్యపుస్తకాలు సద్వినియోగం చేసుకోవాలి

సీతంపేట, నవంబర్ 7 ప్రభాతవార్త



సవర భాష పాఠ్యపుస్తకాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యశ్వంత్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం దారి మల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అక్కడ గిరిజన విద్యార్థులకు అవసరమైన సవర భాష పాఠ్యపుస్తకాలను అందజేశారు. ప్రాథమిక విద్య మాతృభాషలోనే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఉద్దేశంతో సవర భాష పాఠ్యపుస్తకాలను ఇవ్వడం జరిగిందన్నారు. ఏపీఓ చిన్నబాబు, ఉపవిద్యాశాఖ అధికారి, పాలక నారాయుడు, ఎంఎంఓ కోటిబాబు, రాములమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు పోషకాహారం అందించాలి

వార్త ప్రభావం



సీతంపేట, నవంబర్ 7 ప్రభాతవార్త

సీతంపేట ఐటిడీఏ ఆధ్వర్యంలో స్థానిక వైటీసీలో నిర్వహిస్తున్న గర్భిణీల వసతి గృహానికి కొరవడిన ఆసక్తి శీర్షికతో వార్త దినపత్రికలో ఇటీవల కథనం ప్రచురితమైంది. ఐటిడిఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి గురువారం పరిశీలించారు. మాట్లాడుతూ గర్భిణీలకు రుచికరమైన పోషకాహారం అందించాలని సిబ్బందికి సూచించారు. నిరంతరం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు అక్కడ అందుతున్న వైద్య సేవలు, ఇతర సదుపాయాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిలో దీపం వెలుగులు

### దమ్మలవీధిలో సిలెండర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, నవంబర్ 7 ప్రభాతవార్త



మహిళలకు ఆర్థికంగా చేయూత నందించడంతో పాటు ప్రతి ఇంటిలో వెలుగులు నింపేందుకు కూటమి ప్రభుత్వం దీపం పథకానికి శ్రీకారం చుట్టి అమలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని దమ్మలవీధిలో దీపం పథకంలో భాగంగా గ్యాస్ సిలెండర్లును ఎమ్మెల్యే గొండు శంకర్ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలులో భాగంగా ఇచ్చిన హామీ మేరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా దీపం-2 పథకాన్ని ప్రారంభించామన్నారు. దీపం-2 పథకం ద్వారా అర్హత ఉన్న ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. నాలుగు మాసాలకు ఒకటిచొప్పున సంవత్సరానికి మూడు సిలెండర్లు పేద మహిళలకు ఉచితంగా అందుతాయని పేర్కొన్నారు. సంవత్సరానికి మూడు సిలెండర్లుకు పెట్టే ఖర్చు ప్రభుత్వం తిరిగి చెల్లించడం వల్ల ప్రతి పేద ఇంటికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే ప్రభుత్వం చక్కని ఆలోచనతో సూపర్‌సిక్స్‌లో భాగంగా ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ పథకాన్ని అర్హులైన మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులు దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేయాలి

### రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు-సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

శ్రీకాకుళం, నవంబర్ 7 ప్రభాతవార్త



వార్షిక తనిఖీల్లో భాగంగా విశాఖపట్నం రేంజ్ డిఐజీ గోపీనాధ్ జట్టి గురువారం ఉదయం మందస పోలీస్ స్టేషన్, సోంపేట సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి తనిఖీలు నిర్వహించారు. మందస పోలీస్‌స్టేషన్, సోంపేట సర్కిల్ కార్యాలయంలో మొక్కలు నాటి ముఖ్యమైన కేసు సిడి ఫైలు రికార్డుల నిర్వహణ క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు పూర్తి వివరాలు కేసు దర్యాప్తు రికార్డులు నమోదు చేసి రికార్డు నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తుపై ఆరా తీసి, సమగ్రమైన విచారణతో దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన మందస పోలీస్‌స్టేషన్ భవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ విశాఖపట్నం డిఐజి విజ్ఞప్తి చేస్తూ ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఉండాలని ఉచితంగా ఎక్కడ నగదు రాదని, అత్యాశకుపోయి సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోకూడదని, ప్రజలు అందరూ మీ యొక్క వ్యక్తిగత వివరాలు తెలియని వ్యక్తులు, అపరిచిత వ్యక్తులకు తెలపరాదని, మీ పిల్లలు, స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులు ఆపదలో ఉన్నారని చేసే ఫోన్ కాల్స్ నమ్మరాదని సూచించారు. ఇలాంటి ప్రలోభ పెట్టే సందేశాలు, ఫోన్‌కాల్స్ గాని వచ్చినట్లయితే వెంటనే 1930 సైబర్ టోల్‌ఫ్రీ నెంబర్ గాని నేషనల్ కస్టమర్ హెల్ప్‌లైన్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి సంబంధిత స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అనంతరం బారువ మెరైన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి సిబ్బందితో మాట్లాడి భద్రతా దృష్ట్యా తీర ప్రాంత ముందస్తు సమాచార సేకరణ విషయమై ఆరా తీసి గస్తీ పెంచుతూ భద్రత పర్యవేక్షించాలని అధికారులను సూచించారు. ఈ తనిఖీల్లో విశాఖపట్నం రేంజ్ గోపీనాధ్ జట్టితో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి, అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, సీఐలు తిరుపతిరావు, మంగరాజు, మెరైన్ సిఐ డివిజే రమేష్‌కుమార్, ఎస్సైలు ఉన్నారు.

08-11pg10exHMNWJQE.qxd:08-11pg10exHMNWJQE.qxd 1/1/02 8:13 AM Page 1





# 161కే కుప్పకూలిన టీమిండియా

## ఆస్ట్రేలియాతో కొనసాగుతున్న భారత్ బ్యాటర్ల వైఫల్యం

**ఢిల్లీ:** ఆస్ట్రేలియా పర్యటనలో భారత్-ఎ జట్టు వైఫల్యం కొనసాగుతోంది. ఇప్పటికే తొలి టెస్టు ఓడిన రుతురాజ్ నేతృత్వంలోని టీమిండియా, రెండో మ్యాచ్‌లోనూ శుభారంభాన్ని అందుకోలేకపోయింది. ఆట మొదటి రోజే స్వల్ప స్కోరుకు ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా బౌలర్ల ధాటికి తాళలేక తొలి ఇన్నింగ్స్‌లో 161 పరుగులకే కుప్పకూలింది. కాగా ఆస్ట్రేలియా ఎ-భారత్ ఎ జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల అనధికారిక టెస్టు సిరీస్ జరుగుతోంది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియాలోని మెకే వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో ఆసీస్ జట్టు 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. భారత్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌తో సహా ప్రధాన ఆటగాళ్లంతా విఫలం కావడంతో ఈ మేర పరాభవం తప్పలేదు. ఇక ఈ మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్‌లో సాయి సుదర్శన్ సెంచరీ చేయడం ఒక్కటే సానుకూలాంశం. ఈ క్రమంలో ఓటమి భారంతో గురువార. మెల్‌బోర్న్ వేదికగా టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగి రెండో టెస్టు మొదలుపెట్టిన భారత్ జట్టు మరోసారి విఫలమైంది. అయితే ఆసీస్ పేసర్ల ధాటికి టాపార్డర్ కకలావికలమైంది. ఓపెనర్లలో అభిమన్యు ఈశ్వరన్ డకౌట్ కాగా, కేఎల్ రాహుల్ కేవలం 4 పరుగులకే వెనుదిరిగాడు. గత మ్యాచ్‌లో శతకం బాదిన వన్‌డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ ఈ సారి సున్నాకే ఔట్ కాగా, కెప్టెన్ రుతురాజ్ 4 పరుగకే పరిమితమై తీవ్రం వైఫల్యం చెందాడు. ఈ నేపథ్యంలో మిడిలార్డర్‌లో దేవ్‌దత్ పడిక్కల్ 26 పరుగులతో కాసేపు పోరాడగా, వికెట్ కీపర్, బ్యాటర్ ధ్రువ్ జురెల్ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. క్రీజులో పట్టుదలగా నిలబడిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్ 186 బంతులు ఎదుర్కొన్ని 6 ఫోర్లు, 2 సిక్స్‌ల సాయంతో 80 పరుగులు సాధించాడు. మిగిలిన వాళ్లలో ఆల్ రౌండర్ నితీశ్‌రెడ్డి 16 పరుగులతో నిరాశపరచగా, టెయిలెండర్లు ఖలీల్ అహ్మద్ ఒక పరుగుతోను, మరో ఆల్ రౌండర్ తనుష్ కొటియాన్ అది కూడా చేయకుండా 0 స్కోరుతో వెనుదిరిగాడు. ప్రసిద్ధ్ కృష్ణ 14 పరుగులు చేయగా, ముఖేశ్ కుమార్ 5 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. కాగా ఆస్ట్రేలియా బౌలర్లలో పేసర్ మైకేల్ నాసెర్ 4 వికెట్లతో చెలరేగగా, స్పిన్నర్ బ్యూ వెబ్‌స్టర్ 3 వికెట్లు పడగొట్టాడు. స్కాట్ బోలాండ్ కేఎల్ రాహుల్ రూపంలో కీలక వికెట్ దక్కించుకోగా, స్పిన్నర్ కోరే రోచిసియోలి, కెప్టెన్ నాథన్ మెక్స్వీనే తలా ఒక వికెట్‌ను తమ ఖాతాలో వేసుకున్నారు. ఇదిలా ఉండగా, ఆస్ట్రేలియాతో ప్రతిష్టాత్మక బోర్డర్-గావస్కర్ ట్రోఫీకి ముందు కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్‌లను ముందుగానే భారత్ క్రికెట్ బోర్డు అక్కడికి పంపించింది. వీరిలో జురెల్ హిట్ కాగా, రాహుల్ మరోసారి విఫలమయ్యాడు. ఇక బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ఆడే టీమిండియాలో చోటు దక్కించుకున్న నితీశ్‌రెడ్డి, అభిమన్యు ఈశ్వరన్ ఈ ఆస్ట్రేలియా టూర్‌లో పేలవ ప్రదర్శనకే పరిమితమయ్యారు.

# చెస్ టోర్నీ: అర్జున్ ఖాతాలో తొలి డ్రా



**ఢిల్లీ:** చెన్నై గ్రాండ్ మాస్టర్స్ చెస్ టోర్నమెంట్‌లో తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఇరిగేశి అర్జున్ ఖాతాలో తొలి డ్రా చేరింది. అమెరికా గ్రాండ్ మాస్టర్ అరోనియన్‌తో చెన్నైలో జరిగిన రెండో రౌండ్ గేమ్‌ను అర్జున్ 36 ఎత్తుల్లో డ్రాగా ముగించాడు. ఇక ఇదే వేదికపై జరుగుతున్న చెన్నై ఛాలెంజర్స్ టోర్నమెంట్‌లో తెలంగాన గ్రాండ్ మాస్టర్ ద్రోణవల్లి హారిక రెండో ఓటమిని చవి చూసింది. లియోన్ మెండోకాతో జరిగిన రెండో గేమ్‌లో హారిక 43 ఎత్తుల్లో ఓటమిపాలైంది.



# ఐపిఎల్ మెగా వేలంలో విదేశీ ఆటగాళ్ల జోష్

## రూ.2 కోట్ల బేస్ ప్రైస్‌లో 32 మంది

## మొత్తం 1,574 మంది రిజిస్ట్రేషన్

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025 సీజనుకు సంబంధించి ఈ నెల చివరి వారంలో మెగావేలం జరగనుంది. ఈ మెగా వేలానికి స్వదేశీ ప్లేయర్లతో పాటు, విదేశీ ఆటగాళ్లు క్యూ కడుతున్నారు. ఐపీఎల్ మెగా వేలం కోసం మొత్తం 1,574 మంది ప్లేయర్లు రిజిస్టర్ చేసుకున్నారు. వీరిలో 1,165 మంది భారత్ ఆటగాళ్లు ఉండగా, మరో 409 మంది విదేశీ ప్లేయర్లు ఉన్నారు. ఈ మెగా వేలానికి దక్షిణాఫ్రికా ప్లేయర్ల అత్యధికంగా 91 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఇంకా ఆస్ట్రేలియా నుండి 76 మంది ప్లేయర్లు, ఇంగ్లండ్ నుండి 52 మంది, న్యూజిలాండ్ నుండి 39 మంది, వెస్టిండీస్ నుండి 33 మంది, ఆఫ్గనిస్తాన్ నుంచి 29 మంది, శ్రీలంక నుండి 29 మంది, బంగ్లాదేశ్ నుండి 13 మంది, నెదర్లాండ్స్ నుండి 12 మంది, అమెరికా నుండి 10 మంది, ఐర్లాండ్ నుండి 9 మంది, జిబాబ్వే నుండి 8 మంది, కెనడా నుండి 4 గురు, స్కాట్లాండ్ నుండి ఇరువురు, అరబిక్ ఎమిరేట్స్, ఇటలీ నుండి ఒక్కొక్కరు చొప్పున ఈ మెగా వేలంలో పాల్గొనేందుకు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. కాగా ఈ మొత్తం 1,574 మంది ఆటగాళ్ల జాబితాలో జాతీయ జట్టుకు ఆడిన 320 మంది ప్లేయర్లు కూడా ఉన్నారు. ఇక ఐపీఎల్ మెగా వేలం కోసం రిజిస్టర్ చేసుకున్న వారిలో 23 మంది భారత్ ఆటగాళ్ల బేస్ ప్రైస్ ఒక్కొక్కరికి 2 కోట్ల రూపాయలుగా ఉంది. మరో 9 మంది విదేశీ ఆటగాళ్లు కూడా అత్యధిక బేస్ ప్రైస్‌తో బరిలోకి దిగారు. ఈ లెక్కన ఐపీఎల్ మెగా వేలంలో 2 కోట్ల రూపాయల మేర గరిష్ట బేస్ ధరగా ఉంది. ఈ బేస్ ప్రైస్ పరిధిలో ఉన్న ఆటగాళ్ల వేలం 2 కోట్ల రూపాయల నుండి ప్రారంభం కానుంది. అందుకే ఈ జాబితాలోని ప్లేయర్లు తొలి బిడ్డింగ్‌లోనే 2 కోట్ల రూపాయలను దక్కించుకున్నారు. ఈ మెగా వేలంలో 2 కోట్ల రూపాయలతో ప్రారంభం కానున్న భారత్ ఆటగాళ్ల జాబితాలో ఖలీల్ అహ్మద్, రవిచంద్రన్ అశ్విన్, యుజ్వేంద్ర చాహల్, దీపక్ చాహర్, వెంకటేశ్ అయ్యర్, శ్రేయస్ అయ్యర్, ఆవేశ్ ఖాన్, ఇషాన్ కిషన్, ముఖేష్ కుమార్, భువనేశ్వర్ కుమార్, ప్రసిద్ధ్ కృష్ణ, టి నటరాజన్, కృనాల్ పాండ్యా, హర్షల్ పటేల్, అర్షదీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్, మహ్మద్ సిరాజ్, ఉమేశ్ యాదవ్, దేవదత్ పడిక్కల్, రిషబ్ పంత్ ఉన్నారు. అలాగే విదేశీ ప్లేయర్లలో ఇంగ్లండ్‌కు చెందిన జోస్ బట్లర్, జానీ బెయిర్స్టో, మార్క్ వుడ్, జోఫ్రా ఆర్చర్, గుస్ అట్కిన్సన్, ఆస్ట్రేలియాకు చెందిన మిచెల్ స్టార్క్, గ్లెన్ మాక్స్వెల్, స్టీవ్ స్మిత్, దక్షిణాఫ్రికాకు చెందిన కగిసో రబాడలు 2 కోట్ల రూపాయల నుండి వేలం ప్రారంభం అయ్యే జాబితాలో ఉన్నారు. కాగా ఈ నెల 24, 25 తేదీల్లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలం జరగనుంది. సౌదీ అరేబియాలోని జెడ్డాలో జరిగే రోండు రోజుల వేలంలో మొత్తం 204 మంది ఆటగాళ్లను ఎంపిక చేయనున్నారు. ఇక రిటెన్షన్‌లో అత్యధిక ధరల పలికిన ప్లేయర్లలో 23 కోట్ల రూపాయలతో హెన్రిచ్ క్లాసెన్‌ను సన్‌రైజర్స్ అత్యధిక ధరకు కొనుగోలు చేయగా, 21 కోట్ల రూపాయలకు నికొలస్ పూరన్‌ను లక్నో సూపర్ జెయింట్స్, 21 కోట్ల రూపాయలకు విరాట్ కోహ్లీని రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కొనుగోలు చేసింది.

# తొలి వన్డేలో అఫ్ఘాన్ విజయం






**ఢిల్లీ:** ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన తొలి వన్డేలో బంగ్లాదేశ్ జట్టు మరో ఘోర పరాభవాన్ని ఎదుర్కొంది. స్వల్ప లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ జట్టు 11 పరుగుల వ్యవధిలో చివరి 7 వికెట్లు కోల్పోయి ఓటమిని మూటగట్టుకుంది. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగాఆఫ్ఘనిస్థాన్‌తో జరిగినతొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్ జట్టు 92 పరుగుల తేడాతో చిత్తుగాఓడింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ 49.4 ఓవర్లలో 235 పరుగులకు ఆలౌట్ అయింది. 71 పరుగులకే సగం వికెట్లుకోల్పోయి కష్టాల్లోపడిన ఆఫ్ఘనిస్థాన్‌ను మొహమ్మద్ నబీ, హష్మతుల్లా షాహిది ఆదుకున్నారు. మొహ్మాద్ నబీ 79 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 84 పరుగులు, హష్మతుల్లా షాహజది 92 బంతుల్లో 2 ఫోర్ల సాయంతో 52 పరుగులు చేసి అర్థ సెంచరీతో జట్టు స్కోరును పెంచారు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు 104 పరుగులు జోడించారు. ఆఖర్లో టెయిలెండర్లు వేగంగా ఆడడంతో ఆఫ్ఘనిస్థాన్ జట్టు గౌరవప్రదమైన స్కోరు చేయగలిగింది. అనంతరం 236 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన బంగ్లాదేశ్, ఓ దశలో 3 వికెట్లుకు 132 పరుగులు చేసి సునాయాసంగా విజయం సాధించేలా కనిపించింది. అయితే యువ స్పిన్నర్ అల్లా ఘజన్‌ఫర్ బంగ్లా చేతి నుండి మ్యాచ్‌ను లాగేసుకున్నాడు. మజన్‌ఫర్ ధాటికి బంగ్లాదేశ్ చివరి 7 వికెట్లను 11 పరుగుల వ్యవధజలో కోల్పయింది. ఘజన్‌ఫర్ దెబ్బకు బంగ్లాదేశ్ 143 పరుగులకు కుప్పకూలి, ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. కాగా గెలవాల్సి న మ్యాచ్‌లో అనూహ్య పరిస్థితుల్లో ఓటమిని ఎదుర్కోవడంతో బంగ్లాదేశ్ జట్టు నిరాశలో కరుకుపోయింది. ఆఫ్ఘన్ యువ స్పిన్నర్ అల్లా ఘజన్‌ఫర్ తన స్పిన్ మాయాజాలంతో 6/26తో బంగ్లాదేశ్ భరతం పట్టాడు. ఈ ఘోర పరాభవం నుండి కోలుకోక ముందే బంగ్లా జట్టుకు మరో ఎదురు దెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ బ్యాటర్ కమ్ వికెట్ కీపర్ ముష్ఫికర్ రహీం గాయం కారణ:గా సిరీస్ మొత్తానికి దూరమయ్యేలా కనిపస్తున్నాడు.

# వన్డే సిరీస్ వెస్టిండీస్ సొంతం

**ఢిల్లీ:** ఇంగ్లంతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను వెస్టిండీస్ కైవసం చేసుకుంది. బార్బొడస్ వేదికగా ఇంగ్లీష్ జట్టుతో జరిగిన మూడో వన్డేలో 8 వికెట్ల తేడాతో విండీస్ ఘన విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను 2-1 తేడాతో వెస్టిండీస్ సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 263 పరుగులు చేసింది. ఇంగ్లీష్ జట్టు స్టార్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ 74 పరుగులు చేసి అర్థ సెంచరీతో టాప్ స్కోరర్‌గా నిలవగా, మోస్లీ 57 పరుగులతో అర్థ సెంచరీ కొట్టగా, సామ్ కుర్రాన్ 40 పరుగులు, అర్చర్ 38 పరుగులతో రాణించారు. కరేబియన్ బౌలర్లలో మాథ్యూ ఫోర్డె 3 వికెట్లు పడగొట్టగా, జోషఫ్ 2 వికెట్లు, షెఫార్డ్ 2 వికెట్లు దక్కించుకున్నారు. అనంతరం 264 పరుగుల లక్ష్యాన్ని వెస్టిండీస్ 43 ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ ఆటగాళ్లు కార్టీ 114 బంతుల్లో 128 పరుగులు, 15 ఫోర్లు, 2 సిక్స్‌లతో నాటౌట్‌గా, బ్రాండెన్ కింగ్ 117 బంతుల్లో 102 పరులు, 13 ఫోర్లు, ఒక సిక్సర్‌తో విధ్వంసకర సెంచరీలతో చెలరేగారు. ఇంగ్లండ్ బౌలర్లలో టాప్లీ, ఓవర్టన్ తలా ఒక వికెట్ మాత్రే సాధించారు. ఇక ఈ ఇరు జట్ల మధ్య టీ20 సిరీస్ ఈ నెల 9 నుండి ప్రారంభం కానుంది.

# వాణిజ్యం

# దాతృత్వంలో శివ్ నాడర్ ముందంజ



**న్యూఢిల్లీ, నవంబరు 7:** ప్రముఖ పారిశ్రామికవేత్త హెచ్‌సీఎల్ టెక్నాలజీ వ్యవస్థాపకుడు శివ్‌నాడార్ (శివ్ నాడార్) దాతృత్వంలో మరోసారి ముందు వరుసలో నిలిచారు. ఏడాది వ్యవధిలో ఆయన రూ.2153 కోట్లను దాతృత్వ కార్యక్రమాలకు వెచ్చించారు. ఈ మేరకు ఎడెల్గావ్ హురున్ ఇండియా దాతృత్వ జాబితాలో ఆయన మరోసారి తొలి వ్యక్తులను దక్కించుకున్నారు. ఇక ఈ జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్‌అంబానీ రెండో స్థానంలో నిలవగా, బజాజ్ కుటుంబం మూడో స్థానంలో ఉన్నారు. శివ్ నాడార్ కోట్లు రూ.2042 విరాళంగా ఇచ్చారు. ఈ సారి 5 శాతం. అధికంగా విరాళాలు ఇచ్చారు. రెండో స్థానంలో నిలిచిన రిలయన్స్ అధిపతి ముఖేష్ అంబానీ రూ.401 కోట్ల విరాళం ఇచ్చారు. కంటే 8 శాతం ఎక్కువ విరాశంఅందించి ఉదారత చాటుకున్నారు. ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్న బజాజ్ కుటుంబం రూ.352 కోట్లు దాతృత్వం కోసం కేటాయించారు. కంటే ఈ మొత్తం 33 శాతం ఎక్కువ. ఇక ఐదో స్థానంలో ఉన్న గౌతమ్ అదానీ రూ.330 కోట్లను సమాజసేవ కోసం వెచ్చించారు. కంటే 16శాతం ఎక్కువగా విరాళాలు అందించారు. లిక్విడేషనకు సుప్రీంకోర్టు ఆదేశం కృష్ణ చివుకుల (7వ స్థానం), సుస్మిత అండ్ సుబ్రోతో బాగ్చి (3వ స్థానం) తాజాగా టాప్ హురున్ ఇండియా దాతృత్వ జాబితాలో 10వ స్థానంలో నిలిచారు. హురున్ ఇండియా దాతృత్వ జాబితాలో టాప్ 10 మంది మొత్తం రూ.4,825 కోట్లు అందించినట్లు నివేదిక అందించింది. వితరణ శీలుల్లో ఆరుగురుప్రాథమికంగా విద్య కోసం పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టినట్లు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, నవంబరు 7:** అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ గెలిచాడన్న ఉత్సాహంతో బుధ వారం దూసుకెళ్లిన దేశీయ మార్కెట్ సూచీలు, ఒక్క రోజు తిరగక ముందే నష్టాల్లోకి జారుకున్నాయి. ట్రంప్ అధ్యక్షుడైతే కలిగే లాభాలను ముందుగా అంచనా వేసిన ఇన్వెస్టర్లు నష్టాలను కాస్త ఆలస్యంగానూ గ్రహించారు. దీనికి తోడు అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల ప్రకటన ఉండటంతో ఇన్వె స్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. విదేశీ మదుపర్ల అమ్మకాలు, రూపాయి విలువ క్షీణించడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఐసీఐసీఐ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ దాదాపు 800 పాయింట్ల మేర నష్టపోగా, నిఫ్టీ మళ్లీ 24,200 పాయింట్ల దిగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 80,563.42 పాయింట్ల వద్ద లాభాల్లో (80,378.13) అంచనా. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగిన సూచి, ఇంట్రాడేలో 79,419.34 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 836.34 పాయింట్ల నష్టంతో 79,54179 వద్ద ముగిసింది. నిఫ్టీ 284 పాయింట్లు నష్టపోయి 24,199 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్టమైన 84.37 స్థాయికి చేరింది. సెన్సెక్స్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేరు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, జేఎస్ డబ్ల్యూ స్టీల్, సన్‌ఫార్మా, ఏషియన్ పెయింట్స్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 74 డాలర్లు ట్రేడవగా, బంగారం ఔన్సు 2872 వద్ద కొనసాగింది.

# రిలయన్స్ పవర్‌పై మూడేళ్ల నిషేధం!



**ముంబై, నవంబరు 7:** అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ లిమిడెట్ (రిలయన్స్ పవర్)కు గట్టిషాక్ తగిలింది. రిలయన్స్ పవర్, దాని అనుబంధ సంస్థలపైనా సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఇసిఐ) మూడేళ్ల పాటు నిషేధం విధించింది. నకిలీ బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించినట్లు తేలిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులో ఈ కంపెనీ ఎస్ఐఐ నిర్వహించే బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు వీలుండదు. ఎస్ఈసీఐ జూన్‌లో 1 గిగావాట్ సోలార్ పవర్, 2 గిగావాట్ స్టాండలోన్ బ్యాటరీ ఎనర్జీ సోలార్ సిస్టమ్ కోసం బిడ్లను ఆహ్వానించింది. ఇందులో రిలయన్స్ (డ్రైవర్ అనుబంధ సంస్థ రిలయన్స్ ఎన్‌యుబిఇఎస్ఎస్) పాల్గొంది. అయితే చివరి రౌండ్ బిడ్డింగ్‌లో ఆ సంస్థ నకిలీ గ్యారెంటీలు అందించినట్లు తమ దర్యాప్తులో తేలిం దని ఎస్ఐఐ తాజాగా ప్రకటించింది. ఈ బిడ్డింగ్ ప్రక్రియను నిలిపి వేసి, వెంటనే సంస్థ పై చర్యలు తీసుకు న్నట్లు సమాచారం. ఈ నిషేధంతో అనిల్ అంబానీకి మరో పెద్ద చిక్కొచ్చిపడినట్లైంది. ఈ ఏడాది ఆగస్టు లోనే మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి.. సెక్యూరిటీస్ మార్కెట్ నుంచి ఐదేళ్ల పాటు నిషేధం విధించిన విషయం తెలిసిందే. నిధుల మళ్లింపు నేపథ్యంలో రూ.25 కోట్ల జరిమానా విధించింది. అయితే అక్టోబర్‌లో సెక్యూరిటీ అప్పిలేట్ ట్రిబ్యునల్ సెబీని వసూలు చేయకుండా ఆపేసింది.. ఆయనపై నిషేధం కొనసాగుతోంది.

# 18వేల నకిలీ కంపెనీలు..రూ.25వేల కోట్ల పన్ను ఎగవేత!

**ముంబై, నవంబరు 7:** అక్రమాలను నిరోధించేందుకు ప్రభుత్వం పలు చట్టాలను రూపొందించనుంది. అయితే, మోసగాళ్లు రకరకాల మార్గాలలో మోసాలకు పాల్పడుతున్నారు. జీఎస్టీ కింద నమోదైన కంపెనీల్లో చాలా నకిలీ భాగోతాలు వెలుగులోకి వస్తున్నాయి. జీఎస్టీ అధికారులు 18,000 నకిలీ కంపెనీలను (జిఎస్‌టి నకిలీ రిజిస్ట్రేషన్) గుర్తించారు. ఈ నకిలీ కంపెనీల ద్వారా రూ.25,000 కోట్ల పన్ను ఎగవేత కూడా వెలుగులోకి వచ్చింది. ఇప్పటికీ 73,000 కంపెనీలు ఐటీసీని ఉపయోగిస్తున్నాయని జీఎస్టీ విభాగం అనుమానం వ్యక్తం చేసింది. వీటిని తనిఖీ చేయగా 18,000 కంపెనీలు నకిలీవని తేలింది.

దేశవ్యాప్తంగా పలు కంపెనీలు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) సదుపాయాన్ని దుర్వినియోగం చేస్తున్నాయన్న అనుమానంతో జీఎస్టీ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి వస్తువులను విక్రయించన వాడుకలో లేని కంపెనీల పేర్లను ఉపయోగించి రూ.24,550 కోట్ల పన్ను ఎగవేతకు పాల్పడినట్లు జీఎస్టీ అధికారులు చెప్పినట్లు ఒక సంస్థ పేర్కొంది. నకిలీ జీఎస్టీ రిజిస్ట్రేషన్ల వల్ల ప్రభుత్వానికి జీఎస్టీ ఆదాయం చాలా వరకు పోతుంది. దీనిని నివారించేందుకు ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోంది. ఈ మొదటి ఆపరేషన్ మే 16 నుండి జూలై 15, 2023 వరకు జరిగింది. అప్పట్లో జీఎస్టీ కింద నమోదైన 21,791 నకిలీ కంపెనీలను గుర్తించారు. 24,010 కోట్ల పన్ను ఎగవేత వెలుగులోకి వచ్చింది. రెండవ జీఎస్టీ ఆపరేషన్ ఆగస్టు 16 నుండి అక్టోబర్ 31, 2024 వరకు నిర్వహిస్తోంది. ఈ రెండో స్పెషల్ డ్రైవ్‌లో ఇంకా ఎక్కువ పన్ను ఎగవేత జరిగినట్లు గుర్తించారు.








Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.